25-8Pg1exHMNWJQE.qxd:25-8Pg1exHMNWJQE.qxd 01/01/01 9:37 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
: fb.com/vaartha
Published from Guntur,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
25-8-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 207 పేజీలు: 10+2 వెల: 8.00

నేషనల్ కాన్ఫరెన్స్‌లో నేతల తిరుగుబాటు
ఢిల్లీలో భారీ వర్షాలు నీటమునిగి బాలుని మృతి
5లో


శనివారం న్యూఢిల్లీలో జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం దృశ్యం

## కేంద్ర ఉద్యోగులకు కొత్త పెన్షన్

**ఏకీకృత పింఛన్ వ్యవస్థకు కేబినెట్ ఆమోదం**


**'విజ్ఞాన్‌ధార' అమలుకు రూ. 10,576 కోట్లు**

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** దేశంలోని ప్రభుత్వ ఉద్యోగులంతా తమకు కొత్తపింఛన్ విధానం వద్దని, పాత పింఛన్ విధానమే అమలుచేయాలని ఆందోళనలు చేస్తున్న క్రమంలోప్రభుత్వం రెండింటినీ కాదని కొత్త పింఛన్ వ్యవస్థను అమలులోకి తీసుకువస్తోంది. ఏకీకృత పింఛన్‌పథకం (యుపి ఎస్)గా పిలుస్తున్న ఈ పథకం అమలు వల్ల >>2

# అన్ని వర్శిటీలకు ఒకే చట్టం!

**ఉన్నత విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం చర్యలు**
**వర్శిటీల చట్టానికి త్వరలో భారీ సవరణలు**
**డిసెంబరులోగా కొత్త చట్టం రూపకల్పనకు సిఎం ఆదేశం**



**విజయవాడ ఆగస్టు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలన్నింటికీ కలిపి ఒకే చట్టాన్ని తీసుకురాబోతున్నామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టంచేసారు.దీని వలన ఉన్నత విద్యాభివృద్ధి పరంగా కచ్చితమైన చర్యలు తీసుకోవడానికి వీలు చిక్కుతుందని స్పష్టం చేసారు. ఆర్జీయూకేటీ, పద్మావతి మహిళ, ద్రవిడ,జెఎన్‌టియూలు, క్లస్టర్, ఉర్దూ విశ్వవిద్యాలయాలకు వేర్వేరు చట్టాలున్నాయి. మిగతా సాధారణ విశ్వవిద్యాలయాలకు ఒక చట్టం అమల్లో ఉంది. వీటిని ఒకే చట్టం పరిధిలోకి తీసుకొస్తే ఎపి విశ్వవిద్యాలయాల చట్టం అమలులోకి తీసుకుని వస్తామన్నారు. ఇందుకు సంబంధించి ఎక్స్ వేదికగా సిఎం చంద్రబాబు కీలక సమాచారాన్ని వెల్లడించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఈ మేరకు ఎపి విశ్వవిద్యాలయాల చట్టానికి భారీగా సవరణలు చేయనుంది. ఉన్నత విద్యాశాఖ పరిధిలో 20 విశ్వవిద్యాలయాలు ఉండగా వీటికి వేర్వేరు చట్టాలు ఉన్నాయి. ప్రస్తుతం వీటన్నింటిని కలిపే ఒకే చట్టంగా తీసుకురానున్నారు. చట్ట సవరణ చేసే బాధ్యతను ప్రభుత్వం ఉన్నత విద్యామండలికి అప్పగించింది.

డిసెంబరులోపు కొత్త చట్టం రూపకల్పన చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఆర్జీయూకేటీ, పద్మావతి మహిళ ద్రవిడ, జెఎన్‌టియులు, క్లస్టర్, ఉర్దూ విశ్వవిద్యాలయాలకు వేర్వేరు చటాలున్నాయి. మిగతా సాధారణ విశ్వవిద్యాలయాలకు ఒక చట్టం అమల్లో ఉంది. వీటిని ఒకే చట్టం పరిధిలోకి తీసుకొస్తే ఎపి విశ్వవిద్యాలయాల చట్టంగానే పరిగణిస్తారు. ఇందులోనే ఆయా వర్శిటీల ప్రాధాన్యాన్ని గుర్తించేలా అధికారులు ఉంటాయి. ట్రిపుల్‌ఐటీల కోసం రాజీవ్‌గాంధీ విజ్ఞాన సాంకేతిక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. దీనికి ప్రత్యేక చట్టం ఉంది.ఇందులో ఉపకులపతికి ఎలాంటి అధికారాలులేవు. అన్ని వర్శిటీలకు గవర్నర్ కులపతికాగా ఈ వర్శిటీకి మాత్రం కులపతిని ప్రభుత్వంమే నియమించేది. >>2



## ప్రపంచంలోనే ఉత్తమ నగరంగా అమరావతి

**-మంత్రి నారాయణ**

**విజయవాడ ఆగస్టు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా జిల్లా కంకిపాడులో క్రెడాయ్ సౌత్ కాన్-2024 ప్రారంభమైంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి బిల్డర్లు హాజరయ్యారు. సౌత్ కాన్‌కు ముఖ్య అతిథిగా ఎపి మంత్రి నారాయణ వచ్చారు. నిర్మాణ రంగం అభివృద్ధికి అధికారులతో సమీక్షిస్తున్నట్లు వెల్లడించారు. బిల్డర్లకు అనుమతుల కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ తీసుకొస్తామని తెలిపారు. మున్సిపల్‌శాఖతో అన్నిశాఖల సాఫ్ట్‌వేర్‌లను అనుసందిస్తామని పేర్కొన్నారు. సింగిల్ విండో అనుమతులకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. అమరావతితో పాటు అన్ని ప్రాంతాల అభివృద్ధి తమ లక్ష్యమని స్పష్టం చేశారు. అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.60వేల కోట్లు ఖర్చవుతుందన్నారు. సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. ప్రపంచంలోనే ఉత్తమ నగరంగా అమరావతి నిలుస్తుం >>2

## తెలుగు రైల్వే ప్రాజెక్టులకు భారీగా నిధులు

**రాయదుర్గం-కల్యాణదుర్గం-తుముకూరు రైలు మార్గానికి రూ. 250 కోట్లు**

**యలహంక-ధర్మవరం డబ్లింగ్‌కు రూ. 120 కోట్లు**

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 24 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలలో నైరుతి రైల్వే జోన్ పరిధిలో ప్రస్తుతం ఆర్థిక సంవత్సరంలో రైల్వే శాఖ చేపట్టనున్న వివిధ భారీ ప్రాజెక్టుల నిర్మాణాలను చేపట్టేందుకు నిధులు కేటాయించింది. ప్రస్తుతం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌లో రైల్వే బోర్డు, నైరుతి రైల్వే జోన్‌కు రూ.6,493.87 కోట్ల రూపాయలను కేటాయించగా, ఇందులో నూతన రైలు మార్గాలకు రూ.1,448.89 కోట్లు, డబ్లింగ్ రైలు మార్గాలకు రూ.961.22 కోట్ల రూపాయలను కేటాయించారు. ముఖ్యంగా వీటిలో తెలుగు రాష్ట్రాలలో రాయలసీమ జిల్లాలో చేపట్టనున్న రైల్వే ప్రాజెక్టులకు కేటాయించిన నిధులు వివరాలు ఇలా ఉన్నాయి..

**నైరుతి రైలు మార్గాలు :**

రాయదుర్గం-కళ్యాణదుర్గం-తుమకూరు నూతన రైలు మార్గానికి రూ.250 కోట్ల రూపాయలను కేటాయించగా, మునిరాబాద్-మహబూబ్‌నగర్‌కు రూ.100 కోట్లు, మరికుప్పం-కుప్పంకు రూ.60 కోట్లు, మలుగూరు-పాలసముద్రంకు రూ.21కోట్ల రూపాయల చొప్పున తెలుగు రాష్ట్రాల్లో చేపట్టనున్న నాలుగు నూతన రైలు మార్గాలకు రూ.431 కోట్ల రూపాయలను కేటాయించినట్లు రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. డబ్లింగ్ రైలు మార్గాలకు సంబంధించి, పెనుకొండ- ధర్మవరంకు రూ.100 కోట్లు, యలహంక-పెనుకొండకు రూ.20 కోట్ల రూపాయల చొప్పున రెండు డబ్లింగ్ రైలు మార్గాల ప్రాజెక్టులకు రూ.120 రూపాయల చొప్పున కేటాయించారు. హోస్పేట్- వాస్కోడి గామాల మధ్య డబ్లింగ్ రైలు మార్గానికి రూ.400 కోట్ల రూపాయలను కూడా కేటాయించారు.

**విద్యుదీకరణ ప్రాజెక్టులకుగాను..**

గుంతకల్లు-బళ్లారి-హోస్పేట-తోరణగళ్లు-రంజిత్‌పుర 1388 కిలోమీటర్ల విద్యుత్ రైలు మ ఆర్గాల నిర్మాణానికి రూ.1.75 లక్షల కోట్లు కేటాయించారు. అలాగే యలహంక-పెనుకొండ- ధర్మవరం-గుత్తి- సత్యసాయి ప్రశాంతి నిలయం సహా మొత్తం 306 కిలోమీటర్ల విద్యుత్ >>2



## 30న వన మహోత్సవాలు

**డి.సిఎం పవన్ కల్యాణ్**

**విజయవాడ,ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నగర, పట్టణ ప్రాంతాల్లో వనాలు అభివృద్ధి నిధులను రూ.15,4కోట్లు కేంద్రప్రభుత్వం మంజూరు చేసిందని అటవీ,పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖలను నిర్వహిస్తున్న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. వనాలను విస్తృతంగా ప్రోత్సహించేందుకు ఈ నెల 30న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఇందులో యువత భాగస్వామ్యం అధికంగా ఉండాలన్నారు.ప్రతి గ్రామం,పట్టణం, నగరంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక వేడుకలా చేయాలన్నారు.ప్రభుత్వ శాఖలతో పాటు అన్ని విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు, పేపర్ మిల్లులు,ఆధ్యాత్మిక సంస్థలన్ని ఇందులో పాలుపంచుకునేలా అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. అటవీశాఖాధికారులతో డి.సిఎం పవన్ కల్యాణ్ తన >>2

## గాడిన పడిన ఉచిత ఇసుక విధానం

**గనులు, ఆబ్కారిశాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా**

**విజయవాడ ఆగస్టు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి చేస్తున్న రోజువారీ సమీక్షల ఫలితంగా ఉచిత ఇసుక విధానం గాడిలో పడుతోందని గనులు,అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. క్షేత్ర స్థాయికి ఉచిత ఇసుక లక్ష్యం చేరాలన్న చంద్రబాబు నాయుడు ఆకాంక్ష సాకారం అవుతోంది. ఇసుక కోసం వేచి చూస్తున్న లారీల క్యూలు తగ్గుముఖం పడుతున్నాయి. గనులశాఖ తీసుకుంటున్న చర్యలు మంచి ఫలితాలను ఇస్తుండగా ఒక్కొక్కటిగా సమస్యలు కనుమరుగవుతున్నాయి.

లారీల యజమానులు, మధ్యవర్తులు పేరిట వసూలు చేస్తున్న అధిక ధరలను నియంత్రించటానికి ఇసుక బుకింగ్ విధానంలో తీసుకు వచ్చిన మార్పులు బుకింగ్ కేంద్రాల వద్ద లారీల రద్దీని నివారిస్తున్నాయన్నారు. సెప్టెంబరు 11 న మరింత మెరుగైన నూతన ఆన్‌లైన్ విధానాన్ని ఆవిష్కరించనుండగా, ఆవిధానం అమలులోకి వచ్చే వరకు వేచిచూడకుండా ఈ మూడు వారాలు సైతం కఠిన నిబంధనలనే అమలు చేయనున్నామన్నారు. ఉచిత ఇసుక విషయంలో ప్రజలు ఎదుర్కునే ఇబ్బందులను ఇమెయిల్ ఐడి లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1800-599-4599, ద్వారా ఫిర్యాదు చేయవచ్చుని ప్రతి ఫిర్యాదు పైనా తప్పని సరిగా



చర్య తీసుకుని సంబంధిత వ్యక్తులకు ఆయా జిల్లా కలెక్టర్ల కార్యాలయాల నుండి తిరిగి సమాచారం అందిస్తారని సరఫరా కేంద్రాల వద్ద అధిక రద్దీని నివారించడానికి బుకింగ్ ప్రక్రియను రెవిన్యూ కార్యాలయాలకు మార్చుమన్నారు. ఇసుక బుకింగ్ కోసం ఆయా కార్యాలయాల వద్ద ప్రత్యేక కౌంటర్లు నిర్వహిస్తున్నామన్నారు. వినియోగదారుల బుకింగ్ కోసం ప్రామాణికమైన ఇన్‌వాయిస్ విధానం పరిచయం చేసామని మీనా తెలిపారు.

ఈ కేంద్రాల వద్ద వినియోగదారులకు సంబంధించిన అన్ని వివరాలను సేకరించి మొబైల్ నంబర్, వాహనం నంబర్, చెల్లింపు వివరాలు, రవాణా రేటులతో కూడిన ఇన్‌వాయిస్‌ను >>2

## అసౌకర్యాల మధ్య మెరుగైన వైద్యం పసికందు ప్రాణాలకోసం డాక్టర్ల 80 రోజుల పోరాటం

**చింతూరు ఎస్ఎస్‌సియులో చారిత్రక ఘట్టం**


**చింతూరు, ఆగష్టు24 ప్రభాతవార్త :** గత టిడిపి ప్రభుత్వంలో చింతూరుకు ఏరియా ఆసుపత్రి, 220కెవి విద్యుత్ సబ్‌స్టేషన్,చింతూరు కేంద్రంగా ఐటిడిఎ,ఎటపాక సబ్‌డివిజన్,ఆర్టీసి బస్టాండు, జిసిసి ఏర్పాటుతో మన్యం ప్రాంతంలో ఉన్న చింతూరులో అభివృద్ధికి బాటలు వేశారు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.ప్రతి చిన్న వైద్యానికి భద్రాచలం వెళ్లే దుస్తితి నుండి అప్పుడు కాళ్లవాపు సృష్టించిన అలజడితో వైద్యసేవలను మెరుగు పర్చటానికి ప్రభుత్వం ఎంతో కృషి



చేసింది.ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసుకోవటంతో ఇక్కడ పరిస్థితులు ఒక్కొక్కటిగా మారుతూ వచ్చాయి.ప్రత్యేక వైద్య నిపుణుల కొరత కొట్ట వచ్చినట్టు కనిపిస్తున్నా,పూర్తి స్థాయిలో సౌకర్యాలు లేకున్నా,100పడకల ఆసుపత్రి ఆవశ్యకత ఉన్నా చింతూరు సిహెచ్‌సి ద్వారా అందిస్తున్న వైద్య సేవలు ఈప్రాంత ప్రజలకు వరప్రసాదంగా మారాయి. చింతూరు కేంద్రంగా పనిచేస్తున్న సిహెచ్‌సి పరిధిలో ఎన్నో సంచలనాత్మక ఘటనలకు కేంద్ర బిందువు అవుతుంది.మొన్నటి వరదల్లో ఒకేసారి 257మంది గర్భిణిలకు చింతూరు సిహెచ్‌సికి తరలించి ముందస్తు జాగ్రత్త చర్యలు చేసుకోవటం గమనార్హం.

ప్రవేటు వైద్యంతో లక్షలు వెచ్చించలేని కొన్ని ఘటనల్లో చింతూరు సిహెచ్‌సి ద్వారా ప్రాణదానం పొందిన కేసులు ఎన్నో ఉన్నాయి. ప్రాణాలపై ఆశలు వదులుకున్న పసికందును ఇక్కడి వైద్యులు 80రోజులు పోరాటం చేసి రక్షించిన చిన్న ఘటన సంచలనంగా మారింది.చింతూరు ఏరియా ఆసుపత్రిలోని యస్.యన్.సి.యు(స్పెషల్ న్యూ బోర్న్ కేర్ యూనిట్) శుక్రవారం ఒక చారిత్ర ఘట్టానికి వేదిక అయ్యింది.నెలలు నిండకుండానే కేవలం 936 గ్రాముల బరువుతో పుట్టిన పసికందు ప్రాణాలను కాపాడటానికి అక్కడి పసిపిల్లల వైద్యుడు శ్రీహర్ష ,యస్.యన్.సి.యు వైద్యాధికారి ఉమర్‌ల 80రోజుల పోరాటం ఫలించింది.నేడు ఆ పసికందు బరువు 2800గ్రాములకు పెరగటంతో కన్నతల్లికి అందజేసి ఆసుపత్రి నుంచి డిచార్జి చేశారు.తన బిడ్డ ప్రాణాలు దక్కాయన్న ఆనందం ఆ తల్లి కళ్ళల్లో కనిపించింది. ఇక అసలు విషయానికి వస్తె వరరామచంద్రాపురం మండలం దారపల్లి గ్రామానికి చెందిన అందెల సుభద్ర అనె మహిళ జూన్ 3న పురిటినోప్పులతో చింతూరు ఏరియా ఆసుపత్రిలో చేరి 7వ నెల కాన్పులో మగశిశువుకు జన్మనిచ్చింది.నెలలు నిండకపోవటంతో కేవలం 936 గ్రాముల బరువు మాత్రమే ఉన్న ఆ నవజాత శిశువు బ్రతకటం కష్టమని,అవయవాలు కూడా సరిగా ఎదగలేదని భావించిన >>2

# తిరుమలలో 'దాహా'కారం..



**కొండపై కొనుక్కొంటేనే మంచినీళ్లు!**
**హోటళ్లు, స్థానికులకు ప్రైవేటు ట్యాంకర్లే ఆధారం**
**అడుగంటిన ఐదు ప్రధాన జలాశయాలు**
**అధికారుల అలసత్వం వల్లే నీటి ఎద్దడి**

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శేషాచలంకొండల్లోని సప్తగిరులపై ఉంటున్న తిరుమలవాసుల దాహార్తి తీర్చడానికి ప్రైవేట్ నీళ్లట్యాంకర్లపై ఆధారపడాల్సిన పరిస్థితి వచ్చింది. తిరుమలలో తాగునీటిని అందించే ఐదు ప్రధాన జలాశయాల్లో నీరు అడుగంటిపోవడంతో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు నీటి వినియోగంపై ఆంక్షలు విధించారు. అంతేగాక తిరుమలలో హోటళ్లు, వ్యాపారులు,బాలాజీనగర్‌లో నివాసముంటున్న స్థానికులు పుష్కలంగా అవసరమైన నీరు వినియోగించుకోవాలంటే డబ్బులిచ్చి తిరుపతి నుండి నీళ్లట్యాంకర్లు తెప్పించుకోవచ్చని అనుమతినిచ్చింది. తిరుమలలోని గోగర్భమ్, ఆకాశగంగ, పాపవినాశనమ్, కుమారధార,పసుపుధారతీర్థాల ఐదు ప్రధాన జలాశయాలు 14,304లక్షల గ్యాలన్లు నీటి సామర్థ్యంకాగా ప్రస్తుతం 5,800లక్షల గ్యాలన్లనీరు మాత్రమే అందుబాటులో ఉంది. ఈ నీరు కేవలం 118రోజులకు మాత్రమే సరిపోతుందని టిటిడి వాటర్‌వర్క్స్ విభాగం ప్రకటించింది.

అంతేగాక రానున్న అక్టోబర్‌లో 4వతేదీ నుండి 12వతేదీ వరకు తొమ్మిదిరోజులపాటు సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనుండటంతో ముందు చూపుతో టిటిడి నీటిని పొదుపుచేసే చర్యలకు ఉపక్రమించింది. ఇప్పటికే తిరుమలలో వున్న హోటళ్లు, వ్యాపారకేంద్రాలు, మఠాలు, బాలాజీ నగర్ వాసులకు నీటిసరఫరాలో ఆంక్షలు అమలు చేస్తోంది. భక్తులకు టిటిడి ఉచితంగా అందించే జలప్రసాదం శుద్ధిచేసిన నీటిని సరఫరాచేసే కొళాయిలను దాదాపు సగంవరకు మూసివేసింది. ఉన్న కొళాయిల్లో నీటిని పొదుపుగా వాడుకోవాలని, వృధాచేయొద్దని టిటిడి ప్రసారసాధనాల ద్వారా ప్రకటన చేస్తోంది.ప్రతిరోజూ తిరుమలకు సాధారణ రోజుల్లోనే లక్షమందివరకు భక్తులు వస్తుండగా, వారాంతం, ప్రత్యేక పర్వదినాల్లో ఈ రద్దీ 1.50 లక్షలమంది వరకు ఉంటుంది. ఈ నేపధ్యంలో రోజుకు తిరుమలలో 43లక్షల గ్యాలన్ల నీరు వినియోగిస్తున్నారు. ఇందులో 18లక్షల గ్యాలన్ల నీరు తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాలు గోగర్భమ్, ఆకాశగంగ, పాపవినాశనమ్, కుమారధార, పసుపుధారతీర్థాల డ్యామ్‌ల నుండి లభ్యమవుతుండగా తెలుగుగంగ నీరు సరఫరాజరుగుతోంది. నీటిఎద్దడి తలెత్తే పరిస్థితులు ఉన్నా టిటిడి అధికారులు ఉదాసీనత కారణంగా ప్రస్తుతం భక్తులకు ఇబ్బందులు తప్పవు. ఇప్పుడు ఏకంగా వర్షాభావ పరిస్థితుల కారణంగా జలాశయాల్లో నీరు తగ్గిపోయిందని టిటిడి నీటిపొదుపు చర్యలను పాటించాలని ముందుగా హెచ్చరించింది. ఇది వరకు 24 గంటలూ సరఫరా చేసే >>2

## మలేసియాలో కుప్పం మహిళ గల్లంతు

**గాలింపు చర్యలకు సిఎం ఆదేశం**

**విజయవాడ ఆగస్టు 24 ప్రభాతవార్త ప్రతినిధి :** మలేసియా రాజధాని కౌలాలంపూర్‌లో పుట్‌పాత్ కుంగి మురికికాలువలో పడిన మహిళ గల్లంతయింది.ఈ ప్రమాదంలో గల్లంతయిన ఆమెను కుప్పం అనిమిగానిపల్లెకు చెందిన విజయలక్ష్మి (45) గుర్తించారు.ఈ విషయాన్ని ఆమె కుటుంబసభ్యులు సిఎం చంద్రబాబుకు తెలియజేసారు. క్షణాల్లో స్పందించిన సిఎం చంద్రబాబు మలేషియాలో మహిళ గల్లంతు గురించి గాలింపు చర్యలు చేపట్టాలని అక్కడి అధికారులను కోరారు.మన అధికారులు ఎప్పటికప్పుడు అక్కడి అధికారులను సమన్వయం చేసుకుంటూ గల్లంతయిన విజయలక్ష్మి ఆచూకీ తెలుసుకోవాలని ఆదేశించారు.ఆమె కుటుంబ సభ్యులకు తోడుగా ఉంటూ, గాలింపు చర్యలు చేపట్టాలని అధికారులను కోరిన సిఎం చంద్రబాబు ఆ కుటుంబ సభ్యులకు తోడుగా ఉంటూ గాలింపు చర్యలుపగడ్బందీగా జరిగేలా చూడాలని ఎపి ఎన్ఆర్‌టి అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేసారు.

ఊపిరితిత్తుల కేన్సర్‌కు టీకా రెడీ 2లో



శనివారం కేంద్ర హోంమంత్రి అమిత్‌ష్ రాయపూర్‌జిల్లా చంపారన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

# కేంద్ర ఉద్యోగులకు కొత్త పెన్షన్

>> 23 లక్షలమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకుమేలు జరుగుతుందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అభిప్రాయపడ్డారు. శనివారం ప్రధానిమోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ పథకం అమలుకు వచ్చిన ప్రతిపాదనలను ఆమోదించారు. 2025 ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి ఈ కొత్త యుపిఎస్ వ్యవస్థను అమలుచేస్తారు. ఉద్యోగులకు మరో ఆఫర్ కూడా ఇచ్చింది. కొత్తపింఛన్‌వ్యవస్థ అంటే ఎన్పిఎస్ కావాల లేక ఏకీకృత కొత్త పింఛన్‌వ్యవస్థ అంటే యుపిఎస్ కావాలా అన్నది వారే ఎంపికచేసుకో వచ్చని కేంద్ర మంత్రి వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులకు కనీస పింఛన్‌ను అమలుచేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. అంతేకాకుండా ఉద్యోగుల కుటుంబాల్లో భరోసా కల్పించేందుకు హామీపూర్వక పింఛన్ అమలుచేస్తామని, కుటుంబ పింఛన్, హామీపూర్వక కనీస పింఛన్లను ప్రభుత్వ ఉద్యోగులకు అమలుచేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక హామీ పూర్వకపింఛన్‌లో గడచిన 12నెలల్లో సగటు 50శాతం మూల వేతనం రిటైర్మెంట్‌కు ముందే పొందే వీలుంటుంది.అయితే వారు కనీసం 25 ఏళ్ల సర్వీసు కాలం పూర్తి చేసి ఉండాలి. అలాగే పదేళ్ల సర్వీసు కాలం పూర్తిచేసిన అందరూ కూడా ఈ హామీపూర్వక పింఛన్ పొందేందుకు అర్హత పొందుతారు.

ఇక హామీపూర్వక కుటుంబ పింఛన్ పథకం అంటే ప్రభుత్వ ఉద్యోగి లేదా రిటైర్డ్ ఉద్యోగి చనిపోయి నట్లయితే ఆ కుటుంబ సభ్యులు చివరిసారిగా డ్రాచేసిన మొత్తంలో 60శాతం మొత్తం పొందే వీలుంటుంది. అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు ఇకపై నెలసరి కనీసం పదివేల పింఛన్‌పొందేవిధంగా హామీపూర్వక కనీస పింఛన్‌పథకం అమలుచేస్తు న్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న పింఛన్ వ్యవస్థలో ఉద్యోగులు పదిశాతం వాటా చెల్లిస్తే కేంద్ర ప్రభుత్వం 14శాతం వాటాను చెల్లిస్తుంది. ఆ తర్వాత ఈ మొత్తం 18శాతం వరకూ కొత్తపింఛన్‌పథకంలో వర్తింపచేస్తారు. ఈపథకం అమలుకు సానుకూలత వ్యక్తంచేసిన ప్రభుత్వ ఉద్యోగుల సంఘాలుప్రతినిధులు ప్రధానిమోడీని కూడా కలిసి చర్చలుజరిపారని, వారు కూడా సమావేశంలో యుపిఎస్‌పట్ల సానుకూలత ప్రకటించారన్నారు. బిజెపియేతర పాలనలో ఉన్న రాష్ట్రాలనుంచి తమను పాత పింఛన్ పద్ధతికే మళ్లించాలన్న డిమాండ్ రావడంతోను, ఉద్యోగ సంఘాలు సమ్మెలకు వెళుతుండటంతో పాలనకు ఆటంకాలు లేకుండా ప్రభుత్వం చర్యలుచేపట్టింది. ఒపిఎస్ పథకం కింద రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు తమ చివరిసారిగా డ్రాచేసిన నెలసరి జీతాన్ని నెలవారీ పింఛన్‌కింద పొందే అవకాశం ఉంది. ఈ పింఛను కరవుభత్యం సవరించినప్పుడల్లా పెరిగే అవకాశం ఉంటుంది.

అలాగే కేంద్రకేబినెట్ మరో రెండుకీలక నిర్ణయాలకు కూడా ఆమోదం పలికింది. 11,12వ తరగతి విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ కల్పనకు ఆమోదం తెలిపింది. పారిశ్రామిక, ఐటి విప్లవాల తరహాలోనే త్వరలో బయో విప్లవం రాబోతు న్నదని బయో టెక్నాలజీ, జీవశాస్త్ర రంగాల్లో భారీగా ఉపాధి అవకాశాలుపెరుగుతా యని అన్నారు. శాస్త్రసాంకేతికశాఖ ఆధ్వర్యంలోని సమీకృత కేంద్రరంగపథకం సైన్స్‌స్ట్రీమ్‌లో విలీనమైన మూడు పథకాలను కొనసాగించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది.

'విజ్ఞాన్‌ధార' పేరుతో ఈపథకం అమలుచేసేందుకు కొనసాగించారు. ఈ పథకం కింద 10,576 కోట్ల రూపాయలు నిధులు కూడా కేటాయించారు. పరానయవరణ వ్యవస్థను పటిష్ఠంచేయడంకోసం శాస్త్ర సాంకేతికత విభాగంలో సామర్థ్యం పెంపుతోపాటు పరిశోధన, ఆవిష్కరణ సాంకేతిక అభివృద్ధిని ప్రోత్సహించడం ముఖ్య లక్ష్యాలుగా నిర్దేశిస్తోంది. ఈ పథకం అమలు విద్యాసంస్థల్లోపూర్తిగా సన్నద్ధమైన పరిశోధన అభివృద్ధిప్రయోగశాలలను ప్రోత్సహించడం ద్వారా దేశంలోని శాస్త్రసాంకేతిక మౌలిక సదుపాయాలను బలోపేతంచేయనున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసంబయో ఈ-3 విధానానికి కేంద్రకేబినెట్ ఆమోదం తెలిపింది. విజ్ఞాన్‌ధార పథకానికి 2025-26 వరకూ 15వ ఆర్థికసంఘం కాలానికి 10,579 కోట్ల రూపాయలు కేటాయింపు నకు కూడా ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

# అన్ని వర్సిటీలకు ఒకే చట్టం!

>> వైఎస్సార్సీ హయాంలో ఈ చట్టానికి సవరణ చేసి, కులపతిగా సిఎం ఉండేలా మార్పు చేశారు. చట్ట సవరణకు గవర్నర్ ఆమెదం లభించినప్పటికీ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం తీసుకొచ్చే సవరణ ప్రకారం కులపతిగా గవర్నర్ ఉండే అవకాశం ఉంది. విశ్వవిద్యాలయాల ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ స్థానంలో కొత్తగా బోర్డు ఆఫ్ గవర్నర్స్‌ను తీసుకురాను న్నారు. ఇందులో సభ్యులుగా పారిశ్రామికవేత్తలను నియమించేలా చట్టానికి సవరణ చేయనున్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా వర్సిటీల్లో కోర్సులు మార్చడం, కొత్తవి ప్రవేశపెట్టడం, విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేందుకు ఈ విధానాన్ని ప్రభుత్వం తీసుకొస్తోంది ప్రస్తుతం ఇసిలో వీసీ, ప్రిన్సిపల్, ప్రొఫెసర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకుడు సభ్యులుగా ఉంటున్నారు. వీరందరూ ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఉన్నత విద్యామండలి ఛైర్మన్ పరిధిలో నిర్ణయాలను అనుసరించడమే తప్పించి,స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే పరిస్థితిలేకుండా పోయింది. ఉన్నతవిద్య నియంత్రణ పర్యవేక్షణ కమిషన్ చట్టాన్ని పూర్తిగామార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది.

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగతంలో ప్రవేశాలు, ఫీజులు నియంత్రణ కమిషన్ ఉండగా గత వైఎస్సార్సీ హయాంలో దీన్ని కమిషన్‌గా మార్పు చేశారు. కళాశాలల పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. సాంకేతిక ప్రొఫెషనల్ కోర్సులకు ఫీజులు నిర్ణయించాల్సి ఉండగా ఇప్పుడు డిగ్రీకళాశాలల ఫీజులను సైతం కమిషన్ నిర్ణయిస్తోంది. విద్యా సంస్థల పర్యవేక్షణ వర్సిటీలు ఉన్నత విద్యా మండలి చేస్తుండగా కమిషన్ సైతం ఇదే పని చేస్తోంది. వీటి మధ్య సమన్వయం ఉండడంలేదు దీంతో ఈ చట్టానికి సవరణ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## బాపట్ల కేంద్రీయ విద్యాలయం ప్రమాదంపై సిఎం ఆరా


**విజయవాడ ఆగస్టు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** బాపట్ల కేంద్రీయ విద్యాలయంలో ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీసారు. ఈ ఘటనకు బాధ్యులపై చర్యల తీసుకోవాలన్నారు. ల్యాబ్‌లో విద్యార్థులు రకరకాల కెమికల్ మిక్స్ చేసిన సమయంలో ప్రమాదకర వాయువుల విడుదలతో విద్యార్థులకు అస్వస్థత ఘటనపై సంబంధిత అధికారులతో మాట్లాడిన ముఖ్యమంత్రి పిల్లల ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రాణాపాయం లేదని వైద్య సాయం అందిస్తున్నామని అధికారులు తెలిపారు. పూర్తిగా కోలుకునే వరకు వైద్యుల పర్యవేక్షణలోనే విద్యార్థులను ఉంచాలని సిఎం సూచించారు.

# జైలు నుంచి విడుదలైన పిన్నెల్లి

**నెల్లూరు క్రైం, ఆగస్టు 24, ప్రభాతవార్త:** మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బెయిల్‌పై జైలు నుండి విడుదలయ్యారు. పోలింగ్ బూత్‌లో ఇవిఎంల ధ్వంసం, పోలీస్ అధికారిపై దాడి కేసుల్లో అరెస్టు అయి నెల్లూరు కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శనివారం బెయిల్‌పై విడుదలయ్యారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం శుక్రవారం పిన్నెల్లికి బెయిల్ మంజూరు చేసినప్పటికీ, అధికారులకు ఉత్తర్వులు ఆలస్యంగా చేరడంతో శనివారం ఆయనను విడుదల చేశారు. కేంద్ర కారాగారం నుండి బయటకు వచ్చిన పిన్నెల్లిని మాజీ మంత్రులు పి. అనిల్ కుమార్ యాదవ్, కాకాని గోవర్ధన్ రెడ్డిలు ఎదురెళ్లి స్వాగతించారు. అనంతరం ఆయన కారులో విజయవాడకు బయలుదేరి వెళ్లారు.

# 30న వన మహోత్సవాలు

>> కార్యాలయంలో శనివారం సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 నగరపాలక సంస్థలు (కార్పొరేషన్లు), మున్సిపాలిటీల పరిధిలో నూతనంగా కేంద్రం ఇచ్చిన నిధులతో ఉద్యానాలు అభివృద్ధి చేస్తామన్నారు. రహదారుల పక్కన విస్తృతంగా నీడ నిచ్చే, ఆహ్లాదకర వృక్షాలను పెంచుతామన్నారు. ముఖ్యంగా ఈ నిధులతో కర్నూలు, కడప, నెల్లిమర్ల, చిత్తూరుల్లో రెండు, శ్రీకాళహస్తి, తాడేపల్లిగూడెం, పెనుకొండ, కదిరి, పలాస, విశాఖపట్టణంలో నగర వనాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 50 నగరవనాల అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. రాబోయే 100 రోజుల్లో30 నగరవనాల పనులు పూర్తి కావోస్తున్నాయని ఈ సమావేశంలో అధికారులు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు తెలిపారు. కేంద్రంనుంచి వస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించే అవకాశాలు లభించాయని తెలిపారు. రాష్ట్రంలో పచ్చదనం 50శాతం మేరకు ఉండాలన్నారు. ఇందులో భాగంగా నగర వనాలు అభివృద్ధిపై దృష్టిపెట్టాలని సూచించారు. గ్రామీణ రహదారు పక్కన వనాల అభివృద్ధి అవసరం ఉందన్నారు.



శనివారం న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్‌తో భేటీ అయిన మాజీ ప్రధాని దేవెగౌడ

# ఊపిరితిత్తుల కేన్సర్‌కు టీకా రెడీ

**లండన్, ఆగస్టు 24:** ప్రపంచ వ్యాప్తంగా మరణాలకు ప్రధాన కారణం అవుతున్న వ్యాధుల్లో కేన్సర్ కీలకంగా ఉంది. వీటిలో ఊపిరితిత్తుల కేన్సర్‌కు లక్షలాదిమందిప్రాణాలు కోల్పోతున్నారు. ప్రతి ఏటా 1.8 మిలియన్లమంది ఈ వ్యాధితో చనిపోతున్నారు. ఈక్రమంలోప్రపంచంలోనే తొలిసారిగా ఊపిరితిత్తుల కేన్సర్‌కు బ్రిటన్ ఫరిశోధకుల బృందం టీకానురూపొందించింది. బిఎన్‌టి116 పేరిట తయారుచేసిన టీకాను యుకెకు చెందిన ఒక ఊపిరితిత్తుల కేన్సర్ రోగికి ప్రయోగించారు. కోటి ఆశలతో ఈ టీకా పనితీరును పరిశీలిస్తున్నారు. ఇది విజయవంతం అయితే వేలాదిమందిప్రాణాలను కాపాడేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఈ టీకాను బయోఎన్‌టెక్ కంపెనీ రూపొందించగా జానస్జ్ రాక్జ్‌కు జబ్(67) అనే ఊపిరితిత్తుల వ్యాధిగ్రస్తుడికి ఆరు సిరంజిల వ్యాక్సిన్‌ను ఇచ్చారు. తొలివ్యాక్సిన్ వేయించుకున్న జానస్జ్ మాట్లాడుతూ ఈ ప్రయోగం విజయవంతం అయితే తనలా ఊపిరితిత్తుల కేన్సర్‌తో బాధపడుతున్న వందలాదిమందికి ఉపయోగపడుతుందన్నారు. వ్యాక్సిన్ ప్రయోగంలో తాను మొదటి వ్యక్తినా లేక వందో వ్యక్తినా అనే విషయం తనకు పట్టింపులేదన్నారు. ఈటీకా ఎంతో సాయపడుతుందనితాను విశ్వసిస్తున్నట్లుచెప్పారు. వ్యాక్సిన్ వేగంగా ఉత్పత్తికి వెళితే ఇతర రోగుల ప్రాణాలు కాపాడవచ్చనిఅన్నారు. కీమోథెరఫీ కంటే చాలా కచ్చితత్వంతో ఇదిపనిచేస్తుందని యూనివర్సిటీ కళాశాల లండన్ ఆసుపత్రి వైద్యులు ధీమాగా ఉన్నారు. ఇది ఆరోగ్యకర కణాలపై ఏవిధమైననష్టాన్ని కలిగించదని స్పష్టంచేసారు. నొప్పిలేకుండా వ్యాధిని నివారించవచ్చని తెలిపారు. ఇది కీమోకంటే చాలా మెరుగైన చికిత్స అని అన్నారు. రోగిశరీరంలోని క్యాన్సర్ కణితులను గుర్తించి వాటిపై పోరాడటానికి రోగ నిరోధక వ్యవస్థలకు శిక్షణ ఇస్తుందని ఇదిరోగ నిరోధక ప్రతిస్పందనలను అణిచివేసే కణాలను సమర్థవంతంగా తొలగించగులుగుతందని వైద్యులువెల్లడించారు. రోగులపై ఈ వ్యాక్సిన్‌ట్రయల్స్ అమెరికా, జర్మనీ, హంగెరీ, పోలెండ్, టర్కీ, స్పెయిన్ దేశాలలోకూడా మొదలయ్యాయి.

# ఉత్తమ నగరంగా అమరావతి

>> దని వెల్లడించారు. పుర నగరపాలక సంస్థల పరిధిలో అనుమతులు లేకుండా వేసిన లే అవుట్లపై అవసరమైతే భారీ జరిమానాలు విధిస్తామని మంత్రి నారాయణ హెచ్చరించారు. అక్రమ లేఅవుట్ల విషయంలో కఠినంగా వ్యవహరించాలని పుర, నగరపాలక సంస్థల కమిషనర్లను ఆదేశించారు.

వర్షాకాలం నేపథ్యంలో రహదారులపై ఎక్కడా నీరు నిలవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాలువల్లో పూడికలు లేకుండా చూడాలన్నారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నగర పురపాలికల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఆయన సమీక్షించారు. గురువారం విజయవాడలో కురిసిన వర్షానికి భారీగా నీరు నిలవడానికి కారణాలను కమిషనర్ ధ్యాన్‌చంద్‌ను అడిగి తెలుసుకున్నారు. అన్ని మున్సిపాలిటీల్లో రహదారులు, తాగునీరు. మురుగుకాలువలు, పార్కులు వీధిదీపాలు నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.

రహదారుపై పశువులు, పందులు కనిపించకూడదు. 15 రోజుల్లో ఆ దిశగా చర్యలు తీసుకోవాలి. వీది కుక్కలకు స్టెరిలైజేషన్ ఆపరేషన్లు చేయించండి. సెంట్రల్ డివైడర్లలో వాణిజ్య ప్రకటనల బోర్డులు లేకుండా చూడండి. పట్టణాల్లో కుళాయి కనెక్షన్ల సర్వేను పూర్తి చేయాలి అని నారాయణ దిశానిర్దేశం చేశారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 24/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 405033
2nd Prize Rs.7000/- 69351
3rd Prize Rs.3500/-
02536 22162 25995 27777 44587
46563 49331 53821 82579 89337
4th Prize Rs.200/-
0175 0480 0755 2856 2869
4829 6574 6630 6928 8465
5th Prize Rs.100/-
1929 2077 2148 3810 5000
6435 6824 7172 7396 8174
6th Prize Rs.50/-
0374 1706 3497 6147 7239 8420
0391 1722 3519 6197 7348 8441
0445 1835 3923 6223 7363 8619
0510 1984 4453 6310 7452 8677
0625 2036 4563 6424 7545 8883
0650 2058 4650 6453 7561 8904
0819 2121 4845 6464 7586 9002
1007 2155 4856 6542 7676 9059
1027 2365 4860 6592 7688 9349
1175 2417 5223 6611 7789 9488
1186 2501 5238 6624 7801 9535
1268 2570 5258 6639 7951 9546
1288 2640 5580 6641 7988 9590
1319 2643 5618 6643 8092 9840
1336 2917 5656 6841 8169 9928
1477 3098 5678 6870 8203
1487 3279 6078 7131 8309

SINGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 601085
2nd Prize Rs.7000/- 12390
3rd Prize Rs.3500/-
15608 25881 35518 43255 56384
60830 80137 83644 84166 87875
4th Prize Rs.200/-
1243 1714 1907 3192 3537
4191 5243 8234 8877 9555
5th Prize Rs.100/-
0216 1494 2411 2422 3003
4726 4915 5206 7866 8971
6th Prize Rs.50/-
0000 2197 3565 4969 6999 8295
0107 2264 3633 5005 7081 8463
0214 2293 3806 5015 7106 8660
0224 2441 3848 5028 7115 8719
0642 2485 3901 5230 7142 8922
0932 2584 3984 5261 7168 8926
0971 2789 3985 5281 7176 9193
1225 2844 4029 5315 7254 9232
1443 2891 4087 5354 7452 9302
1485 2966 4094 5537 7508 9494
1514 3013 4353 5567 7536 9616
1553 3112 4450 5790 7650 9914
1734 3133 4470 5807 7742 9921
1740 3177 4562 6532 7811 9922
1749 3235 4758 6569 7821 9945
1869 3397 4762 6572 7987
2183 3561 4777 6681 8025

THE GOVERNMENT OF BODOLAND
Results of 24/08/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:8
1st Prize Rs.100000/- 657490
2nd Prize Rs.7000/- 19907
3rd Prize Rs.3500/-
09461 29717 39264 50020 60309
63561 68635 80394 86291 94352
4th Prize Rs.200/-
0583 1638 1689 2735 4651
4931 5039 5331 6038 8771
5th Prize Rs.100/-
0222 0871 1812 1847 2349
3963 4290 6360 7970 8754
6th Prize Rs.50/-
0151 1366 2889 4846 6783 8614
0291 1382 2900 4897 6803 8686
0294 1395 3016 5005 6839 8746
0322 1515 3107 5014 6882 8792
0338 1540 3140 5205 6891 8840
0359 1618 3200 5236 6920 8896
0398 1757 3236 5317 6977 8908
0615 1933 3361 5328 6984 8975
0628 2120 3395 5410 7160 9275
0820 2144 3598 5631 7396 9518
0841 2311 3630 5643 7623 9592
0965 2320 4392 5798 7815 9654
1007 2333 4495 5955 8124 9749
1011 2428 4528 6232 8178 9793
1097 2572 4658 6274 8285 9983
1143 2680 4672 6428 8353
1186 2765 4726 6501 8466

THANGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 267129
2nd Prize Rs.7000/- 47917
3rd Prize Rs.3500/-
02959 03593 08184 16580 25255
31650 38767 64275 75859 83759
4th Prize Rs.200/-
0021 0113 2541 2924 4633
5579 7524 7687 8259 9832
5th Prize Rs.100/-
0755 1198 2243 3808 5356
5498 5612 5780 5880 9210
6th Prize Rs.50/-
0036 1475 3077 4809 7088 8281
0115 1608 3085 4912 7147 8353
0214 1633 3182 4944 7167 8430
0370 1692 3231 4973 7171 8544
0406 1698 3361 5058 7223 8548
0598 1819 3450 5103 7262 8586
0664 1927 3475 5437 7326 8610
0805 2030 3485 5461 7342 8787
0907 2144 3592 5469 7399 8903
0911 2188 3651 5586 7407 9215
1056 2439 3890 5959 7514 9401
1077 2576 4160 6004 7710 9615
1170 2584 4186 6142 7758 9659
1206 2620 4201 6166 7789 9764
1283 2634 4413 6208 7800 9990
1352 2711 4669 6507 7871
1450 2828 4706 7047 8138

KUIL SERIES Dr No:8
1st Prize Rs.100000/- 452590
2nd Prize Rs.7000/- 08300
3rd Prize Rs.3500/-
00787 14377 25726 30023 45447
54611 63876 65596 66708 87590
4th Prize Rs.200/-
0534 0756 1023 3533 3654
3886 4795 6424 7593 9137
5th Prize Rs.100/-
0386 2994 3378 4235 5377
5922 6330 7450 8391 9965
6th Prize Rs.50/-
0095 2473 3623 5807 7301 8394
0268 2619 3676 5918 7322 8606
0464 2695 3788 5934 7577 8643
0467 2763 3931 6064 7613 8668
0528 2850 4023 6079 7660 8784
0574 2965 4149 6097 7758 8823
0826 3108 4151 6102 7799 9169
0954 3177 4276 6150 7939 9253
1173 3204 4570 6254 8054 9661
1578 3226 4638 6599 8097 9683
1600 3289 4753 6666 8114 9716
1611 3299 4765 6722 8138 9795
1865 3382 4989 6907 8169 9822
2187 3455 5122 6956 8250 9860
2224 3475 5292 7044 8255 9999
2318 3482 5307 7145 8272
2398 3484 5396 7277 8277

ROSA SERIES Dr No:8
1st Prize Rs.100000/- 619308
2nd Prize Rs.7000/- 55148
3rd Prize Rs.3500/-
01134 06390 07165 40155 41273
45821 55025 60632 77208 88971
4th Prize Rs.200/-
0574 0822 1478 1760 2909
5209 5397 6694 7476 7764
5th Prize Rs.100/-
1231 1647 2073 3722 3897
4428 5819 6370 7162 7399
6th Prize Rs.50/-
0310 1511 2828 4503 6883 8391
0384 1533 2846 4823 6904 8779
0394 1603 2859 5031 7002 8823
0441 1715 2946 5051 7013 8845
0569 1914 3053 5149 7072 9061
0588 1956 3090 5316 7156 9091
0650 2071 3380 5371 7296 9129
0688 2096 3382 5520 7414 9148
0803 2138 3393 5544 7421 9247
0876 2141 3421 5700 7614 9425
1031 2187 3482 5768 7675 9624
1042 2218 3496 5879 7719 9653
1314 2236 3546 6362 7757 9731
1373 2294 3635 6564 7788 9832
1382 2311 3867 6679 7983 9922
1383 2446 4025 6697 8081
1441 2598 4116 6798 8196

ABBLE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 818267
2nd Prize Rs.7000/- 25334
3rd Prize Rs.3500/-
01260 05158 16530 28457 38706
46704 54818 58681 80366 91779
4th Prize Rs.200/-
0475 0805 0866 1135 1428
2918 4186 4615 5213 6117
5th Prize Rs.100/-
0433 1156 2939 4673 5114
5665 7794 8778 9535 9988
6th Prize Rs.50/-
0155 2205 3838 6248 7637 9322
0325 2334 3882 6362 7638 9358
0370 2505 4027 6444 7739 9369
0416 2556 4113 6480 7767 9427
0504 2567 4284 6584 7771 9456
0515 2686 4308 6589 7838 9472
0518 2687 4497 6661 7954 9543
0597 2987 4566 6814 8115 9639
0598 3034 4968 6819 8490 9735
0785 3085 4996 6849 8627 9764
0917 3160 5091 6971 8801 9819
0939 3228 5727 7090 8868 9918
0960 3250 5895 7130 8909 9931
1590 3286 5916 7206 8954 9934
1732 3309 5942 7243 8973 9940
2125 3769 5971 7259 8987
2153 3810 6231 7285 9318

NALLANERAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 425203
2nd Prize Rs.7000/- 33571
3rd Prize Rs.3500/-
02189 10805 17439 21683 22549
23366 41198 50949 63583 81717
4th Prize Rs.200/-
2990 5839 5985 6444 6528
8607 8810 9260 9549 9737
5th Prize Rs.100/-
1301 1437 2140 2777 4104
5188 5960 6429 7227 8117
6th Prize Rs.50/-
0030 1847 2964 4868 7085 8319
0043 1855 3083 5032 7140 8523
0197 2022 3204 5179 7210 8625
0389 2077 3348 5186 7248 8627
0409 2138 3371 5252 7258 8839
0455 2151 3594 5511 7278 8883
0652 2167 3903 5647 7448 9060
0665 2282 3942 5686 7451 9323
0693 2384 3985 5763 7508 9363
0880 2413 4043 5781 7520 9408
1214 2460 4186 6001 7728 9436
1477 2499 4365 6191 7789 9644
1500 2581 4473 6243 8015 9717
1636 2603 4605 6279 8047 9786
1694 2642 4699 6753 8071 9829
1775 2706 4729 6871 8138
1790 2915 4786 7052 8159

KUMARAN SERIES Dr No:8
1st Prize Rs.100000/- 867557
2nd Prize Rs.7000/- 50980
3rd Prize Rs.3500/-
04275 05142 27830 35691 41465
45691 48184 63113 66208 94686
4th Prize Rs.200/-
2829 3483 3737 4194 4419
4961 6459 7764 9901 9975
5th Prize Rs.100/-
0901 1400 1771 3604 4724
5746 6029 8197 9142 9948
6th Prize Rs.50/-
0069 1255 2625 3994 6000 8136
0167 1442 2661 4016 6190 8427
0267 1561 2870 4073 6255 8488
0382 1621 3082 4146 6389 8655
0417 1773 3104 4177 6394 8732
0451 1795 3112 4308 6429 8739
0464 1959 3240 4314 6638 8826
0492 2010 3360 4547 6698 8868
0534 2130 3377 4758 6727 8909
0541 2190 3478 4834 6921 8956
0771 2210 3642 4846 7344 9132
0782 2224 3669 4906 7871 9201
0849 2368 3724 5022 7877 9503
0982 2380 3778 5071 7992 9540
1047 2515 3891 5671 8031 9878
1092 2516 3901 5744 8050
1187 2581 3912 5781 8134

VISHNU SERIES Dr No:8
1st Prize Rs.100000/- 867495
2nd Prize Rs.7000/- 43980
3rd Prize Rs.3500/-
22176 27867 45863 64930 71880
73165 81813 84183 86448 86594
4th Prize Rs.200/-
2855 3619 4809 5251 5877
7652 7822 8240 8425 9098
5th Prize Rs.100/-
0153 0197 0473 1333 2654
3088 3187 5242 5937 8306
6th Prize Rs.50/-
0035 2569 4295 6412 7350 8647
0273 2634 4618 6512 7647 8747
0312 2678 4742 6590 7662 8764
0407 2691 5097 6600 7683 8829
0485 2954 5159 6668 7685 9143
0710 2982 5509 6738 7808 9193
0715 3061 5522 6803 7815 9293
0993 3149 5860 6933 7842 9328
1104 3208 5894 6954 7903 9377
1127 3329 6030 6976 7968 9402
1153 3595 6126 6998 8104 9435
1267 3600 6184 7004 8170 9484
1577 3633 6292 7049 8191 9722
2156 3961 6302 7190 8265 9774
2224 3979 6307 7202 8287 9936
2287 4223 6360 7287 8512
2510 4227 6371 7341 8533

SWARNALAXMI SERIES Dr No:8
1st Prize Rs.100000/- 449968
2nd Prize Rs.7000/- 73667
3rd Prize Rs.3500/-
16624 27405 38292 38650 49410
51446 62285 84437 95106 95917
4th Prize Rs.200/-
0126 1087 1225 2894 3515
6302 6595 8074 8584 9429
5th Prize Rs.100/-
0495 0765 1515 1532 1753
3763 6226 7576 8023 8533
6th Prize Rs.50/-
0001 1963 3532 5453 6829 8640
0100 1990 3570 5522 6869 8683
0203 2065 3758 5652 6944 8830
0242 2082 4130 5667 6968 8867
0476 2128 4222 5798 6997 8880
0815 2201 4224 5892 7166 8957
0869 2232 4245 5953 7261 9168
1051 2360 4537 5960 7358 9349
1094 2444 4548 6037 7712 9390
1103 2713 4719 6072 7788 9445
1179 2867 4820 6158 7903 9499
1415 2885 4882 6240 7960 9541
1467 3028 4977 6420 7963 9684
1491 3156 5055 6569 8186 9869
1812 3269 5183 6576 8238 9923
1824 3355 5219 6605 8384
1862 3368 5343 6614 8448

LION SERIES Dr No:8
1st Prize Rs.100000/- 315901
2nd Prize Rs.7000/- 26839
3rd Prize Rs.3500/-
15633 26508 37318 48284 48762
59560 61646 72390 83649 94385
4th Prize Rs.200/-
0632 2627 3501 3640 4606
4848 4919 5832 6327 9509
5th Prize Rs.100/-
0813 1331 4753 4953 5332
6912 7408 7409 7525 8516
6th Prize Rs.50/-
0001 1305 3138 4421 6499 8688
0082 1516 3201 4580 6604 8764
0139 1742 3275 4623 7090 8950
0416 1844 3506 4834 7129 8956
0429 1916 3529 4901 7385 9024
0483 1934 3859 4947 7412 9053
0608 2019 3868 4960 7428 9130
0611 2065 3878 5305 7599 9310
0666 2268 4017 5366 7681 9427
0706 2337 4080 5673 7701 9437
0754 2454 4084 5723 7825 9572
0959 2585 4159 5739 8012 9780
1003 2629 4208 5777 8054 9809
1005 2827 4265 5890 8055 9825
1015 2894 4303 6106 8455 9831
1234 2898 4344 6112 8549
1290 2945 4418 6153 8684


# 80 రోజుల పోరాటం

>> వైద్యులు మెరుగైన చికిత్స కోసం భద్రాచలం తరలించాలని సూచించారు. ఏమాత్రం ఆర్థిక స్తోమత లేని ఆనిరుపేద కుటుంబం బిడ్డ ప్రాణాలపై ఆశలు వదులుకుంది. పరిస్థితిని చూసి చల్లించిన ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి కోటిరెడ్డి, పిల్లల వైద్యనిపుణులు శ్రీహర్ష, యస్.యన్.సి.యు వైద్యులు ఉమర్‌లు అత్యవసర మందులు, చికిత్సను ఆ పసికందుకు అందించి దాదాపు 80రోజుల పాటు నిరంతరం పర్యావేక్షించి నేడు ఆ పసికందు బరువు 2800 గ్రాములకు రావటంతో కన్న తల్లికి అందజేశారు. కార్పోరేట్ స్థాయిలో లక్షలు వెచ్చించి అందించాల్సిన వైద్యాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోని యస్.యన్.సి.యు ద్వారా అందించటం కొసమెరుపు. దీనిపై జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య, డిప్యూటి డియం అండ్ హెచ్ఓ డా॥పుల్లయ్యల పర్యావేక్షణతో మెరుగైన వైద్యసేవలకు శ్రీకారం చుట్టారు. నాలుగు మండలాల్లోని దాదాపు 2.5లక్షల మంది ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించటానికి చింతూరు సిహెచ్‌సిని 100పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాల్సి ఉంది.

# గాడిన పడిన ఉచిత ఇసుక విధానం

>> వారికి అందచేస్తామన్నారు. రీచ్‌లు స్టాక్ యార్డ్‌ల సరఫరా సామర్థ్యం ఆధారంగా ఇన్‌వాయిస్ డెలివరీ తేదీ సమయం ఉంటుందని రవాణా దారులు నిర్దేశించిన సమయానికి అక్కడికి చేరుకుంటే సరిపోతుందని ముఖేష్ కుమార్ మీనా వివరించారు.

ఇకపై ముందుగా ఇన్‌వాయిస్‌లను బుక్ చేసుకోని, ఆయా రోజులలో షెడ్యూల్ చేయని వాహనాలు రీచ్/స్టాక్ యార్డ్ వద్ద వేచి ఉండటాన్ని అనుమతించబో మన్నారు. ఉచిత ఇసుక అందరికీ అందుబాటులోకి తీసుకురావలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ఐవిఆర్ఎస్ విధానం ద్వారా ప్రతి రోజు వినియోగదారుల నుండి అభిప్రాయాన్ని సేకరిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాల వారిగా ఇసుక నిల్వలు, లోడింగ్ పరిణామం, లబ్దిదారుల సంఖ్య అందుబాటులో కేటాయింపు తేదీ వంటి వివరాలతో ప్రతి రోజు శాండ్ బులెటిన్‌ను విడుదల చేయాలని నిర్ణయించామన్నారు. వినియోగదారులకు బుకింగ్ సౌలభ్యాన్ని మెరుగుపరచి, రవాణాను సులభతరం చేసి కార్యకలాపాలను క్రమబద్ధికరించటమే ప్రభుత్వ ధ్యేయమన్న మీనా ఈక్రమంలో విజిలెన్స్ మెకానిజంను పటిష్ఠం చేసి కఠిన చర్యలకు సైతం వెనకాడబోమన్నారు.

# తిరుమలలో 'దాహా'కారం..

>> నీటిని ఆదివారం నుండి ఉదయం 6గంటలనుండి 10గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 3గంటల నుండి రాత్రి 7గంటల వరకు హోటళ్లు, జనతాక్యాంటీన్లు, ఫాస్ట్‌పుడ్ సెంటర్లకు రేషన్ విధానంలా సరఫరా చేయనుంది. స్థానికులు ఉంటున్న బాలాజీనగర్‌వాసులకు వారానికి ఒకరోజు మాత్రమే నీటిని సరఫరా చేస్తామని టిటిడి ప్రకటించింది. అయితే 1,060ఇళ్లు, 12వేలమంది జనాభా ఉన్న తిరుమల బాలాజీనగర్‌లో ఈ నీరు సరిపోదని, కనీసం మూడురోజులకోసారైనా సరఫరా చేయాలని కోరుతున్నారు. దీంతో అదనంగా నీళ్లుకావాలంటే ప్రైవేట్ ట్యాంకర్లద్వారా తిరుపతి నుండి నీటిని సరఫరా చేసుకోవచ్చని టిటిడి అధికారులు ప్రకటించడంతో స్థానికులు మరింత ఆందోళన చెందుతున్నారు.

**ప్రైవేట్ నీళ్ళట్యాంకర్ల భారం తప్పదా!?:**

పుణ్యక్షేత్రం తిరుమలలో నీటి అవసరం ఎక్కువే. వినియోగం రోజుకు 43లక్షల గ్యాలన్ల నీరు అవసరమవుతుంది. ఈ నేపథ్యంలో జలాశయాల్లో నీరు అడుగంటిపోతుండటంతో టిటిడి అధికారులు నీటిని సరఫరాచేయలేక చేతులెత్తేశారు. దీంతో తిరుమలలో ఉంటున్న స్థానికులు, హోటళ్లు, మఠాలు అవసరమైన మేరకు నీటిని వినియోగించుకోవాలంటే తప్పనిసరిగా తిరుపతి నుండి నీళ్లట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలుచేసుకోవచ్చని ,ఇందుకు టిటిడి విజిలెన్స్ అధికారుల అనుమతి తీసుకోవాలని ఆదేశాలిచ్చారు. ఇప్పటికే స్థానికులకు నీటి సరఫరా విషయంపై ఇచ్చిన నోటీసుల్లో కొన్ని అంశాలు స్పష్టంగా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తిరుపతినుండి ప్రైవేట్ నీళ్ళట్యాంకర్లు నీటిని కొనుగోలు చేయక తప్పదనేది అందరిలోనూ ఆవేదన వ్యక్తమవుతోంది. మరోవైపు తిరుపతిలోనే ట్రాక్టర్ నీళ్లట్యాంకర్ 500రూపాయల నుండి 700 రూపాయలవరకు సరఫరా చేస్తున్నారు. లారీల ద్వారా నీటిని 1,500రూపాయలవరకు నీటిని విక్రయిస్తున్నారు. ఇప్పుడు తిరుమలకు నీటి సరఫరా చేయాలంటే ప్రైవేట్ నీళ్ల ట్యాంకర్లు యజమానులు అమాంతం ధర పెంచడమేగాక ఘాట్‌లో నీటిని సరఫరా చేయడానికి మరింతగా డిమాండ్ చేసే అవకాశం ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని మరీ తిరుమలలోని హోటళ్లు, మఠాలు, స్థానికులు తప్పనిసరిగా మరో మూడునెలల వరకు నీళ్లట్యాంకర్లు తెప్పించుకోవడం తప్పదు. మరీ ఈ సమయంలో టిటిడి కూడా పుష్కలంగా వర్షాలకోసం కారేరిష్టి వరుణయాగం చేపట్టాలని భక్తులు, స్థానికులు కోరుతున్నారు. ఈ యాగం వల్ల వానలు కురుస్తాయని, జలాశయాలకు నీరు చేరుతుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# భారీగా నిధులు

>> రైలు మార్గానికి కోటి రూపాయలు, చిక్‌జాజూర్-రాయదుర్గం-బళ్లారిల మధ్య 184 కిలోమీటర్ల విద్యుత్ రైలు మార్గానికి రూ.73.51 కోట్ల రూపాయలను కేటాయించారు. భద్రతా చర్యలలో భాగంగా ఆర్ఓబిలు, ఆర్‌యూబిల నిర్మాణానికి రూ.349.40 కోట్లు, ట్రాఫిక్ సదుపాయాల కల్పన కోసం రూ.145.84 కోట్ల రూపాయలను కేటాయించారు.

## వారం - వర్జ్యం

తేది : 25-08-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
సప్తమి రా.3.40,
భరణి సా.4.44,
వర్జ్యం తె.4.19-5.52,
దు.సా.4.51-5.41,
శుభసమయం : ఉ.7.00-7.40,
సా.5.45-6.20
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి యోగదాయకంగా వుంటుంది. వస్తులాభం.

**వృషభం :** ఉద్యోగులు పదోన్నతులు పొందుతారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు.

**మిథునం:** ఆర్థికపరమైన లావాదేవీలు ఆశాజనకంగా వుంటాయి. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు.

**కర్కాటకం :** భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. సంతానం నుండి ధనలాభం.

**సింహం:** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండటం అన్ని విధాల మంచిది. ప్రయాణాలు చేస్తారు.

**కన్య :** విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు. ఆర్థిక పరిస్థితి సంతోషకరం.

**తుల :** సన్నిహితులతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. సేవా కార్యక్రమాలలో చురుకుగా వుంటారు.

**వృశ్చికం:** ఇంతకాలం పడిన శ్రమ ఫలితం దక్కుతుంది. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**ధనుస్సు:** వృత్తి వ్యాపారాలలో ఏర్పడిన ఆటంకాలు తొలగుతాయి. ఉద్యోగులకు కొత్త హెూదాలు పొందుతారు.

**మకరం:** పారిశ్రామిక, కళా, సినిమా రంగాలలోని వారికి విదేశీ పర్యటనలు వుంటాయి.

**కుంభం:** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మీనం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

25-8Pg3exHMNWJQEVRSPC.qxd:25-8Pg3exHMNWJQEVRSPC.qxd 01/01/01 8:48 AM Page 1



## వైఎస్సార్సీలో పలువురు నేతలకు కీలక పదవులు

**విజయవాడ ఆగస్టు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో వైకాంగ్రెస్‌పార్టీనిబలోపేతం చేసే దిశలో ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి కార్యచరణ చేపట్టారు. పార్టీ కార్యవర్గ పునర్‌నిర్మాణంపై దృష్టిపెట్టారు. అందులో భాగంగా కీలక మార్పులు, చేర్పులకు పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తాజాగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో పార్టీ అనుబంధ విభాగాలకు రాష్ట్ర అధ్యక్షులను నియమించారు. అనుబంధ విభాగాల అధ్యక్షుల నియామకాలకు సంబంధించి పార్టీ కేంద్ర కార్యాలయం ఒకప్రకటన విడుదల చేసింది. దీంతో పలువురు నేతలకు కీలక పదవులు దక్కాయి. మహిళా, రైతు, మైనార్టీ, న్యాయ, గ్రీవెన్స్ విభాగాల అధ్యక్షులుగా ఇప్పటి వరకూ ఉన్న వరదు కల్యాణి, ఎంవీఎస్ నాగిరెడ్డి, ఖాదర్‌బాషా, మనోహర్‌రెడ్డి, నారాయణ మూర్తిలను మళ్లీ కొనసాగించారు. ఇక ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడిగా గౌతంరెడ్డికే మళ్లీ బాధ్యతలను అప్పగించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడిగా వెన్నపూస రవీంద్రరెడ్డి రాష్ట్ర మున్సిపల్ విభాగం అధ్యక్షుడిగా రేపాల శ్రీనివాస్ రాష్ట్ర వాలంటీర్ విభాగం అధ్యక్షుడిగా నాగార్జున యాదవ్ రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షురాలిగా వంగపండు ఉష, రాష్ట్ర ఐటీ విభాగం అధ్యక్షుడిగా పోనమరెడ్డి సునీల్ నియమితులయ్యారు. అలాగే రాష్ట్ర వికలాంగుల విభాగం అద్యక్షుడిగా బందెల కిరణ్ రాజు, రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులుగా ఇద్దరు ఎమ్మెల్సీలు రామచంద్రారెడ్డి , చంద్రశేఖరరెడ్డిని రాష్ట్ర అంగన్‌వాడీ విభాగం అధ్యక్షురాలిగా చిన్నమ్మను నియమించారు.

## గ్రామ సచివాలయ ఉద్యోగులకు చంద్రబాబు మంచి కబురు

**విజయవాడ ఆగస్టు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం మంచికబురు చెప్పింది. గ్రామ వార్డు సచివాలయాల ఉద్యోగుల బదిలీలకు సంబంధించిన మార్గదర్శకాలను విడుదల చేసింది. ఉమ్మడి జిల్లాల స్థాయిలోనే బదిలీలకు అవకాశం కల్పిస్తోంది. బదిలీ కోరుకుంటున్న ఉద్యోగులు ఈ నెల 27 లోగా అధికారిక వెబ్ సైట్ లో లాగిన్ లోకి వెళ్లి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆన్ లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ లు పరిశీలించి వాటిని ప్రాధాన్యత కేటగిరీల వారీగా విభజిస్తారు. ఈనెల 29,30 తేదీల్లో బదిలీల కౌన్సిలింగ్ కు దరఖాస్తు చేసుకున్న గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు హాజరు కావాల్సి ఉంటుంది. పాలనా కారణాలు ఉంటే ఏ ఉద్యోగినైనా తప్పనిసరిగా బదిలీ చేసే అధికారం కూడా కలెక్టర్ లకు ఉంటుందని ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది. అలాగే ఏసీబీ, విజిలెన్స్ కేసులు ఉన్న ఉద్యోగులను బదిలీలకు అనర్హులుగా పేర్కొంది. బదిలీ అయిన ఉద్యోగులకు టీటీఏ గానీ మరే ఇతర ప్రయోజనాలు కూడా లభించవు. ఏ ఉద్యోగి తమ స్థానిక గ్రామ వార్డుల్లో పోస్టింగ్ కోసం దరఖాస్తు చేయకూడదు. నాన్ ఐటీడీఏ ప్రాంతాలతో పోలిస్తే ఐటీడీఏ ప్రాంతాలకు బదిలీల్లో ప్రాధాన్యత ఇస్తారు. మ్యూచువల్, స్పౌజ్, మెడికల్, విభిన్న ప్రతిభావంతులు వితంతువులు ,గిరిజన ప్రాంతాల్లో రెండేళ్లు మించి పన చేసిన వారు బదిలీకి అర్హులుగా ప్రభుత్వం పేర్కొంది.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అక్టోబర్ 4న సిఎం చంద్రబాబు పట్టువస్త్రాలు



- భక్తులకు సాఫీగా వాహనసేవల వీక్షణ
- మాఢవీధుల్లో గ్యాలరీలు, పెద్ద డిజిటల్ స్క్రీన్లు
- బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై టిటిడి ఇఒ వివరణ

**తిరుమల,ఆగస్ట్ 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి అక్టోబర్ 4వతేదీ నుండి 12వతేదీ వరకు జరగనున్న సాలకట్లవార్షిక బ్రహ్మోత్సవాల్లో తొలిరోజు 4వతేదీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్టువస్త్రాలు సమర్పిస్తారని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. 4వతేదీ సాయంత్రం ధ్వజారోహణం జరుగుతుందన్నారు. సాలకట్ల బ్రహ్మోత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహిస్తామని, అశేష సంఖ్యలో విచ్చేసే భక్తులకు సకల సౌకర్యాలు, పూర్తిస్థాయి ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. ఆలయ మాఢవీధుల్లో గ్యాలరీలు, పెద్ద డిజిటల్‌స్క్రీన్లు ఏర్పాటు జరుగుతుందన్నారు. టిటిడిలోని అన్ని విభాగాల అధికారులతో శనివారం సాయంత్రం తిరుమలలోని అన్నమయ్యభవనంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ శ్రీధర్, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సిఇ నాగేశ్వరరావు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి సుదీర్ఘసమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఇఒ శ్యామలరావు మాట్లాడుతూ ఈ ఏడాది శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహిస్తామని, పెరటాసి మాసం కూడా వస్తున్నందున భక్తుల రద్దీ అత్యధికంగా ఉంటుందన్నారు. అన్ని విభాగాల అధికారులతో, జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో ముఖ్యంగా అక్టోబర్ 4వతేదీ సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి పెద్దశేషవాహనసేవ, అక్టోబర్ 8వతేదీ గరుడసేవ ముఖ్యమన్నారు. ఈ గరుడసేవరోజు తిరుమలకు ద్విచక్రవాహనాలను నిషేధిస్తున్నామన్నారు. భక్తులకు చక్కటి సేవలందించేందుకు 4వేలమంది శ్రీవారిసేవకులు, స్కౌట్స్ గైడ్స్, ఇతర విభాగాల అధికారులు, సిబ్బంది సిద్దంగా ఉంటారన్నారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి అదనపు సిబ్బంది ఏర్పాటు చేసుకుంటామన్నారు. వైకుంఠమ్ కంపార్టుమెంట్లు, క్యూలైన్లలో అన్నప్రసాదం, పాలు,అల్పాహారం నిరంతరాయంగా వితరణ ఉంటుందన్నారు. తిరుమలలో తక్కువ గదుల లభ్యత ఉన్నందున ,తిరుమలలో గదులు లభించని భక్తులు తిరుపతిలో బస చేయాలని కోరుతున్నామన్నారు.

అక్టోబర్ 4నుండి 12వతేదీ వరకు దాతలకు గదులు కేటాయింపు రద్దుచేశామన్నారు. నిత్యం కామన్ కమాండ్ కంట్రోల్ కేంద్రం ద్వారా భద్రత పర్యవేక్షణ జరుగుతుందన్నారు. సుమారు 7లక్షల లడ్డూలు బఫర్‌స్టాక్ ఉంచతామన్నారు. 4వతేదీ నుండి 12వరకు జరిగే బ్రహ్మోత్సవాల్లో ఉదయం 8గంటలకు వాహనసేవలు మొదలవుతాయని, రాత్రి 7గంటలకు వాహనసేవలు ఉంటాయన్నారు. గరుడసేవ మాత్రం 8వతేదీ సాయంత్రం 6.30గంటలకే మొదలవుతుందని తెలిపారు. ఈ ఏడాది సామాన్యభక్తులకు సకల ఏర్పాట్లు చేస్తామన్నారు.

# నవంబరులో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం: మంత్రి నారా లోకేశ

**విజయవాడ ఆగస్టు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** పాఠశాల విద్యలో అనుహ్యమైన మార్పులు తీసుకుని వస్తామని మానవవనరుల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేసారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశాన్ని నవంబరులో నిర్వహించాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. ఉన్నత విద్య, నైపుణ్య గణనపై అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన పలు అంశాలపై అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. "ఎక్స్" వేదికగా ఆయన ఈ సమాచారాన్ని వెల్లడించారు. విద్యా సమీక్షలో లోకేష్ పరిశ్రమల యజమానులు, జాబ్ పోర్టల్స్ నిర్వాహకులతో మాట్లాడి మెరుగైన నైపుణ్య గణనకు సలహాలు తీసుకోవాలి. నైపుణ్య గణన తర్వాత యువతకు నైపుణ్యాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలి. సర్వే ద్వారా వివరాలతో యువత విద్యార్హతలు ,ఉపాధి, నైపుణ్యాలను క్రోడికరించి ప్రభుత్వమే ఒక ప్రత్యేక రెస్యూమ్ తయారుచేస్తుంది. ఈ సమాచారాన్ని ప్రముఖ కంపెనీలు నేరుగా చూసేందుకు అవకాశం కల్పిస్తాం. దీంతో కంపెనీలకు అవసరమైన నైపుణ్యమున్న యువతను నేరుగా ఎంపిక చేసుకునే విధానం అందుబాటులోకి వస్తుంది. పూర్తిస్థాయి ప్రణాళిక సిద్దమయ్యాక మంగళగిరిలో ప్రయోగాత్మకంగా గణన చేపట్టాలి అని సూచించారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. అక్టోబరు, నవంబరు, డిసెంబరు నెలల్లో సైన్స్ ఫేర్, క్రీడా పోటీలు నిర్వహించాలని విద్యార్థుల్లో క్రీడానైపుణ్యాలు పెంపొందించేందుకు అవసరమైన కిట్లు అందించాలని సూచించారు. పాఠశాల విద్యఅధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. పాఠశాలల్లో ఏ స్థాయిలో ప్రశ్నపత్రాలు లీకైనా కఠిన చర్యలు తీసుకుంటాం. బడుల్లో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ కొనసాగుతోంది.

అనకాపల్లి అనాథ ఆశ్రమంలో కలుషిత ఆహారం తిని ముగ్గురు విద్యార్థులు మృతిచెందిన నేపథ్యంలో ఇలాంటి ఘటనలే పునరావృతం కాకుండా వాటిల్లో నిరంతరం తనిఖీలు చేపట్టాలి. పాఠశాలల్లో ఆయాలు, రాత్రి కాపలాదారులకు పెండింగ్‌లో ఉన్న జీతాలు చెల్లించడానికి చర్యలు తీసుకోవాలి అనిలోకేశ్ ఆదేశించారు. యువతకు ఉపాధి కల్పించేందుకే నైపుణ్య గణన నిర్వహిస్తున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు.

## ఆచార్య నాగార్జున వర్సిటీలో అరబిక్ భాషపై సర్టిఫికేట్ కోర్సు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు 24,ప్రభాతవార్త :** వర్సిటీలోని అంతర్జాతీయ విద్యార్థుల విభాగం ఆధ్వర్యంలో "సర్టిఫికేట్ కోర్సు ఇన్ అరబిక్ లాంగ్వేజ్" అనే మూడు నెలల వ్యవధి కలిగిన కోర్సును ప్రారంభిస్తున్నట్లు ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ సెల్ డైరెక్టర్ ఆచార్య పి.పద్మావతి తెలిపారు. ఈ కోర్సు తరగతులను గుంటూరులోని అభ్యుదయ మహిళా కళాశాల ప్రాంగణంలో ప్రతిరోజు సాయంత్రం రెండు గంటలపాటు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కోర్సుతో గల్ఫ్ దేశాల్లో, కార్పొరేట్ కంపెనీల్లో అపార ఉద్యోగావకాశాలు ఉంటాయని విశ్వవిద్యాలయ ఇన్‌చార్జ్ ఉపకులపతి ఆచార్య గంగాధరరావు తెలియజేశారు. గుంటూరు పరిసర ప్రాంతాలవారికి అందుబాటులో ఉండేలా ఈ తరగతులను అభ్యుదయ మహిళా కళాశాల్లో నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈకోర్సుకు 8వ తరగతి చదివిన ప్రతి ఒక్కరూ అర్హులేనని, ఈ కోర్సుకు మూడు నెలలకు మొత్తం రూ.2,000లు రుసుము చెల్లించాలని విశ్వవిద్యాలయ ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం తెలిపారు. గల్ఫ్ దేశాల్లో ఉద్యోగాలు చేయాలనుకునేవారు, విద్యార్థులు సది వినియోగం చేసుకోవాలని విశ్వవిద్యాలయ ఇన్‌చార్జ్ రెక్టార్ ఆచార్య రత్న షీలామణి తెలిపారు. ఈకోర్సును హైదరాబాద్ ఇఫ్లూ విశ్వవిద్యాలయంలో పిహెచ్‌డి చేసి నిష్ణాతులైన డాక్టర్ షేక్ మహ్మద్ ఇషాక్ ఆధ్వర్యంలో తరగతులు జరుగుతాయని పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు అభ్యుదయ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ రోహిణిదేవి ని నేరుగా కలసి ప్రవేశాలు పొందవచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్లు 0863-2231359, 9848139454లను సంప్రదించాలని ఆచార్య పద్మావతి సూచించారు.

# పూర్వీకులు కొన్న భూములపై రాజకీయ కుట్రలు

## - పిఎంకే ఉడా మాజీ ఛైర్మన్ నల్లబాల కుటుంబీకులు

**పుంగనూరు,ఆగస్టు 24 ప్రభాతవార** పుంగనూరు మండలంలోని రాగానిపల్లి సర్వే 22లో మొత్తం 982.44 ఎకరాల భూమి రెండు కుటుంబీకులకు ఆనాటి పాలకులు రాజా శంకరరాయల్ వారి వద్ద నుంచి కొనుగోలు చేసిన భూమి అని, దీనిపై ఇప్పటి వరకు పూర్తి ఆధీనం తమదేనని పిఎంకే ఉడా మాజీ ఛైర్మన్,న్యాయవాది ఎన్.వెంకటరెడ్డియాదవ్ స్పష్టం చేశారు. ఈమేరకు ఆయన తన నివాస గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇటీవల కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలు పూర్తిగా అవాస్తవమని, దీనిపై తాము తప్పుడు కథనాలు ప్రచురించారంటూ కోర్టును ఆశ్రయిస్తామని పేర్కొన్నారు. వివరాలిలా ఉన్నాయి. పుంగనూరు జమీందారి పరిపాలనలో ఉన్నపుడు ఆనాటి పాలకులు రాజాశంకర రాయలు అడవినాధునికుంట తదితర ప్రాంతాలలోని 982పై చిలుకు ఎకరాలను తమ పెద్దలైన వారికి రికార్డుల పరంగా విక్రయించారన్నారు. జమీందారుల వారి వద్దనుంచి కొనుగోలు చేసుకున్న తమ పెద్దలు వారి కుటుంబ బాగ పరిష్కారంలో అమ్మ సావిత్రమ్మకు ఇచ్చారు. సావిత్రమ్మ కుమారుడుకు మహదేవ రాయలకు రిజిష్టరు డాక్యుమెంట్ మొత్తం పలు ఆస్తులన్నీ కుమారుని పేరుతో రాశారు. వీటన్నింటికి పట్టాలున్నాయి. అదే క్రమంలో జమీందారులు అనేక ప్రాంతాలను ప్రజలకు విక్రయించారనారు బోడెనాయునిపల్లి, పట్టణంలోని నాగప్పాలెం తదితర భూములన్నీ విక్రయించారని, వారి వీలునామాతో ఇతరులకు పట్టాలు న్నాయని తెలిపారు. 1956లో కూడా శంకర్‌రాయల్‌పేరుతో అడంగల్ ఉందని, సర్వేసెటిల్ మెంట్ ద్వారా రఫ్ పట్టాను కూడా ఇచ్చారు. 1958లో రఫ్ పట్టాఇచ్చిన తరువాత ఆభూమిపై హక్కు పొందుతూ పన్నులు చెల్లిస్తూ, మరోసారి..దండోరా ద్వారా బహిరంగ ప్రకటన వేసిన తరువాత కూడా ఎటువంటి రఫ్ పట్టా అబ్జెక్సన్ లేకపోవడంతో తమ పెద్దలకు రైతు పట్టాఇచ్చారన్నారు.



నల్లబాల భూముల విషయంపై విలేకరులకు వివరిస్తున్న పిఎంకే ఉడా మాజీ ఛైర్మన్ వెంకటరెడ్డి కుటుంబీకులు

1957లో ఈభూమిని నల్లబాల వెంకటసామి, మత్తేటి రెడ్డెప్పరెడ్డిలు రిజిష్టరు పత్రం ద్వారా రాజాశంకర్‌రాయల్ వద్ద కొన్నారన్నారు. 1957లో రిజిష్టర్ పత్రం ద్వారా కొనుగోలు చేసుకున్నారని వివరించారు. తరువాత తమ భూములను కొంత విక్రయించామన్నారు. 1971లోనూ మరికొంత భూమి అమ్మామని తెలిపారు.

## రూరల్ డిఎస్పీని ఢీ కొట్టిన వాహనం

### గాయాలతో చికిత్స పొందుతున్న అధికారి

**వెంకటాచలం(నెల్లూరు) ఆగస్టు 24 ప్రభాతవార్త** జిల్లా ఎస్పీ ఆదేశాలతో అక్రమంగా మత్తు పదార్థాలు రవాణా జరుగుతుందని సమాచారం రావడంతో రూరల్ డిఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస్‌రావు తెల్లవారు జామున వెంకటాచలం టోల్‌ప్లాజా వద్దకు పోలీసు సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేపట్టారు. మత్తు పదార్థాలు రవాణా చేస్తున్న వాహనం ఆపినట్టే ఆపి, ఒక్క సారిగా డిఎస్పీ మీదకు వాహనం దూసుకెళ్లింది. దీంతో డిఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస్‌రావు గాయాలు అయినాయి. వాహనం అపకుండా వేగంగా పొదలకూరు వైపు వెళ్లింది. పోలీసులు వాహనంను పట్టుకునేందుకు పొదలకూరు, సంగం, ఆత్మకూరు, పోలీసు స్టేషన్‌లకు సమాచారం ఇచ్చారు. దీంతో ఆత్మకూరు సమీపంలోనని మర్రిపాడు మండలం, కోనసముద్రం వద్ద వాహనాన్ని చేజ్ చేసిన ఆత్మకూరు సిఐ గంగాధర్ వాహనం అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. దీంతో సిఐ గంగాదర్‌కు స్వల్ప గాయాలు అయినా విచారిస్తున్నారు.

## వెన్నపూస రవీందర్‌రెడ్డికి వైఎస్సార్సీ తరపున రాష్ట్రస్థాయి పదవి

**అనంతపురం, ఆగస్టు 24 ప్రభాతవార్త బ్యూరో** వైఎస్ఆర్‌సిపి పంచాయితీరాజ్ విభాగం రాష్ట్రట అధ్యక్షులుగా అనంతపురం మాజీ జడ్పి ఫ్లోర్ లీడర్ వెన్నపూస రవీంద్రారెడ్డిని నియమించారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నియమించారు. ప్రజా సమస్యలపై స్పందించే గుణం, పార్టీ తరుపున పోరాడేతత్వం ఉన్న రవీందర్‌రెడ్డికి ఈ పదవి అప్పగించడం విశేషం. గతంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ తరపున రాప్తాడు జడ్పిటిసిగా గెలుపొందిన ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్‌గా పని చేశారు. అప్పట్లో కాంగ్రెస్ తరపున జిల్లా పరిషత్‌లో వివిధ సమస్యలపై గట్టిగా మాట్లాడి పార్టీ తరుపున మంచి పేరు తెచ్చుకున్నారు. మాజీ ఎ మ్మెల్సీ, మాజీ రాష్ట్ర ఎన్జీవో నేత వెన్నపూస గోపాల్‌రెడ్డి కుమారుడైన రవీంద్రారెడ్డి తనదైన శైలిలో పార్టీ కోసం కష్టపడ్డాడు. రాయలసీమ పశ్చిమ పట్టభద్రుల స్థానానికి వైసీపీ తరపున రవీంద్రరెడ్డి పోటీ చేసి టిడిపి అభ్యర్థి చేతిలో గతంలో ఓడిపోయిన విషయం తెలిసిందే. తాజాగా టిడిపి, జనసేన,

బిజెపి కూటమి ప్రభుత్వం ప్రస్తుతం అధికారంలో ఉన్న నేపథ్యంలో పలు నియామకాలను పార్టీ తరపున వైసీపీ చేపట్టడం అందులో భాగంగా వెన్నపూస రవీంద్రారెడ్డికి వైసీపీ పంచాయితీ రాజ్ రాష్ట్ర విభాగం అధ్యక్షునిగా నియమించారు. ఈ నియామకం పట్ల వెన్నపూస రవీంద్రారెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేస్తూ మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. పంచాయితీ రాజ్ విభాగపు పటిష్టత కోసం, పార్టీ అభివృద్ధి కొరకు వైఎస్ఆర్‌సిపి పార్టీ ప్రజా ప్రతినిధులను, నాయకులను, కార్యకర్తలను కలుపు కుంటూ అహర్నిశలు కృషి చేస్తామన్నారు. నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తానని ఆయన వెల్లడించారు.



వెన్నపూస రవీందర్‌రెడ్డి

# తిరుమల సమాచారం

## శాశ్వత క్యూలైన్లతోనే ఎస్ఎస్‌డి టోకెన్లు జారీ

**- అలిపిరిలో దివ్యదర్శనం టోకెన్లు పునఃప్రారంభం - టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి**



**తిరుమల,ఆగస్ట్ 24ప్రభాత వార్తప్రతినిధి:** శ్రీవేంక టేశ్వర స్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న సామాన్య భక్తులకు మరింత సులభంగా టైమ్‌స్లాట్ సర్వదర్శనం (ఎస్ఎస్‌డి)టోకెన్లు జారీప్రక్రియ సులభతరం చేయనున్నట్లు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి తెలిపారు. ఇందుకు టోకెన్లు జారీప్రాంతంలో శాశ్వత క్యూలైన్లు, ఇతర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అలిపిరి మెట్లమార్గంలో దివ్యదర్శనం టోకెన్లు జారీనీ పున:ప్రారంభించేందుకు సాధ్యాసాధ్యాలను ఆయన పరిశీలించారు. శనివారం మధ్యాహ్నం టిటిడి ఇఒ జె.శ్యామలరావు, సివిఎస్ఒ శ్రీధర్, జెఇఒ వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్‌తో కలసి ఆయన తిరుపతిలో టైమ్‌స్లాట్ సర్వదర్శనం టోకెన్లు జారీ కౌంటర్లను టిటిడి జలప్రసాదాన్ని, లగేజీ కౌంటర్లను తనిఖీ చేశారు. కమాండ్ మాస్టర్ కంట్రోల్ రూమ్, ఎస్వీబిసి పాతపరిపాలన భవనాన్ని పరిశీలించారు.

## ప్రజాభివృద్ధికి అందరం పనిచేద్దాం


**-గ్రామసభల ద్వారా గ్రామాలు అభివృద్ధి - సిబిఐ మాజీ అధికారి జెడి లక్ష్మీనారాయణ**



**తిరుమల,ఆగస్ట్ 24ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజాభివృద్ధికి రాజకీయాలకతీతంగా అందరూ కలసి పనిచేద్దామని సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ తెలిపారు. గ్రామాలన్నీ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు,గ్రామ సభలద్వారా గ్రామాలు పూర్తిఅభివృద్ధి చెందుతాయని అన్నారు. చాలాకాలం తరువాత తిరుమలకు చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్‌లో ఆయన ఆలయంలోనికి చేరుకుని స్వామివారి ఆశీస్సులందుకున్నారు. ఆలయ అదికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఎక్కువసమయం నిరీక్షణ లేకుండా కంపార్టుమెంట్లలోని భక్తులకు దర్శనం

**- ఆలస్యం లేకుండా భక్తులను వదలాలి - అనధికార పార్కింగ్‌పై ఆగ్రహం**




**తిరుమల,ఆగస్ట్ 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వచ్చిన భక్తులు సాఫీగా స్వామివారిని వీలైనంత తక్కువసమయంలో దర్శనం చేసుకునేలా చూడాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆదేశించారు. వైకుంఠం కంపార్టుమెంట్లలోంచి భక్తులను దర్శనానికి ఆలస్యం లేకుండా వదలాలన్నారు. వైకుంఠమ్ కంపార్టుమెంట్లనుండి భక్తులను దర్శనానికి పంపిన వెంటనే పారిశుధ్యచర్యలు చేపట్టాలని ఆదేశించారు. కృష్ణతేజ కూడలి వద్ద భక్తులు క్యూలైన్లలోనికి ప్రవేశించే మార్గాల వద్ద కొందరు ప్రైవేట్ ట్యాక్సీ, జీపు డ్రైవర్లు అడ్డంగా పార్కింగ్ చేయడాన్ని చౌదరి గమనించారు. దీనిపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తూ అనధికారిక పార్కింగ్ నివారించేందుకు స్థానిక పోలీసులతో చర్చలు జరిపి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శనివారం వేకువజామున 4గంటలనుండి ఉదయం 6గంటల వరకు వైకుంఠమ్ కంపార్టుమెంట్లు, వెలుపల క్యూలైన్లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. భక్తులకు పాలు, అల్పాహారం, అన్నప్రసాదాలు పంపిణీని గమనించారు. ఈ తనిఖీల్లో వైకుంఠమ్ ఎఇఒ గంగాధరం, మునిరత్నం, విఎస్ఒ అల్లంసురేంద్ర ఉన్నారు.

## భక్తులకు అసౌకర్యం కలగకుండా తాగునీటికి చర్యలు

**- అదనంగా 11లక్షల గ్యాలన్లు నీరు సరఫరా - టిటిడి ఇఒ శ్యామలరావు**



**తిరుమల,ఆగస్ట్ 24ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తులకు తాగునీటి అసౌకర్యం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి ఇఒ జె. శ్యామల రావు తెలిపారు. రోజువారీగా తిరుపతి నగరపాలకసంస్థ నుండి 11లక్షల గ్యాలన్లనీరు తిరుమలకు సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తిరుమ లలో ప్రస్తుతం జలాశయాల్లో ఉన్న నీరు డిసెంబర్ ఆఖరువరకు వస్తుందని, ఎలాంటి ఇబ్బందులు లేదన్నారు. కైలాసగిరి రిజర్వా యర్ నుండి మరో 10ఎంఎల్‌డి తిరుపతికి సరఫరా కానుందన్నారు. తిరుపతికి నీటి సరఫరాను పెంచడానికి అదనపు పైప్‌లైన్ వేయడానికి టిటిడి 40కోట్లు రూపాయలు మంజూరు చేసిందన్నారు. తిరుపతి నగరపాలక సంస్థకు టిటిడి మొదటి విడతగా 5.62కోట్ల రూపాయలు విడుదల చేసిందన్నారు.

# విద్యుత్ సంస్థల్లో కోర్టుతీర్పుల ప్రకారం ప్రమోషన్లివ్వాలి

## విద్యుత్ బిసి, ఒసి ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్

**విజయవాడ, ఆగస్టు 24, ప్రభాత'వార్త' :** ప్రమోషన్లలో రిజర్వేషన్లలో జరుగుతున్న అనేక తప్పిదాలను సరిచేస్తూ సుప్రీంకోర్టు, ఏపి, తెలంగాణ హైకోర్టులు ఇచ్చిన తీర్పుల మేరకు ప్రమోషన్లను ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ బిసి, మరియు ఓసి ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. ప్రమోషన్లలో రిజర్వేషన్లలో జరుగుతున్న అనేక తప్పిదాలను సరిచేస్తూ గతంలో నాగరాజ్ మరియు జెర్నాల్‌సింగ్ కేసుల ద్వారా కొన్ని ప్రొసీజర్‌లు, పారామీటర్స్ ఫాలో అవ్వాలని తీర్పులిచ్చారని, అలాగే ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డబ్ల్యుపి 4414 ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రమోషన్లు ఇచ్చేప్పుడు కొన్ని పేరామీటర్స్ ఫాలో అవ్వాలని, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ద్వారా ప్రమోషన్స్ పొందిన రిజర్వ్‌డ్ ఉద్యోగికి ఇన్ అడ్డిక్వాసి వుంటే తప్ప తరువాత ప్రమోషన్‌ను కాన్సిక్యుషియల్‌గా సీనియార్టి ఇచ్చి ప్రమోషన్స్ ఇవ్వకుండా క్యాచ్ ఆఫ్‌రూల్ ఫాలో అవ్వాలని ఎం నాగరాజ్ కేసులో చెప్పిన విధంగా కొన్ని ప్రమాణాలను పాటిస్తూ మాత్రమే ప్రమోషన్లనివ్వాలని తీర్పు ఇచ్చారని ఈ తీర్పు ఆధారంగా తెలంగాణ సెక్రటేరియెట్‌లో రివ్యూ చేసి కొంతమంది సీనియార్టిని రివైస్ చేసి రిజర్వేషన్ కూడా ఇచ్చారు. ఈ అంశంపై రెండు రాష్ట్రాల్లో వున్న అనేక డిపార్ట్‌మెంట్లల్లో పనిచేస్తున్న బిసి, ఓసి ఉద్యోగులు కోర్టుల్లో కేసులు వేయగా రెండు తెలుగు రాష్ట్రాలవిద్యుత్ సంస్థలకు ప్రమోషన్లలో రిజర్వేషన్‌లను ఇచ్చేపుడు ఈ అంశాలన్ని పరిశీలించి 2011 నుండి రివ్యూ చేసి ప్రమోషన్లు ఇవ్వాలని తీర్పు ఇస్తే, ఆతీర్పును అమలు చేయని నేపథ్యంలో విద్యుత్ బిసి ఓసి ఉద్యోగుల సంక్షేమసంఘాలు రెండు రాష్ట్రాల్ల కంటెంప్ట్ ఫైల్ చేయగా తెలంగాణలో అన్ని రకాల ప్రమోషన్లు నిలిపివేసి రివ్యూ చేస్తున్నారని, కానీ ఏపిలోమాత్రం ఒక వర్గానికి కొమ్ముకాసి, మిగతా వర్గాలను దూరం చేసుకున్న గత ప్రభుత్వ ఆదేశాలతో కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ పాతపద్దతిలోనే ప్రమోషన్లు ఇస్తున్నారన్నారు.

కంటెంప్ట్ ఆఫ్‌కోర్టు ఉన్న నేపథ్యంలో ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విజయవాడలో జరిగిన విద్యుత్ ఉద్యోగుల బిసి, ఓసి ఉద్యోగుల సంఘం సమావేశంలో ఈ అంశాలపై పోరాడడానికి ఏర్పాటు చేసిన ఒక జాయింట్ యాక్షన్ కమిటీకి ఛైర్మన్‌గా పోలాకి శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీగా వి అనురాధ, తదితరులతో చేసే పోరాటానికి ఓసి, బిసి, మైనారిటీ ఉద్యోగులు మద్దతు తెలపాలని కోరారు.

## ఘనంగా వెంకయ్యస్వామి ఆరాధనా మహోత్సవలు

**పొన్నూరు, ఆగస్టు 24,ప్రభాతవార్త:** ఆకలిగొన్నవారికి అన్నం పెట్టాలయ్యా.ఆపదలోనున్న వారిని ఆదుకోవాలయ్యా...అని సూచించిన భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారి సూక్తులను అనుసరించి అనేక సేవలు చేస్తున్నట్లు శ్రీ షిరిడిసాయి, భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి మందిర పాలకవర్గం నిర్వాహకులు కొల్లిపర సాంబశివరావు, పబ్బిశెట్టి త్రినాథ్ గుప్త చెప్పారు. గొలగమూడి భగవాన్ వెంకయ్యస్వామి ఆరాధనా మహోత్సవాలను శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తొలుత స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, సహస్రనామార్చన, హారతి, నైవేద్యం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు ఎత్తున పాల్గొన్నారు. భక్తులందరికీ తీర్థప్రసాద వినియోగంతోపాటు అన్న ప్రసాద్ వితరణ కార్యక్రమం జరిగింది. భక్తులకు పాలకవర్గం సభ్యులు ఏర్పాట్లు చేశారు.



# గుంటూరు వార్త

## నగర శివారు ప్రాంత ప్రజలకు తాగునీరు అందాలి

### -కమీషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగరపాలక సంస్థ,ఆగస్టు 24,ప్రభాతవార్త :** నగర శివారు ప్రాంతాల ప్రజలకు కూడా తగిన తాగునీటి సరఫరా చేసేలా నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని గుంటూరు నగరపాలక సంస్థ కమీషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం కమీషనర్ స్వర్ణభారతి నగర్‌లోని పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరా, పారి శుధ్య పనులను పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడు తూ నగర శివారు ప్రాంతాల్లో తాగునీటి సరఫరా కి ప్రజల నుంచి పలు ఫిర్యాదులు అందుతున్నా యని,ఆయా ప్రాంతా లకు తాగునీటిని అందించేందుకు ఇంజనీరింగ్ అధికారులు ప్రతే ్యక కార్యాచరణ సిద్దం చేయాలని ఆదేశించారు. ప్రధాన పైప్‌లైన్లపై ఉన్న లీకులను వెంటనే మరమ్మత్తు చేసి పూర్తిస్థాయిలో సరఫరా జరిగేలా చూడాలన్నా రు. పారిశుద్య పనులు పరిశీలించి ప్రతి ఇంటి నుండి నిర్ధేశిత సమయంలో చెత్త సేకరణ జరగాలని,రోడ్లమీద కాల్వల్లో వ్యర్థాలు లేకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు.ప్రతి సచివాలయం పరిధిలో ఉన్న ఇళ్ళకు నూరుశాతం ఆస్తిపన్ను విధించాలని,ఎక్కడైనా ఇప్పటికీ ఆస్తి పన్ను విధించకుంటే వెంటనే చేపట్టాలన్నారు. పర్యటనలో కార్పొరేటర్ బి.స్మిత పద్మజ,డిఈఈ హనీఫ్,ఏఈ అనూష, శానిటరీ సూపర్‌వైజర్ సోమశేఖర్, ఇన్‌స్పెక్టర్ డేవిడ్,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్యామ్,సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



స్వర్ణభారతి నగర్‌లో కమీషనర్ శ్రీనివాసులు ఆకస్మిక తనిఖీ చేస్తున్న దృశ్యం

# వికటించిన ప్రయోగం విద్యార్థులకు అస్వస్థత

- స్పృహతప్పి పడిపోయిన 23 మంది విద్యార్థులు
- విద్యార్థుల అస్వస్థత పై సిఎంఓ అరా...
- పూర్తి నివేదిక అందించాలంటూ కలెక్టర్‌కు అదేశం
- విద్యార్థులను పరామర్శించిన జిల్లా జాయింట్ కలెక్టర్
- ప్రయోగాలకు వినియోగించిన వస్తువులు ఫోరెన్సిక్ ల్యాబ్‌కు తరలింపు

**బాపట్ల,ఆగస్టు24,ప్రభాతవార్త:** విద్యార్థులకు ప్రయోగాలపై అవగాహన కల్పించేందుకు చేసిన ప్రయోగం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన మండల పరిదిలోని సూర్యలంక ఎయిర్‌ఫోర్స్ కేంద్రియ విద్యాలయంలో శనివారం చోటు చేసుకుంది.ఈ సంఘటనలో 23 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు.ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా చర్చానీయాంసమైంది .విద్యార్థులు అస్వస్థత పై సిఎంఓ ఆరా తీసారు,దీనిపై పూర్తి నివేదిక ఇవ్వాలంటూ జిల్లాకలెక్టర్‌ను అదేశించారు.మండల పరిదిలో ని సూర్యలంక కేంద్రియ విద్యాలయంలో విద్యార్థులకు ప్రయోగాలపై అవగాహన కల్పించేందుకు ఉపాధ్యాయురాలు ప్రయోగశాలలోని తీసారు. విషయాన్ని గమనించిన ఉపాధ్యాయులు అప్రమత్తమై అ మిశ్రమాన్ని అక్కడి నుంచి తొలగించి విద్యార్థులను చికిత్స నిమిత్తం ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ అంబులెన్స్‌లో బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఏరియా వైద్యశాల సూపరిండెంట్ సిద్దార్ధ అధ్వర్యంలో ఐదుగురు వైద్యాధికారులతో కూడిన బృందం విద్యార్థులకు వైద్యపరిక్షలు అందించారు.రెండు గంటల తరువాత విద్యార్థుల పూర్తిగా కొలుకుని తిరిగి ఇంటికి వెళ్ళారు. వారిలో మాధుర్య అనే విద్యార్థిని జ్వరంతో బాధపడుతుండంతో ఏరియా వైద్యశాలలో అడ్మిట్ చేసి వైద్య పరీక్షలు అందిస్తున్నారు. మరోక విద్యార్థి షణ్ముక్‌కు ముక్కుల ద్వారా రక్తం రావడం,గుండె చికిత్స పొందుతున్నవిద్యార్థులను పరామర్శించారు. ప్రమాదానికి గలకారణాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రియ విద్యాలయంలో 23 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన









అస్వస్థతకు గురైన విద్యార్థులు,అస్వస్థతకుగురైన విద్యార్థులను పరామర్శిస్తున్న జిల్లాసంయుక్త కలెక్టర్ బి.సుబ్బారావు,విద్యారులను పరామర్శిస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి జె.వెంకటేశ్వర్లు

క్లోరోఫిల్ యాసిడ్,నిమ్మఉప్పును తీసుకువచ్చారు. ప్రయోగశాల అనంతరం వాటిని తరగతి గదిలోనే వదిలి వెళ్ళడం జరిగింది .అప్పటికే ప్రయోగాల కోసం 6వ తరగతికి చెందిన నవ్యశ్రీ ఇంటి నుంచి కాఫీఫౌడర్,శానిటైజర్,పంచదార,నిమ్మఉప్పును తీసుకువచ్చింది. ఉపాధ్యాయురాలు బయటకు వెళ్లిన సమయంలో యాసిడ్, నిమ్మఉప్పులో కలిపి ప్రయోగాలు చేయడానికి ప్రయత్నించారు. కలిపిన మిశ్రమాలను టిష్యూ పేపర్‌లో ముంచి పలువురు విద్యార్థుల ముక్కువద్ద పెట్టి వాసన చూపించింది.వాసన పీల్చిన విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ మిశ్రమంలో 10 నిమషాల తరువాత ట్యాక్సిన్ ఫ్యూమ్స్ అనే విషవాయువు తయారై ఆ వాసన తరగతి గది మొత్తం వ్యాపించింది. దీంతో వాసన పీల్చిన విద్యార్థులందరూ తుమ్ముతూ,దగ్గుతూ,ఊపిరి ఆడక బయటకు పరుగులు కొట్టుకోవడంలో తేడా ఉన్నట్లు గమనించి అ విద్యార్థిని మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు తరలించారు.

**ప్రయోగ వస్తువులను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు తరలింపు:** విద్యార్థులు ప్రయోగాల కోసం వినియోగించిన వస్తువులు,టిష్యూపేపర్‌ను ఏరియా వైద్యశాల సూపర్నిండెంట్ సిద్దార్ధ స్వాదీనం చేసుకుని సమగ్ర విచారణ నిమిత్తం ఆ వస్తువులను రూరల్ సిఐ గంగాధర్‌కు అందించారు. రూరల్ సిఐ ఉన్నతాధికారుల అదేశాల మేరకు వాటిని గుంటూరులోని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. కేంద్రియ విద్యాలయంలో 23 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం పై సీఎంవో పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌నుఅ దేశించారు. జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు జిల్లా సంయుక్త కలెక్టర్ బి.సుబ్బారావు ఏరియా వైద్యశాలకు చేరుకుని విషయాన్ని తెలుసుకున్న ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ కమాండర్ శ్రీనివాసవ్ ఏరియా వైద్యశాలకు చేరుకుని విద్యార్థులను పరామర్శించారు.

**అప్రమత్తుమైన విదాశాఖ అధికారులు:** కేంద్రియ విద్యాలయంలో విద్యార్థులకు ప్రయోగాల పట్ల అవగాహన కల్పించెందుకు చేసిన ప్రయోగంతో 23 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయాన్నితెలుసుకున్న జిల్లా విద్యాశాఖాధికారి జె.వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖాధికారులు ఎస్ నిరంజన్,ప్రసాద్‌బాబులు హుటాహుటిన విద్యాలయానికి చేరుకుని సంఘటన జరిగిన తీరును ఉపాధ్యాయులను,విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ఇబ్బందులు కల్గకపోవడంతో అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

## అంతర్జాతీయ పవర్ లిప్టింగ్ క్రీడాకారిణి సాధియా ఆల్మాస్‌కు మంత్రి నారా లోకేష్ ఆర్థికసాయం

**మంగళగిరి,ఆగస్టు 24,ప్రభాతవార్త :** రాష్ట్ర ఐటీ,విద్య,మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారిణికి రూ.3లక్షలు అందజేశారు.మాల్టా దేశంలో జరుగుతున్న అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు భారతదేశం నుండి మంగళగిరి నియోజకవర్గానికి చెందిన సాదియా ఆల్మాస్ పాల్గొననున్నారు.ఈ నేపథ్యంలో శనివారం మంత్రి నారా లోకేష్‌ను పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి సాదియా ఆల్మాస్ కలిశారు.చాంపియన్ షిప్‌లో పాల్గొనడానికి ఆర్థిక సాయం చేయాలని ఆల్మాస్ కోరారు.యూరప్ ఖండంలోని మాల్టాదేశంలో జరిగే అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనాలంటే రూ.3లక్షల వరకు ఖర్చవుతుందన్నారు.తమకు అంత ఆర్థిక స్థోమత లేదని ఆమె తెలిపారు.ఇందుకు మంత్రి లోకేష్ స్పందిస్తూ రాష్ట్రానికి,దేశానికి పేరు తెచ్చేలా కృషిచేయాలని, చాంపియన్ షిప్‌లో పాల్గొనడానికి అవసరమైన ఆర్థికసాయం అందిస్తామని ఆమెకు భరోసా ఇచ్చారు.వెంటనే ఫ్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో రూ.3లక్షలను స్థానిక నాయకుల ద్వారా ఆల్మాస్‌కు అందజేశారు.అడిగిన వెంటనే సోదరుడిలా ప్రోత్సహిస్తూ రూ.3లక్షల ఆర్థిక సాయం అందజేసిన మంత్రి లోకేష్‌కు సాదియా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం టిడిపి కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడారు.సాదియా చదువుతూనే పవర్ లిఫ్టింగ్‌లో ప్రపంచ స్థాయిలో రాణించడం గొప్ప విషయమన్నారు.మాల్టా దేశంలో ఈనెల 28వ తేది నుంచి సెప్టెంబర్ 8వ తేది వరకు జరిగే వరల్డ్ సబ్‌జూనియర్, జూనియర్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ పోటీల్లో సాదియా పాల్గొనడం మంగళగిరి ప్రజలకు గర్వ కారణమని అన్నారు.



సాదియ ఆరేళ్ళలోనే అద్భుత ప్రతిభ కనబరిచి దేశ చరిత్రలోనే తనదైన ముద్ర వేసిందన్నారు. నిరంతరం సాధన చేస్తూ అంతర్జాతీయ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.మాల్టా దేశంలో జరిగే వరల్డ్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో రాణించి దేశానికి,రాష్ట్రానికి, మంగళగిరికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.మంత్రి నారా లోకేష్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎన్నో రకాల కిట్స్ పంపిణీ చేశారన్నారు.నియోజకవర్గ ప్రజల కోసం 29సంక్షేమ కార్యక్రమాలను నారా లోకేష్ అమలు చేయడం గొప్ప విషయమన్నారు.

## జైన్ హైస్కూల్లో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

**గుంటూరు విద్య,ఆగస్టు 24,ప్రభాతవార్త :** జైన్ హైస్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.శనివారం ఉదయం జైన్ హైస్కూల్లో విద్యార్థులు కృష్ణుడి వేషధారణలో అలరించారు.ఈ సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి స్కూల్ డైరెక్టర్ డాక్టర్ మహ్మద్ మున్న మాట్లాడుతూ ప్రతి ఏడాది శ్రావణమాసంలో కృష్ణపక్షంలో వచ్చే అష్టమి తిధినాడు శ్రీకృష్ణాష్టమి వేడుకలను ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆనందోత్సహాల మధ్య నిర్వహిస్తారని చెప్పారు.హిందూ సంప్రదాయంలో కృష్ణుని ప్రత్యేకతే వేరని తల్లులకు బాలకృష్ణునిగా చిన్నవారికి చిలిపి కృష్ణునిగా స్త్రీలకు గోపికా వల్లభునిగా,పెద్దలకు గీతాకారునిగా ఇలా ప్రతిఒక్కరి మదిలో ఏదో ఒక రూపాన కొలువై ఉంటారన్నారు.అందుకే కృష్ణుని జన్మదినం అంటే,మన ఇంట్లో మనిషి పుట్టినరోజు అన్నంత ఘనంగా నిర్వహించుకుంటారని డాక్టర్ మున్ను తెలిపారు.ఈ సందర్భంగా తమ హైస్కూల్లో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారని ఆయన చెప్పారు.



## అందరికీ ఆరోగ్యం జల జీవన్ మిషన్ లక్ష్యం

కొల్లూరు, ఆగస్టు 24 (ప్రభాతవార్త : జల్‌జీవన్ మిషన్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రమైన కొల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత బాలికల విభాగ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ ఉషాకుమారి అధ్యక్షతన డయేరియాపై అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం ఉమా మాట్లాడుతూ పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కలిగి ఉండాలని తెలియజేశారు. అంగన్‌వాడీ టీచర్ మరియు ఆశా కార్యకర్త విద్యార్థులకు ఏడు విధాలైన హాండ్ వాష్ మార్గాలను ప్రాక్టికల్గా చేసి చూపించారు. మరియు విద్యార్థులతో చేయించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉమామహేశ్వరి




జిల్లా కో ఆర్డినేటర్ రంగారావు మాట్లాడుతూ నీరూ వృదా చెయ్యరాదని, సంరక్షించే బాధ్యత అందరిది అన్నారు. ప్రతిరోజు గోరువెచ్చని నీటిని తాగడం ద్వారా జీర్ణక్రియ బాగా పని చేస్తుందని తెలియజేశారు. సురక్షితమైన త్రాగునీరు, పౌష్టికాహారం, పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా డయేరియా వంటి సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడొచ్చన్నారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జ్యోతి మాట్లాడుతూ ఈ అతిసార వ్యాధి వచ్చినప్పుడు ఓఆర్ఎస్ ద్రావణమును తీసుకోవాలని డాక్టర్లను సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలని తెలియజేశారు. మాట్లాడుతూ నీటి పరీక్షలు గురించి విద్యార్థులకు వివరించారు. ప్రధానోపాధ్యాయురాలు ఉషాకుమారి మాట్లాడు తూ డయేరియా లాంటి సీజనల్ వ్యాధులు రాకుండా విద్యార్థులకు ఎప్పటికప్పుడు చైతన్యం చేస్తున్నామని తెలియజేశారు. అలాగే మానసిక వికాసానికి శారీరక వ్యయమాలు కూడ అవసరమని, యోగా, ధ్యానం కూడా చెయ్యాలి అని అన్నారు. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మండల సమన్వయకర్త, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య ఆరగ్యో, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జైల్ ఆకస్మిక తనిఖీ

**గురజాల, ఆగస్టు 24 ప్రభాతవార్త:** పట్టణంలోని సబ్‌జైల్‌ను శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఆర్ శరత్‌బాబు సూచనల మేరకు స్థానిక అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కెవివి సత్యనారాయణ ఆకస్మిక తనిఖీ చేశారు. వంటగది, బాత్‌రూంలు, స్టోర్‌రూమ్‌ను పరిశీలించారు. భోజనం, వైద్య సదుపాయాలపై ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. న్యాయవాదులు లేకపోతే ఉచిత న్యాయ సహాయం చేస్తామన్నారు. 18 సంవత్సరాలు నిండని నిందితుడు ఉంటే వారిని స్పెషల్ జువనైల్‌హోంకు తరలిస్తామన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతూ ప్లీబార్గెనింగ్‌పై వివరించారు. రాజీ పడదగిన కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం శ్రీనివాసరెడ్డి, ప్యానల్ లాయర్ షేక్ జానీబాషా తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్‌శాఖను ప్రజలకు మరింత చేరువ చేయడానికే పల్లెనిద్ర : ఎస్పీ తుషార్‌డూడి

**బాపట్ల,ఆగస్టు24,ప్రభాతవార్త:** జిల్లాలో పోలీస్‌శాఖను ప్రజలకు చేరువ చేయడానికే నూతనంగా పల్లె నిద్రకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తుషార్‌డూడి తెలిపారు. స్థానిక జిల్లా పోలీస్‌ప్రధాన కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ నేరాలను నియంత్రించడానికి సమర్ధవంతమైన విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. పల్లె నిద్ర అనేది పోలీస్ అధికారులు సిబ్బంది గ్రామాలోనే రాత్రి సమయంలో ఉండి ప్రజలకు నేరుగా మాట్లాడటానికి వారి సమస్యలను తెలుసుకోవడానికి సమకాలిన సమస్యలకు తక్షణ పరిష్కారాలు కనుగోనడానికి చెడు నడత కల్గిన వ్యక్తుల యొక్క సమాచారం తెలుసుకోవడానికి స్థానికంగా ఉన్న స్థల వివాదాలు ,వర్గ విబేదాలను తెలుసుకు నెందుకు పేకాట ,కోడి పందాలు,ఇతర అసాంఘీక కార్యక్రమాలను కట్టడి చేసేందుకు పల్లె నిద్రకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పోలీస్ అధికారులు వారి పరిదిలోని గ్రామాలు,వార్డులలో రాత్రి పూట బస చేసి అ గ్రామంలోని ప్రజలతో సమావేశమై ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాలు,సైబర్ నేరాల గురించి అప్రమత్తంగా ఉండాలనే విషయాలపై అవగాహన కల్పించడం జరుగుతుం దన్నారు. అదే విధంగా గ్రామాల్లో గంజాయి,ఇతర మత్తు పదార్థాల గురించిన సమాచారాన్ని ప్రజల వద్దనుంచి సేకరించి అ గ్రామంలో శాంతి భద్రతల పరంగా ఉన్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ పల్లె నిద్ర కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అ గ్రామాల్లో అసాంఘీ క కార్యకలాపాల గురించి ,చేడునడత కల్గిన వ్యక్తుల గురించి పోలీస్‌లకు సమాచారం అందించాలన్నారు.



## ప్రజ్ఞ విద్యాసంస్థల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

**గుంటూరు విద్య,ఆగస్టు 24,ప్రభాతవార్త :** స్థానిక నగరంపాలెం ప్రజ్ఞ విద్యాసంస్థల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు రాధాకృష్ణులు,గోపికల సినీ నృత్య గీతాలకు అనుగుణంగా వేషధారణలతో ఆడి పాడారు.తల్లిదండ్రులు తమ బిడ్డల్లో కృష్ణపరమాత్మని లీలా విలాసాలను దర్శించి పరవశులయ్యారు.ఈ సందర్భంగా విద్యాసంస్థ కార్యదర్శి, కరస్పాండెంట్ నాయుడు చక్రనాగ్ మాట్లాడుతూ దేశంలోని ప్రధాన మతాల గొప్పదనాన్ని తెలియజేసే పండుగల పరమార్థాన్ని తెలియజేసేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.కార్యక్రమంలో ఇస్కాన్ యూత్ లీడర్ ట్రైనర్ వరాహ కృష్ణదాస్,పాఠశాల ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్‌కి గురై యువకుడికి గాయాలు

**మాచర్ల, ఆగస్టు 24 ప్రభాతవార్త:** పట్టణంలోని రింగురోడ్డు వద్ద హైవేలో విద్యుత్ పనులు చేస్తున్న యువకుడు ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. కలకత్తాకు చెందిన ప్రకాష్‌దేవ్ అనే యువకుడు శనివారం రింగు రోడ్డు సమీపంలో విద్యుత్ స్తంభంపై ఎక్కి స్తంభానికి సిల్వర్ పెయింట్ వేస్తుండగా విద్యుత్ షాక్ తగిలింది. దీంతో 30 అడుగుల ఎత్తునుంచి కిందపడిపోయాడు. తలకు తీవ్ర గాయం కాకపోవడంతో శరీరం కాలిపోయి బొబ్బలు ఏర్పడ్డాయి. అతడ్ని మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం నరసరావుపేటకు తరలించారు. విద్యుత్ సరఫరా నిలిపివేయకుండా విద్యుత్ పనులు చేయించిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు చొరవచూపి న్యాయం చేయాలని కార్మికులు కోరుతున్నారు.



## సుమేధ హైస్కూల్లో ఘనంగా ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు

గుంటూరు విద్య,ఆగస్టు 24,ప్రభాతవార్త : స్థానిక ఎన్జీజీవో కాలనీలోని సుమేధ హైస్కూల్లో ముందస్తుగా శ్రీకృష్ణభగవానుని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ సృష్టి,స్థితికారుడైన శ్రీకృష్ణ జన్మదినాన్ని శ్రీకృష్ణాష్టమి లేదా గోకులాష్టమిగా జరుపుకుంటామన్నారు.బియ్యపు పిండితో చిన్న చిన్న పాదముద్రలు వేసి బాలగోపాలుణ్ణి ఆహ్వానిస్తూ, మామిడి తోరణాలు, పూలమాలలు తులసిమాల ధూప దీప నైవేధ్యాలతో భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణుని గోపికల వేషధారణలతో ప్రాంగణమంతా మరో గోకులంలా నయనానందం కలుగచేసింది. చివరిగా ఉట్టికొట్టడం,కార్యక్రమంలో శ్రీకృష్ణునికి ఇష్టమైన అటుకులు,కొబ్బరి తురుము,బెల్లంతో తయారుచేసిన ప్రసాదం అందరికి పంచారు.



## సమాజంలో స్త్రీ స్థితి గతులపై నాటక ప్రదర్శన

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు 24,ప్రభాతవార్త :** వర్సిటీలోని ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం స్కూల్ ఆఫ్ పెర్ఫార్మింగ్ అండ్ ఫైన్ ఆర్ట్స్‌లో థియేటర్ ఆర్ట్స్ విద్యార్థి కళాకారుల చేత ప్రముఖ సినీ రంగస్థలం రచయిత డాక్టర్ తనికెళ్ళ భరణి ఆధునిక వీధి నాటక గోగ్రహణం ఈరోజు ప్రదర్శించడం జరిగింది.సమాజంలో స్త్రీ ఎదుర్కొంటున్న స్థితిగతులను,సమస్యలను తెలియజేసే "గో గ్రహణం" వీధి నాటికను కళ్ళకు కట్టినట్లుగా చూపించారు.ఈ ప్రదర్శనని విశ్వ విద్యాలయ ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సింహాచలం తిలకించి శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రదర్శనలు ప్రదర్శించి తోటి విద్యార్థుల్లో వారి నడవడికలోనూ, ఆలోచనల్లోనూ మార్పు వచ్చేటట్టుగా ఉండాలని సూచించారు.వీధి నాటికను దర్శకత్వం వహించి నిర్వహించిన శాఖాధిపతి డాక్టర్ ఎల్వి నాగభూషణరావు మాట్లాడుతూ యువతి, యువకులు ఈ థియేటర్స్ డిపార్ట్‌మెంట్‌లో ఆడ్మిషన్ తీసుకొని రెండేళ్ళ ఎంపిఏ శిక్షణ వారి జీవితాన్ని ఉన్నత శిఖరాలవైపు నడుపుకోవాలని సూచించారు.కార్యక్రమంలో విద్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## యూనివర్సిటీ ఉద్యోగులకు పదోన్నతులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు 24,ప్రభాతవార్త :** వర్సిటీలో శనివారం పలువురికి పదోన్నతులు లభించాయి.ఈ మేరకు ఇన్‌చార్జ్ ఉపకులపతి ఆచార్య కె.గంగాధరరావు,ఇన్‌చార్జ్ రెక్టార్ ఆచార్య కె.రత్నషీలామణి,ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం లు పదోన్నతులు పొందిన వారికి ఉత్తర్వులను అందజేశారు. పదోన్నతులు పొందిన వారిలో డిప్యూటీ రిజిస్ట్రార్,అసిస్టెంట్ రిజిస్ట్రార్, సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్ హోదాల్లో 29మంది ఉత్తర్వులను అందుకున్నారు. ఈ సందర్భంగా పదోన్నతులు పొందిన ఉద్యోగులు ఉపకులపతి,రెక్టార్,రిజిస్ట్రార్‌లకు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో వికాస ప్రధాన కార్యదర్శి కావూరిశ్రీనివాసరావు,జాయింట్ రిజిస్ట్రార్ సత్యవతి,ఎస్సీ యూనియన్ నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

## ఆచార్య నాగార్జున వర్సిటీలో అరబిక్ భాషపై సర్టిఫికేట్ కోర్సు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు 24,ప్రభాతవార్త :** వర్సిటీలోని అంతర్జాతీయ విద్యార్థుల విభాగం ఆధ్వర్యంలో "సర్టిఫికేట్ కోర్సు ఇన్ అరబిక్ లాంగ్వేజ్" అనే మూడు నెలల వ్యవధి కలిగిన కోర్సును ప్రారంభిస్తున్నట్లు ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ సెల్ డైరెక్టర్ ఆచార్య పి.పద్మావతి తెలిపారు.ఈ కోర్సు తరగతులను గుంటూరులోని అభ్యుదయ మహిళా కళాశాల ప్రాంగణంలో ప్రతిరోజు సాయంత్రం రెండు గంటలపాటు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కోర్సుతో గల్ఫ్ దేశాల్లో,కార్పొరేట్ కంపెనీల్లో అపార ఉద్యోగావకాశాలు ఉంటాయని విశ్వవిద్యాలయ ఇన్‌చార్జ్ ఉపకులపతి ఆచార్య గంగాధరరావు తెలియజేశారు.గుంటూరు పరిసర ప్రాంతాలవారికి అందుబాటులో ఉండేలా ఈ తరగతులను అభ్యుదయ మహిళా కళాశాల్లో నిర్వహిస్తున్నట్లు వివరించారు.ఈకోర్సుకు 8వ తరగతి చదివిన ప్రతి ఒక్కరూ అర్హులేనని,ఈ కోర్సుకు మూడు నెలలకు మొత్తం రూ.2,000లు రుసుము చెల్లించాలని విశ్వవిద్యాలయ ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం తెలిపారు.గల్ఫ్ దేశాల్లో ఉద్యోగాలు చేయాలనుకునేవారు,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని విశ్వవిద్యాలయ ఇన్‌చార్జ్ రెక్టార్ ఆచార్య రత్న శీలామణి తెలిపారు.ఈకోర్సును హైదరాబాద్ ఇఫ్లూ విశ్వవిద్యాలయంలో పిహెచ్‌డి చేసి నిష్ణాతులైన డాక్టర్ షేక్ మహ్మద్ ఇషాక్ ఆధ్వర్యంలో తరగతులు జరుగుతాయని పేర్కొన్నారు.ఆసక్తిగల అభ్యర్థులు అభ్యుదయ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ రోహిణిదేవి ని నేరుగా కలసి ప్రవేశాలు పొందవచ్చని పేర్కొన్నారు.మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్లు 0863-2231359, 9848139454లను సంప్రదించాలని ఆచార్య పద్మావతి సూచించారు.

## 500 మందికి అన్నదానం

**కారంపూడి, ఆగస్టు 24 ప్రభాతవార్త:** పట్టణంలోని గాంధీబొమ్మ సెంటర్లోని ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం వద్ద 500 మందికి శనివారం అన్నదానం చేపట్టారు. వెచ్చా రామయ్య గుప్తా ధర్మపత్ని రామలక్ష్మమ్మ కుమారుడు వెచ్చా వాసు ధర్మపత్ని కుమారులు సరస్వతి కుమారులు కాశీ విశ్వేశ్వరరావు శ్రీమతి హరిత, రాము శ్రీమతి ప్రణీత, నాగసూరి రాజ్యలక్ష్మిలు అన్నదానానికి సహకరించినట్లు అన్నప్రసాద కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో జిల్లా వాసవి క్లబ్ వైస్ గవర్నర్ భవిరిశెట్టి రామారావు, సత్యసాయి కమిటీ కన్వీనరు తుమ్మెపల్లి నాగేశ్వరరావు, ఆతుకూరి కృష్ణారావు, పొట్టుమూర్తి నాగబాబు, సూరే ఈశ్వర్, కొత్త నరసింహారావు, వాసవి సేవాదళ్ మహిళా విభాగం అధ్యక్షురాలు గుండా నాగమల్లేశ్వరి, ప్రధాన కార్యదర్శి చిన్ని లక్ష్మి, కన్వీనరు భవిరిశెట్టి సీతామహాలక్ష్మి, సూరే నాగజ్యోతి, మద్దు వర్ధని, గుండా ప్రసన్న, దేవిశెట్టి ఉమా, గజవల్లి లక్ష్మి, ఆతుకూరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేట పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత : ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, ఆగస్టు 24 ప్రభాతవార్త: జిల్లా కేంద్రంగా ఉన్న నరసరావుపేటను పరిశుభ్రంగా ఉంచడం ప్రజలకు మంచి ఆరోగ్యాన్ని అందించే విధంగా పరిసరాలను శుభ్రం చేయడం తెలుగుదేశం ప్రభుత్వం బాధ్యతగా తీసుకుంటుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహిస్తున్న శానిటేషన్‌ను స్వయంగా ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానికులతో మాట్లాడారు. అదే విధంగా పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడి ఎక్కడా పారిశుద్ధ్య లోపం కనిపించకుండా చూసే బాధ్యత వారికి ఉందని తెలిపారు. అర్ధరాత్రి, తెల్లవారుజామున పారిశుద్ధ్య నిర్వహణపై వ్యక్తిగతంగా తన పర్యవేక్షణ ఉంటుందన్నారు. ప్రస్తుత సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న నేపథ్యంలో శానిటేషన్ పనుల్లో నిర్లక్ష్యాన్ని సహించబోమన్నారు. అధికారులు నిత్యం పర్యవేక్షణ నిర్వహించాలన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటామన్నారు. ఇదే సమయంలో పారిశుద్ధ్య పనుల్లో వారు తమ బాధ్యతగా భావించి విధులు నిర్వహించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సూచించారు.


పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు

# కూటమి ప్రభుత్వంలోనే క్రీడారంగాలకు ప్రోత్సాహం: ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట,ఆగస్టు24,ప్రభాతవార్త: ఐదేళ్ల వైకాపా పాలనలో క్రీడలకు ఎలాంటి ప్రాధాన్యం దక్కిందో చెప్పడానికి మాజీమంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. ఎన్నికలకు కొద్దిరోజుల ముందు హడావుడిగా రూ 150 కోట్లతో నిర్వహించిన పోటీలలో రూ 100 కోట్లు కొల్లగొట్టారంటే వాళ్ల నిజరూపాలు ఏమిటో అర్థం చేసుకోవచ్చునని అన్నారు. ఇక మొత్తం ఐదేళ్ల అక్రమాల లెక్క తీస్తే ఏ స్థాయిలో ఉంటుందో కూడా ఊహించలేమని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. శనివారం పట్టణంలోని సిఆర్ క్లబ్ ఆవరణలో శ్రీ గిరిరాజు కృష్ణమూర్తి మెమోరియల్ ఆంధ్ర స్టేట్ సెకండ్ ర్యాంకింగ్ క్యారమ్స్ టోర్నమెంట్‌ను ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యారమ్స్ పట్ల ఆసక్తి కలిగిన వారంతా ఈ టోర్నమెంట సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. క్రీడారంగం ప్రోత్సాహం ద్వారా బ్రాండ్ ఏపికి రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనగా ప్రత్తిపాటి తెలిపారు. ఐదేళ్ల వైకాపా పాలనలో దీనికి పూర్తి విరుద్ధమైన రీతిలో ప్రతిభావంతులైన క్రీడాకారులను వేదించి, అవమానించి ఆటలనుండి తప్పుకునేలా పక్క రాష్ట్రాలకు తరలిపోయేలా చేశారని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. జట్టులో స్థానాలు, స్పోర్ట్స్ సర్టిఫికెట్లు, స్పోర్ట్స్ కోటాలో అవకాశాలను కూడా అమ్ముకున్నారన్నారు. ఇప్పుడు ఆటలకు తిరిగి ప్రాధాన్యంతో పాటు జరిగిన అక్రమాలపై నిగ్గుతేల్చే పనిలోనే తమ ప్రభుత్వం ఉందని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సిఆర్ క్లబ్‌లో క్యారమ్స్ టోర్నమెంట్ ప్రారంభించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

# శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీ

**వినుకొండ, ఆగస్టు24, ప్రభాతవార్త:** పేదలకు సేవ చేయాలన్న భావనతో శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ స్థాపించి గత 25ఏళ్ళుగా వినుకొండ



నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు సతీమణి, శివశక్తి ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించు కున్న వారికి స్థానిక గంగినేని కళ్యాణ మండపం నందు ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లీలావతి మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అంధత్వరహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో ప్రతి మండలం, ప్రతి గ్రామంలో శివశక్తి ఫౌండేషన్ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. శిబిరా లకు హాజరైన వృద్ధులకు, ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు



నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడం కంటి ఆపరేషన్లు చేయాల్సి ఉంటే గుంటూరు శంకర కంటి వైద్యశాల లో ఫౌండేషన్ తరుపున ఉచితంగా ఆపరేషన్లు చేయించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు ఫౌండేషన్ ద్వారా 40 వేల మందికి కంటి శుక్లాల ఆపరేషన్లు చేయించామని, లక్షల మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేశామని చెప్పారు. కార్యక్రమంలో శంకర్ కంటి వైద్యులు డాక్టర్ రుతుజ, దీక్ష గుప్తా, బిపిన్ రాహుల్, రితిక, ఫౌండేషన్ మేనేజర్ రమణారావు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# సి.సి.రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే కన్నా శంఖుస్థాపన

**సత్తెనపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త :** సి.సి.రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ శనివారం శంఖుస్థాపన చేశారు. కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. సి.సి.డ్రైన్స్ నిర్మించినటువంటి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు మన్నెం శివనాగమల్లేశ్వరరావు, గ్రామ, మండల నాయకులు పాల్గొన్నారు.


సి.సి.రోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

# అథ్లెటిక్స్‌లో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

**నకరికల్లు, ఆగస్టు 24 ప్రభాతవార్త :** ఉమ్మడి గుంటూరు జిల్లా అథ్లెటిక్స్ పోటీలలో కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభను చూపారు. వివరాలను శనివారం అథ్లెటిక్స్ అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ నెల 23న ఆచార్య నాగార్జున యూనివర్శిటీ క్రీడా ప్రాంగణంలో అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం జరిగింద న్నారు. అండర్-20 బాలుర విభాగంలో 80 మీటర్ల పరుగుపందానికి సంబంధించి కృష్ణవేణి డిగ్రీ విద్యార్థి జి.ధర్మతేజ అత్యుత్తమ ప్రతిభను చూపారు. ధర్మతేజాకు బంగారు పతకం లభించింది. అదే విధంగా పది కిలో మీటర్ల పరుగుపందెంలో పి.శివకృష్ణ సిల్వర్ మెడల్ సాధించారని తెలిపారు. సెప్టెంబర్ 14,15 తేదీలలో ఏఎన్‌యూ క్రీడా ప్రాంగణంలో నిర్వహించే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో వారు పాల్గొంటారని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలియ జేశారు. కళాశాల పీడి ఈదర ఆదిబాబు, అధ్యాపకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

# నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ

**పెదకూరపాడు, ఆగస్టు 24 ప్రభాతవార్త :** నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీని శనివారం నిర్వహించారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సతీమణి లావణ్య కార్యక్రమంలో పాల్గొని పేదలకు నిత్యావసర సరుకులను అందజేశారు. బుచ్చిపాలెం గ్రామానికి చెందిన పరుచూరి నాని మాట్లాడుతూ నిత్యావసర సరుకులను అందజేశారు. మండల టిడిపి అధ్యక్షులు ఆర్తిమళ్ళ రమేష్, జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి ముంతాజ్,


పేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్న దృశ్యం

తెలుగు మహిళా నాయకులు నాదెండ్ల కల్పన, గంగినేని లీలావతి, కావూరి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# బొల్లాపల్లి ఎస్ఐను మర్యాదపూర్వకంగా కలిసిన తెదేపా నేతలు

బొల్లావల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త: బొల్లాపల్లి మండల పోలీస్‌స్టేషన్ నూతన ఎస్ఐ ఏ.బాలకృష్ణను మండలంలోని గండిగనుముల గ్రామం ఎస్‌టి సెల్ తెదేపా నాయకులు వి. శ్రీను నాయక్, వి కోట నాయక్, వి. మంత్రునాయక్, వి. బాలు నాయక్, గోపినాయక్ తదితరులు



మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. మండలంలో శాంతిభద్రతల సమస్య రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# గీతాంజలి స్కూల్‌లో వేడుకలు

**వినుకొండ, ఆగస్టు24, ప్రభాతవార్త:** స్థానిక కొత్తపేటలోని గీతాంజలి స్కూల్ నందు మథర్-చైల్డ్ డ్రెస్ కోడ్ ఆక్టివిటి కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ టి. కృష్ణవేణి మాట్లాడుతూ పిల్లలను స్కూల్ పంపడమే తల్లుల బాధ్యత కాదని పాఠశాల



కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తద్వారా పిల్లలతోపాటు తల్లిదండ్రులకు మరింత బాధ్యత ఉంటుందని ఏర్పడు తుందని చెప్పారు. కార్యక్రమంలో డైరెక్టర్ శేషగిరి రావు, కరస్పాండెంట్ కిషోర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వైభవంగా ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**మాచర్ల, ఆగస్టు 24 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని పలు స్కూళ్లలో శనివారం ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషదారణలో అలరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్



హనుమంతురావు మాట్లాడుతూ పండుగలు సంప్రదాయాలు, ఐక్యతకు ప్రతీకగా ఉంటాయన్నారు. అనంతరం స్కూల్‌లో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజ మాన్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**నారాయణ స్కూల్‌లో..**

పట్టణంలోని నారాయణ స్కూల్‌లో శనివారం ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికలు వేషదారణలో అలరించారు. ప్రిన్సిపాల్ ఉల్లారెడ్డి ఆధ్వర్యాన ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం లక్ష్మణ్‌రెడ్డి, భద్రారెడ్డి, గౌసియా, హుస్సేన్, రిహానీ, ఇన్‌చార్జిలు ఆంజనేయులు, ఉదయలక్ష్మి, సునీత, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివకిరణ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు నూతన వస్త్రాలు అందజేత

**మాచర్ల, ఆగస్టు 24 ప్రభాతవార్త:** పట్టణంలోని రామాటాకీస్, శ్రీనివాస మహల్ నిర్వాహకుడు జానీ తన కుమారుడు జన్మదిన వేడుకలను శుక్రవారం రాత్రి పట్టణంలోని స్వామి వివేకానంద ఆశ్రమంలో జరిపారు. ఈ సందర్భంగా ఆశ్రమం పక్కన జీవిస్తున్న చెంచు చిన్నారులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి టీడీపీ నేత యెనుముల కేశవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామి




వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద స్ఫూర్తితో మెట్టు గోవిందరెడ్డి చిన్నారులకు బాలవికాస్ కేంద్రం ఏర్పాటు చేసి అన్నదానం నిర్వహించడం ఆనందదాయకమన్నారు. అలాగే వృద్ధులకు, అంధులకు ప్రతిరోజూ మూడు పూటలా నిత్య అన్నదానం చేయడం గోవిందరెడ్డి సేవాతత్పరతకు నిదర్శనమని కొనియాడారు. అనంతరం నాలుగు రోజుల క్రితం పట్టణంలోని ఆజాద్‌నగర్‌లో అగ్నికి ఆహుతి అయిన ఇంటికి సంబంధించిన బాధితులకు కారంపూడి మండలం చింతపల్లికి చెందిన అనురాధ తమ సంస్థ తరుపున రూ. 5 వేలను అందించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్వర్, రిటైర్డ్ హెచ్‌ఎం పాపిరెడ్డి, గండికోట ప్రసాద్, చంద్రయ్య మాష్టార్, అల్లం శౌరీలు, తాళ్లపల్లి సర్పంచ్ బ్రహ్మనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ హైస్కూల్లో ఉచిత కంటి వైద్య శిబిరం

నరసరావుపేట, ఆగస్టు 24 ప్రభాతవార్త : డాక్టర్ ఎం.వి.రెడ్డి ఐ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వివరాలను డాక్టర్ ఎల్.సృజన, డాక్టర్ ఎం.వివేకానందరెడ్డిలు తెలియ జేశారు. స్థానిక పెద్దచెరువు లోని ఇంటిగ్రేటెడ్ హైస్కూల్ నందు శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు, సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించారు. కంటి చూపుకు సంబంధించి జాగ్రత్తలను తెలియజేశారు. డాక్టర్ ఎం.వివేకానందరెడ్డి, డాక్టర్ సృజనలతో పాటు వైద్య సిబ్బంది కంటి వైద్య పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కంటికి సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఇందిరా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

# గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన అధికారులు



**రెంటచింతల, ఆగస్టు 24 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన రెంటచింతలలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను శుక్రవారం రాత్రి మండల స్పెషలాఫీసర్ సత్యనారాయణ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాలలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వసతుల కల్పన, మరుగుదొడ్లు, నీటి సౌకర్యం, సిబ్బంది పనితీరును ప్రిన్సిపాల్ ఎస్ మోహన్‌ను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసి ప్రిన్సిపాల్‌ను అభినందించారు.

# గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొందిలి శ్రీనివాససింగ్

**నరసరావుపేట టౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త :** కృష్ణా - గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పట్టణానికి చెందిన బొందిలి శ్రీనివాస సింగ్ పోటీ చేస్తున్నట్లు ఓ ప్రకటనలో శనివారం ఆయన తెలిపారు. 2025వ సంవత్సరంలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ బొందిలి సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా, ఏపి ఇంజనీర్స్ అసోసియేషన్ ఎల్‌టిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా, నరసరావుపేట బొందిలి సంఘం అధ్యక్షునిగా తాము సేవలందిస్తున్నామని తెలియజేశారు. ప్రతి కులం అసెంబ్లీలో తమ వాణిని వినిపించుకునే అవకాశం ఉండాలన్నారు. అత్యంత వెనుకబడిన కులంగా బొందిలి కులం కొనసాగుతుందన్నారు. అటువంటి సామాజిక వర్గం నుండి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు సహకారం అందించాలని బొందిలి శ్రీనివాససింగ్ విజ్ఞప్తి చేశారు.

# కోల్‌కత్తా జూనియర్ డాక్టర్ అత్యాచార ఘటనపై నిరసనలు

**నరసరావుపేట టౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త : ఏఎంరెడ్డి ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో...**

ఏఎంరెడ్డి స్మారక ఫార్మసీ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో కోల్‌కత్తా జూనియర్ డాక్టర్ అత్యాచార, హత్య ఘటనపై శనివారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి.భార్గవభూషణ్‌రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్యూటీ వైద్యురాలు అభయ పై జరిగిన దారుణ సంఘటన శోచనీయమన్నారు. మొత్తం భారతదేశం ఉలిక్కి పడే విధంగా మహిళా ప్రపంచం దిగ్భ్రాంతికి గురయ్యే విధంగా ఈ సంఘటన జరిగిందన్నారు. ప్రతి మహిళ, పౌరుడు ఇటువంటి ఘటనలను ఖండించి మహిళలకు, ముఖ్యంగా వైద్యులకు రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ లక్ష్మిసురేఖ, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

**ఉద్యోగ సంఘాలు, జేఏసి నాయకుల ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ....**

మహిళల భద్రతకు కఠినచట్టాలు చేయాలని ఉద్యోగ, జేఏసి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కోల్‌కత్తా వైద్యురాలి అత్యాచారం, మృతికి నిరసనగా క్యాండిల్ ర్యాలీని శనివారం రాత్రి నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు చంద్రవల్లి శ్రీను నాయక్, రాముడు, ఎస్.కె.జిలానీమాలిక్, వివిధ బ్యాంక్‌ల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో స్త్రీల భద్రతపై ఇప్పటికైనా రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. మహిళల పట్ల చిన్నచూపు చూసే సంస్కృతి పోవాలని కోరారు. అదే విధంగా వైద్యురాలి మృతికి కారణమైనవారికి కఠినశిక్ష విధించాలని డిమాండ్ చేశారు.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొని ముగ్గురికి గాయాలు

**రెంటచింతల, ఆగస్టు 23 ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటన మండల కేంద్రమైన రెంటచింతలలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద శుక్రవారం రాత్రి జరిగింది. సేకరించిన వివరాలిలా ఉన్నాయి.. రెంటచింతలకు చెందిన ఆలేటి సంసోన్, వాడపల్లి మరియదాసులు వెల్డింగ్ పనులను పశర్లపాడు గ్రామంలో ముగించుకొని ఇంటికి వస్తున్నారు. అదే సమయంలో కంభంపాడు గ్రామానికి చెందిన




శ్రీనివాసరావు అతివేగంతో ఎదురుగా వస్తున్న వాహనాన్ని బలంగా ఢీకొట్టాడు. ఈ సంఘటనలో ముగ్గురికి చేతులు, కాళ్లకు బలమైన గాయాలయ్యాయి. ఆటోలో గురజాల ఆసుపత్రికి తరలించారు.

# సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి:ఎస్ఐ

**రెంటచింతల, ఆగస్టు 24 ప్రభాతవార్త:** ప్రజలు సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఈజీ మనీకి నేడు ప్రజలు అలవాటు పడిపోయి సైబర్ నేరగాళ్ల చేతుల్లో మోసపోతున్నారని, సైబర్ నేరగాళ్లు అనేక విధాలుగా ప్రజలను ప్రలోబాలు పెట్టే విధంగా ఫోన్లు చేసి మాట్లాడినా ఓటీపీ చెప్పవద్దని ఎస్ఐ నాగార్జున పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్, ఈమెయిల్, వాట్సాప్ ద్వారా వచ్చే లింక్స్‌ను ఓపెన్ చేయకూడదని, క్లిక్ చేస్తే మీ మొబైల్‌లోని



డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని హెచ్చరించారు. పోలీసులు సైతం ఫోన్ చేసి వివరాలు అడిగితే సంబంధిత పోలీస్‌స్టేషన్ వద్దకు వెళ్లి తాము తమ వివరాలు తెలియజేస్తామని చెప్పండి అని ప్రజలకు పోలీసులు సైతం ఫోన్ చేసి వివరాలు అడిగితే సంబంధిత పోలీస్‌స్టేషన్ వద్దకు వెళ్లి తమ వివరాలు తెలియజేస్తామని చెప్పాలన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేస్తే వెంటనే వాళ్లు తగిన సహాయ సహకారాలు అందేలా ప్రభుత్వం కార్యచరణ చేపట్టిందన్నారు.

# ఇంటి పరిశుభ్రతతోనే రోగాలు మాయం

### - ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కృష్ణారెడ్డి

**రెంటచింతల, ఆగస్టు 24 ప్రభాతవార్త:** ఇంటి లోపల, బయట పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంటేనే రోగాలు దరిచేరకుండా ఉంటాయని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు కృష్ణారెడ్డి తెలిపారు. ఇంట్లో వారానికోసారి డ్రైడే పాటించాలని సూచించారు. ఇల్లు పరిశుభ్రంగా ఉంటేనే వ్యాధులు రాకుండా ఉంటాయన్నారు. దోమ తెరలు వాడాలని సూచించారు. మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విషజ్వరాలు ప్రభలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# విద్యార్థులకు చెక్కులు అందజేత

**దుర్గి, ఆగస్టు 24 ప్రభాతవార్త:** మండలంలోని ఓబులేశునిపల్లె కోటసైదయ్య జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న పది మంది ప్రతిభగల విద్యార్థులకు శనివారం బయోస్టాట్ కంపెనీ ప్రతినిధులు చెక్కులు అందజేశారు. బయోజైమ్ ప్రగతి స్కాలర్‌షిప్‌ల రూపేణా ఒక్కొక్కరికి



రూ. 2500 చొప్పున చెక్కులను అందించారు. కార్యక్రమంలో కంపెనీ సేల్స్ మేనేజర్ సీహెచ్ నాగభూషణం, మార్కెటింగ్ మేనేజర్ సతీష్, డిస్ట్రిబ్యూటర్ హనుమంతురావు, సేల్స్ ఆఫీసర్ పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ముగిసిన శిక్షణా తరగతులు

**రొంపిచర్ల, ఆగస్టు 24 ప్రభాతవార్త :** వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ఇన్ఫోసిస్ ఉన్నతి ఫౌండేషన్ శిక్షణా తరగతులు శనివారం ముగిసాయి. శిక్షణ పూర్తి చేసిన వారికి కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ కపలవాయి రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు కె.రామకోటేశ్వరరావు, ఒగూరి నాగేశ్వరరావు, ఇస్కెపల్లి కృష్ణకిషోర్, ఎం.కోటేశ్వరరావు, పాశం కృష్ణారావు, సురేష్‌బాబు తదితరులు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిగ్రీ కళాశాలలో జూలై 11వతేదీ నుండి ఆగస్టు 24వతేదీ వరకు డిగ్రీ ఫైనల్‌ఇయర్ చదువుతున్న విద్యార్థులకు 45 రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. మొత్తం 165 గంటలు ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీ అయిన ఇన్ఫోసిస్ ఉన్నతి ఫౌండేషన్ ద్వారా శిక్షణ ఇచ్చామన్నారు. 80 మంది విద్యార్థులు ఒక్కో బ్యాచ్‌కి 40 మంది చొప్పున రెండు బ్యాచ్‌లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. సాఫ్ట్‌స్కిల్స్ ట్రైనర్ షేక్.నాగూర్ ఆలీ విద్యార్థులకు శిక్షణ పూర్తి చేశారని ఈ సందర్భంగా వారు వివరించారు.

# ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో కృష్ణా - ప్రకాశం జిల్లాల జట్ల మధ్య పోటీ

నరసరావుపేట, ఆగస్టు 24 ప్రభాతవార్త : నరసరావుపేట పట్టణంలోని ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో అండర్-23 మల్టీడే సెంటర్ జోన్, అంతర్‌జిల్లాల క్రికెట్ పోటీలు శనివారం నిర్వహించారు. గ్రౌండ్ ఇన్‌ఛార్జి సీతాపతిరావు వివరాలు తెలియజేశారు. కృష్ణాజిల్లా జట్టు ఫస్ట్ ఇన్నింగ్స్ బ్యాటింగ్ చేసి 72 ఓవర్లలో 229 పరుగులను చేసింది. కార్తీకేయ 97 పరుగులు, ఖాజా మొహిద్దీన్ 53 పరుగులు చేయగా ఆ జట్టు ఆలౌట్ అయ్యింది. ప్రకాశం జిల్లా జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో ఏడు ఓవర్లలో రెండు వికెట్లను కోల్పోయి 38 పరుగులు చేసింది. ఆదివారం రెండవ రోజు ఆట కొనసాగుతుందని గ్రౌండ్ ఇన్‌ఛార్జి సీతాపతిరావు తెలియజేశారు.

# విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలి

## విద్యార్థుల అస్వస్థతపై స్పందించిన వేగేశన



బాపట్ల,ఆగస్టు24,(ప్రభాతవార్త): మండల పరిధిలోని కేంద్రీయ విద్యాలయంలోని విద్యార్థుల అస్వస్థతకు గురైన ఘటన దురదృష్టకరమని శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సూర్యలంక కేంద్రీయ విద్యాలయంలో ప్రయోగం వికటించి విషవాయువు వెలువడి 25మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనటు బాధకరమన్నారు.ఈ విషయం పై జిల్లా కలెక్టర్ వెంకట మురళి, జాయింట్ సుబ్బారావుతో ఫోన్ చేసి విషయాన్ని అడిగి తెలు సుకున్నారు. విద్యార్థుల దరికీ మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అదేవిధంగా విద్యార్థులకు సత్వరం వైద్యం అందించి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ప్రాంతీయ వైద్యశాల సూపరిండెంట్ సిద్ధార్థ ఆదేశించారు.

# పోలీస్ శాఖను ప్రజలకు మరింత చేరువ చేయడానికే పల్లె నిద్ర : అడిషనల్ ఎస్పీ

పిట్లలవానిపాలెం,ఆగస్టు24,(ప్రభాతవార్త): పోలీస్ శాఖను ప్రజలకు మరింత చేరువ చేయడానికే పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు అడిషనల్ ఎస్పీ టిపి విఠలేశ్వరరావు తెలిపారు. మండల పరిధిలోని చందోలు గ్రామం



పల్లె నిద్ర కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ టిపి విఠలేశ్వరరావు

నందు చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలో గల హరిజనవాడలో జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఆదేశాల మేరకు పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీస్ ను సమర్ధవంతంగా అమలు చేసేందుకు గ్రామీణ ప్రాంతాల ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు పల్లె నిద్ర అనువినూత్న కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ తుషార్ దూడి ప్రవేశపెట్టారని తెలిపారు. స్థానిక ప్రజలతో సమావేశం నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పరిధిలో ఏమైనా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నా గంజాయి, ఇతర మత్తు పదార్థాల గురించి సమాచారాన్ని ప్రజల వద్ద నుండి సేకరించి గ్రామంలో శాంతి భద్రతల పరంగా ఉన్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.చెడు నడత కలిగిన వ్యక్తుల యొక్క గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వారు మరల ఎటువంటి నేరాలకు పాల్పడకుండా కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చందోలు ఎస్ఐ ఆర్ స్వామి, శ్రీనివాస్,స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడను కలిసిన సిఐ హైమారావు

**నరసరావుపేట, ఆగస్టు 24 ప్రభాతవార్త :** స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబును శనివారం టూటౌన్ సి.ఐ. హైమారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే అరవింద్‌బాబుకు పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అమాయకులపై అక్రమ కేసులు బనాయించారని విమర్శించారు. ప్రజలకు శాంతిభద్రతలను అందించే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుందని తెలిపారు. సమర్థులైన అధికారులను తీసుకువచ్చామని, ప్రజలకు మంచి సేవలు వారు అందిస్తారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు. సి.ఐ. హైమారావు మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన పల్నాడులో సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా అవకాశం రావడం జరిగిందన్నారు. పోలీస్ ఉన్నతాధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజల సహకారంతో లా అండ్ ఆర్డర్ అమలును విజయవంతంగా అమలు చేస్తామని సి.ఐ. హైమారావు తెలియజేశారు.



# దాతల సహకారంతో ఎంతో అభివృద్ధి : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఆగష్టు 24, (ప్రభాతవార్త):** గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ప్రభుత్వ



లక్ష్యాలకు దాతల సహకారం కూడా తోడైతే అద్భుతాలు సృష్టించవచ్చునని ఆయన తెలిపారు. ఊరినుంచి ఎదిగిన శ్రీమంతులు, స్థితి మంతులు, ప్రవాసాంధ్రులు ఆ దిశగా ఆలోచించాలని ప్రత్తిపాటి సూచించారు. శనివారం గొట్టిపాడు గ్రామంలో రక్షణ కాలనీలో పాస్టర్ కృపాలావణ్య సహకారంతో ప్రయాణీకుల సౌకర్యార్ధం ఏర్పాటు చేసిన నూతన బస్‌షెల్టర్‌ను ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ప్రతి ఊరిలో కలిగినవారు కాస్తంత ఇలా ఆలోచిస్తే పల్లెలు కొత్త రూపు సంతరించుకోవడానికి ఎంతోకాలం పట్టదని అన్నారు. త్వరలో ప్రారంభం కానున్న జన్మభూమి2లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ అంశాన్ని కూడా ప్రముఖంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని నిర్ణయించారని అన్నారు. తమవారి జ్ఞాపకాలను గ్రామల అభివృద్ధి చిహ్నాలలో చూసుకునే అరుదైన, అద్భుతమైన అవకాశాన్ని ఆర్ధికంగా ఉన్నతవర్గాల వారు ఉపయోగించుకోవాలని ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు గొట్టిపాడు గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# అర్బన్ సిఐగా కేశన రవికిరణ్



**పొన్నూరు, ఆగస్టు 24,(ప్రభాతవార్త):** పొన్నూరు అర్బన్ సిఐగా కేశన రవికిరణ్ శనివారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. తిరుపతి జిల్లా గూడూరు రెండవ పట్టణ సిఐగా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీలలో భాగంగా ఇక్కడకు వచ్చారు. ఇప్పటి వరకు 25సంవత్స రాలు సుదీర్ఘ అనుభవం ఉన్న రవికిరణ్ నెల్లూరు జిల్లాలో చాలా సంవత్సరాలు వివిధ హోదాలలో పనిచేశారు. శాంతిభద్రతలు, ప్రజలకు పోలీసులు సేవలు అందించడంలో అమితమైన అనుభవం ఉన్న వ్యక్తిగా చెప్పారు. పొన్నూరు పట్టణంలో కూడా శక్తివంచన లేకుండా శాంతిభద్రతలను కాపాడ తానని చెప్పారు. గంజాయి, సారాయి, పేకాట, ఇతర అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు. రౌడీషీటర్ల కదలికలపై కూడా ప్రత్యేక నిఘా పెట్టినట్లు చెప్పారు. ప్రజలు రక్షణ కల్పించడం, వారికి అవసరమైన సేవలు అందించడమే పోలీసుల విధి అని చెప్పారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు.

# విషజ్వరాల పట్ల తగిన జాగత్రగా ఉండాలి

## - మండల వైద్యాధికారి లక్ష్మీసుధ



**కొల్లిపర,అగష్టు 24 ప్రభాతవార్త:** విషజ్వరాల పట్ల తగిన జాగ్రత్రగా ఉండాలని మండల వైద్యాధికారి లక్ష్మీసుధ అన్నారు.మండల పరిధిలోని మున్నంగిలో విషజ్వరాలు విజృంబించటంతో వైద్యాధికారులు గత నాలుగు రోజులుగా మెడికల్ క్యాంపులు నిర్వహించి సీజనల్ వ్యాధులపై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తగిన సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా లక్ష్మీసుధ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కాచిచల్లార్చిన నీటిని తాగాలన్నారు..కార్యక్రమంలో మండల వైద్యాధికారి ప్రియాంక,పిహెచ్ఎన్ సుమతి,హెల్త్ అసిస్టెంటు గంగవరపు శ్రీనివాసరావు,ఎఎన్ఎంలు,ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముర్రుపాలు పట్టించడం బిడ్డలకు ఆరోగ్యం

కొల్లూరు, ఆగస్టు 24 (ప్రభాతవార్త : తల్లిపాల వారోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం కొల్లూరు మండలం 03ఏ డబ్ల్యూసి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులు బిడ్డకు పాలు ఇచ్చే విధానం, ప్రసవించిన గంటలోపు ముర్రుపాలు పట్టించడం బిడ్డలకు, అదే బిడ్డకు మొదటి టీ కాగా పని చేస్తుందని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి అన్నారు. కేవలం 6 నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం, 7నెల నుండి బంధాహారంతో పాటు తల్లిపాలు 2సంవత్సరాలు కొనసాగించాలన్నారు. బిడ్డలకు పాలు ఇచ్చే విషయంలో తల్లి ఓపికగా ఉండి పాలు ఇవ్వాలన్నారు. అలా ఇస్తామని తెలుగులో చేత ప్రతిజ్ఞ చేయించడంమైనదని ఆమె తెలియజేశారు. గర్భవతులకు బాలింతలకు తల్లిపాలపై క్విజ్ ఏర్పాటు చేసి బహుమతులు ఇవ్వడం జరిగిందన్నారు.

# తండ్రి ఆయశాలు కొనసాగిస్తున్న ఘనత నరేంద్రదే: మంత్రి సత్యకుమార్ యాదవ్



పొన్నూరు, ఆగస్టు 24,(ప్రభాతవార్త): పాడి రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం క్రీశేషులు ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి ఎంతో కృషి చేశారని, తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న ఘనత సంగం డెయిరీ ఛైర్మన్, ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌కే దక్కుతుందని ఆరోగ్య కుటుంబ సంక్షేమం, వైద్య విద్యాశాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి డీవీసీ హాస్పిటల్ ఆరవ వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ డీవీసి హాస్పిటల్ అందిస్తున్న వైద్య సేవలు ప్రశంసనీయమన్నారు. డీవీసి హాస్పిటల్ వార్షికోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఇంత తక్కువ సమయంలో మంచి పేరు తెచ్చుకున్న ఈ మెచ్చుకోదగిన ప్రాజెక్టుతో అనుబంధం ఉన్న నరేంద్రకుమార్‌కు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. దివంగత మంత్రి ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి ఈ ప్రాంత రైతుల సంక్షేమం కోసం ఆయన చేసిన విజన్, నిబద్ధత, ప్రశంసనీయమైన కృషికి నివాళులర్పిస్తున్నట్లు చెప్పారు. ఆరోగ్యశాఖను వైకాపా ప్రభుత్వం గత ఐదేళ్ళ పాలనలో అనారోగ్యశాఖగా మార్చిందన్నారు. ఏపిని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మారుస్తామన్నారు. శిశు మరణాల సంఖ్య తగ్గించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. అమరావతి హెల్త్ సిటీలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆసుపత్రులు నిర్వహిస్తామన్నారు.ఆరోగ్యం, వైద్యసేవలను పొందడం ప్రజల హక్కని, ప్రజలకు, ఎక్కువగా పేదలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించడమే ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరులో మార్పు తీసుకురావడానికి తాము ప్రయత్నిస్తున్నా మన్నారు. డివిసి హాస్పిటల్ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ ఆరోగ్య ప్రయాణం ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. కోవిడ్ సమయంలో కూడా వైద్యం అందించామన్న తృప్తి మిగిలిందన్నారు. తక్కువ వ్యయంతో అత్యున్నత వైద్యం అందించాలనేది మా లక్ష్యం అని చెప్పారు. డివిసి హాస్పిటల్ క్రిటికల్ కేర్ ద్వారా ఎందరో ప్రాణాలు కాపాడిందన్నారు. సంగం డెయిరీ తమకు ఆత్మసంతృప్తినిచ్చిన సంస్థ. ఈ వ్యవస్థ బతికితేనే వేల కుటుం బాలు బాగుంటాయన్నారు. కార్యక్రమంలో డివిసి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ధూళిపాళ్ళ జ్యోతిర్మ యి, మెడికల్ డైరెక్టర్ సిహెచ్ శ్రీనివాస్, వివిధ వైద్య విభాగాలకు చెందిన ప్రముఖ డాక్టర్లు, డివిసి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సృజనాత్మక ఆర్ట్ గ్యాలరీలో విద్యార్థుల సందడి

తెనాలి, ఆగస్టు 24 (ప్రభాతవార్త : ప్రకృతి రమణీయతకు అద్దం పట్టే గ్రామీణ ప్రాంతంలో ఆటోనగర్ శివారు కంచర్లపాలెం రోడ్డులో గల కాటూరి ఆర్ట్ గ్యాలరీని శనివారం పట్టణానికి చెందిన రెయిన్‌బో, కేరళ విద్యార్థులు సందర్శించి



ఆనందాన్ని, ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ఈనెల 16న మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించిన ఈ ఆర్ట్ గ్యాలరీని ఆధ్యంతం తిలకించి ప్రతి ఒక్కరూ సందర్శించాల్సిన కళాత్మక ప్రాంగణంగా అభివర్ణించిన విషయం విధితమే. ఈ క్రమంలో శనివారం విద్యార్థులు ఆర్ట్ గ్యాలరీని సందర్శించి ప్రతి విగ్రహాన్ని ఉచ్చుకతతో తిలకించారు. తమకున్న సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కాటూరి శ్రీహర్ష విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు తగు రీతిగా వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా రెయిన్‌బో స్కూల్ డైరెక్టర్ దొడ్డక ఆదినారాయణ మీడియాతో మాట్లాడుతూ ప్రతి నెల స్కూల్ విద్యార్థులను ఫీల్డ్ ట్రిప్‌కు తీసుకువెళ్ళతామని ఆ క్రమంలోనే విద్యార్థులతో గ్యాలరీని సందర్శించడం జరిగిందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని 3నుండి 30అడుగుల సైజ్ గల ఆకృతులను కళాత్మకంగా తీర్చి దిద్దిన కాటూరి వారసులు అభినందనీయులన్నారు. శిల్పి కాటూరి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ తమ తాతల నుండి వారసత్వంగా శిల్ప కళలోనే కొనసాగుతున్నామన్నారు. తన వారసులు టెక్నాలజీని అలవర్చుకుని తెనాలి కీర్తిని ఇనుమడింపజేసే విధంగా శిల్ప కళా రంగంలో అనేక ప్రయోగాలు చేయడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. శిల్పి శ్రీహర్ష మాట్లాడుతూ సైడ్స్ ఆర్ట్స్ అండ్ టెక్నాలజీ ద్వారా గ్యాలరీని తీర్చిదిద్దామన్నారు. విద్యార్థులు గ్యాలరీని తిలకించి వారు పొందిన ఆనందం ఉచ్చుకతతో వారు అడిగిన ప్రశ్నల వల్ల తమ శ్రమకు గుర్తింపు లభించిందన్నారు. అదే విధంగా పట్టణంలోని వివిధ విద్యా సంస్థల యాజ మాన్యాల వారు కూడా వారి విద్యార్థులతో తమ ఆర్ట్స్ గ్యాలరీని సందర్శించాలని స్వాగతించారు. స్కూల్ విద్యార్థుల సందర్శనలో గ్యాలరీలో సందడి వాతావరణం చోటు చేసుకుంది.

# వైకుంఠపురంలో కళాన్యాస పూర్వక శిఖర ప్రతిష్ట మహా సంప్రోక్షణ

**తెనాలి, ఆగస్టు 24 (ప్రభాతవార్త :** కలిగియు వరదైవమైన శ్రీలక్ష్మి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆయలం డెల్టా ప్రాంతంలో ద్వితీయ తిరుపతిగా బాసిల్లుతున్న నేపథ్యంలో ఆలయంలో చోటు చేసుకున్న అభివృద్ధి కార్యక్రమాల అనంతరం కళాన్యాస పూర్వక శిఖర ప్రతిష్ట మహా సంప్రోక్షణ పూజా విధులకు ముహుర్తం నిర్ణయం అయ్యిందని ఆలయ ఈవో ఎం.తిమ్మానాయుడు పేర్కొన్నారు. శనివారం ఆలయంలోని తమ కార్యాయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఈవో తిమ్మానాయుడు మాట్లాడుతూ శ్రీలక్ష్మి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి ఆలయం మహిమాన్విత ఆలయంగా బాసిల్లుతున్న క్రమంలో మరో శతాబ్ద కాలంపైగా అదే వరవడితో భక్తుల నమ్మకాన్ని ఇనుమడింపజేసే విధంగా ఆలయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను దేవాదాయ, ధర్మదాయశాఖ స్తపతి సూచలన మేరకు చేపట్టామని కార్యక్రమాలు పూర్తి కావస్తున్న క్రమంలో ఈనెల 26,27,28తేదీల్లో వైఖానస



ఆగమోక్తంగా కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు తెలిపారు. ఈ విశేష కార్యక్రమాల్లో మంత్రి నాదెండ్ల మనోహర్ శిఖర ప్రతిష్టా ప్రారంభోత్స కార్యక్రమంలో స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొంటారని తెలిపారు. 26ఉదయం విష్వక్సేన ఆరాధన, పుణ్యాహావచనం, అగ్నిప్రతిష్టాపన, అకల్మష హోమము, స్వామివారికి అమ్మవార్ల గర్భాలయములకు జీవ ధ్వజనమునకు నూతన శిఖరములకు ఉత్సవ విగ్రహములకు వాస్తు హోమ పూజా కార్యక్రమాలు ఉంటామని ఇలా మూడు రోజుల పాటు వైఖానస పండితులచే ఆగమోక్తంగా నిర్వహించే కార్యక్రమాల్లో 28న నిర్వహించే కార్యక్రమాల్లో మంత్రి మనోహర్ చేతుల మీదుగా శిఖర ప్రతిష్ట ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు. భక్తులు విశేషంగా ఈ కార్యక్రమాల్లో అశేష సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహమునకు పాత్రులు కావాలని కోరారు. ఈ సందర్భంగా ప్రచార బ్రోచర్లను ఆవిష్కరించారు. సమావేశంలో ధర్మకర్తల మండలి ఛైర్మన్ కుంభం సాయిబాబా, సభ్యులు దుర్గాప్రసాద్, బొద్దులూరి నాగేశ్వరరావు, శంకరరావు, కె.రవిశంకర్, ముఖ్య అర్చకులు అళహరి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కన్నా చేతుల మీదుగా గ్రాడ్యుయేషన్ పట్టా అందజేత

**పెదకూరపాడు, ఆగస్టు 24 ప్రభాతవార్త :**మండలంలోని పెయ్యల అనిత ఎనస్థీసియా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకొని అందుకు సంబంధించిన పట్టాను సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా అందుకున్నారు. శనివారం జరిగిన కార్యక్రమంలో పట్టాను అందుకున్న అనంతరం అనిత మాట్లాడారు. తమ సేవలను తమ గ్రామంతో పాటు నియోజకవర్గ ప్రజలకు అందిస్తానన్నారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కష్టాలు, సమస్యలు దాటి మంచి ఉన్నత స్థాయికి అనిత చేరిందని, ప్రజా సేవలో మరింత ముందుకు వెళ్ళాలని సూచించారు. అనితను అభినందించిన వారిలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌లు ఉన్నారు.



# గోడ పత్రికలు ఆవిష్కరణ

**సత్తెనపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త :** ఏఐటియుసి జాతీయ సమితి సమావేశాలు



సెప్టెంబర్ 1,2,3 తేదీలలో జరుగుతాయని సంఘం పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కంభాల శ్రీనివాస్ తెలిపారు. శనివారం జరిగిన గోడ పత్రికల ఆవిష్కరణలో నాయకులు శ్రీనివాస్‌తో పాటు ఇర్మియా, డియర్ మస్తాన్, ఈసిరెడ్డి అంజిరెడ్డి, రమేష్, ఇరుపాల్ పాల్గొని మాట్లాడారు. విశాఖపట్నంలో జాతీయ సమావేశాలు జరుగుతాయన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని కేంద్రంలోని బిజెపి హామీ ఇచ్చి మోసం చేసిందన్నారు. కార్మికులకు ఎటువంటి సౌకర్యాలు, భద్రత లేకుండా శ్రమ దోపిడి చేస్తున్నారని తెలిపారు. 3వతేదీన జరిగే భారీ ర్యాలీని విజయవంతం చేయాలని వారు కోరారు.

# అన్నదానం మంచి కార్యక్రమం

పెదకూరపాడు, ఆగస్టు 24 ప్రభాతవార్త : మిగిలిన ఆహారాన్ని వృధా చేయకుండా పేదవారికి పంచిపెట్టాలని, అన్నదానం ఎంతో పుణ్య కార్యక్రమం అని పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షులు గుత్తికొండ శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని లింగంగుంట్ల గ్రామానికి చెందిన డి.ప్రదీప్ - దివ్యల వివాహాన్ని పురస్కరించుకొని 250 మందికి భోజనం మిగిలిపోవడంతో జనచైతన్య సమితి కార్యదర్శి టి.సాంబశివరావుకు వారు సమాచారం అందించారు. చైతన్య సమితి వాహనం ఆ భోజనాన్ని తీసుకొని వెళ్ళి 75 తాళ్ళూరు గ్రామంలోని బుడిగ జంగాలకు చెందిన వారికి పంపిణీ చేశారు. కార్యదర్శి తుళ్ళూరి సాంబశివ మాట్లాడుతూ ఏదైనా కార్యక్రమాలలో భోజనం మిగిలిపోతే 9885557987కు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో వి.అనీల్‌కుమార్, ఆలీ, బాలకృష్ణ, మహంకాళి, దాసరి విజయ్, బెన్నిబాబు పాల్గొన్నారు.



# ప్రపంచం మీ కోసం ఎదురు చూస్తోంది

## -సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ పమిడిఘంటం శ్రీ నరసింహా

**పొన్నూరు, ఆగస్టు 24,(ప్రభాతవార్త):** ప్రపంచం విభిన్న నైపుణ్యాలు కలిగిన విద్యార్థుల కోసం ఎదురు చూస్తోందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీ నరసింహా అన్నారు. చేబ్రోలు మండల పరిధి, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జరిగిన యూనివర్సిటీ 12వ స్నాతకోత్సవంలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీ నరసింహ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీ నరసింహ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ల విజయాన్ని జరుపుకోవడానికి విజ్ఞాన్స్ యూనివర్సిటీకి రావడం చాలా గర్వంగా, ఆనందంగా ఉందన్నారు. మీరు డిగ్రీ పట్టాలతో అకాడమియా సరిహద్దులను దాటి అడుగు పెట్టినప్పుడు వాస్తవ ప్రపంచం కొత్త సవాళ్ళను అందిస్తుందని, అవి మీ విద్యయొక్క సామర్థ్యాన్ని పరీక్షించే క్షణాలుగా మిగులుతా యన్నారు. అదేవిధంగా మీకు మద్దతునిచ్చిన మీ కుటుంబం, మీ మార్గదర్శకులు, మీ తోటి వారికి మీ కృతజ్ఞతలు తెలియజేయాలన్నారు. ఇంజనీర్ అవ్వడం అంటే చిన్న విషయం కాదన్నారు. మీరు ఎప్పుడు యథాతథ స్థితిని ప్రశ్నించడం నేర్చుకోవాలన్నారు.మన జీవితంలోని ప్రతి అంశం లోతైన విప్లవానికి లోనవుతోంద న్నారు. ప్రతి మూలలో కొత్త ఆవిష్కరణలు వేళ్ళూనుకుంటు న్నాయి. మనం ఈ కొత్త ప్రపంచంలోకి అడుగుపెడుతున్నప్పుడు సమాజంలోని వివిధ రంగాలలో సంభవించే విశేషమైన మార్పులను మనం అభినందించాలి. ఉత్సుకత ఎక్కడికి దారితీస్తుందో దాన్ని అన్వేషించండి. ఈ అన్వేషణకు భారతదేశం కంటే మెరుగైన ప్రదేశం మరొకటి లేదని పేర్కొన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మిమ్మల్ని మీరు కొత్తగా ఆవిష్కరించుకోవాలన్నారు. కొత్త పద్ధతులను అనుసరించడం వల్ల మరింత సులువుగా లక్ష్యాన్ని సాధించే అవకాశం ఉందన్నారు. కాబట్టి ఎప్పటి మాదిరిగానే మూస ధోరణిలో వెళ్ళకుండా మార్పును స్వాగతించాలన్నారు. నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు, విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ నేడు పట్టభద్రులవుతున్న మీరందరూ ప్రపంచంపై మీ ముద్ర వేయడానికి ప్రయత్నించమని పిలుపునిచ్చారు. నేటి స్నాతకోత్సవానికి అతిథులుగా హాజరైన వారందరూ ఒక వ్యక్తి తన జీవిత కాలంలో ఏమి సాధించగలడు అనేదానికి ఉదాహరణలుగా తీసుకోవచ్చున్నారు. జస్టిస్ నరసింహ, వినేష్ ఫొగట్ యొక్క కథలను మనం ప్రతిబింబించాలని, వారి ప్రయాణాలను మనం ముందుకు తీసుకురావడానికి ప్రేరణగా ఉపయోగించుకోవాలన్నారు. మీరు నేటి నుంచి సరికొత్త ప్రపంచంలోకి అడుగు పెడుతున్నారని, మీరు సమాజ అభివృద్ధికి ఎలా దోహదపడతారో నిరంతరం ఆలోచించాలన్నారు. కలలను సాకారం చేసుకునేందుకు అవిశ్రాంతంగా కృషి చేయాలన్నారు.



తోటి విద్యార్థులతో పోటీపడుతూ డిగ్రీ అభ్యసనాన్ని పూర్తి చేసిన మీరు సమాజానికి సహకార మందించి మీ ప్రయాణంలో సమృద్ధిగా విజయం సాధిస్తారనే నమ్మకం ఉందన్నారు. నేటి యువతే రేపటి దేశం. యువతకు మించిన గొప్ప శక్తిలేదు. యువత సంకల్పం అన్నింటి కన్నా బలమైనదని చెప్పారు. యువత సరైన దిశలో గమ్యంవైపు పయనిస్తే బలమైన భారత్‌గా ఎదుగుతుం దన్నారు. యూనివర్సిటీ 12వ స్నాతకోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో కృషి చేసిన హైదరా బాదులోని లోకేష్ మెషీన్స్ ఫౌండర్ ముల్లపూడి లోకేశ్వరరావుకు, హైదరాబాదులోని ఎస్ఈసీ ఇండస్ట్రీస్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ దొంతినేని శేషగిరిరావు, ఇండియన్ కంపోజర్, సింగర్ సాలూరి కోటేశ్వరరావు,(కోటి)ల తరుపున వారి ప్రతినిధులకు విజ్ఞాన్స్ యూనివర్సిటీ గౌరవడాక్టరేట్‌లను, విద్యార్థులకు పీహెచ్‌డీలను సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీ నరసింహ, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు, విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ ఛైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్యతో కలసి ప్రదానం చేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, బోర్డు ఆఫ్ మేనేజిమెంట్ సభ్యులు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. తొలుత విజ్ఞాన్స్ యూనివర్సిటీకి విచ్చేసిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీ నరసింహకు తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం కలిపారు.

# పట్టణ సిఐగా బ్రహ్మాం



**సత్తెనపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త :** సత్తెనపల్లి పట్టణ నూతన సి.ఐ.గా బి. బ్రహ్మయ్య శనివారం ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. కాగా ఆయన గతంలో తాడేపల్లిలో విధులు నిర్వహించారు. సాధారణ బదిలీల్లో భాగంగా సత్తెనపల్లి పోలీస్‌స్టేషన్‌కు సి.ఐ.గా వచ్చారు. ఈ సందర్భంగా సి.ఐ. బ్రహ్మయ్య మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు రాజకీయ పక్షాలు, ప్రజలు సహకరించాలని కోరారు.

**పోలీసులకు ఉచిత కంటి పరీక్షలు...**

పట్టణ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం డాక్టర్ అగర్వాల్స్ కంటి క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలను అధికారులు, సిబ్బందికి నిర్వహించారు. కంటి శుక్ల పరీక్షలను చేసి సమస్యలు ఉన్నవారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు, కళ్ళ జోళ్ళు, మందులను అందించడం జరుగుతుందని వైద్యులు తెలియజేశారు.

# పల్లోటి జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు

**అమరావతి, ఆగస్టు 24 ప్రభాతవార్త :** మండలంలోని పల్లోటి జూనియర్ కళాశాలలో శనివారం డ్రగ్స్ మాఫియాపై అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి పల్లోటి ఫాదర్ వినోద్ అధ్యక్షత వహించారు. సి.ఐ. శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డ్రగ్స్‌ను పూర్తిగా నిషేధించాలన్నారు. పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామాలలోనూ డ్రగ్స్ మాఫియా విస్తరించిందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటుపడకుండా బాధ్యతగా చదువుకోవాలన్నారు. విద్యార్థులు చదువుకొని తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా సి.ఐ. శ్రీనివాసరావు సూచించారు. కార్యక్రమంలో డైరెక్టర్ భాస్కర్, సిస్టర్ విన్నరసి, సిస్టర్ దయానా, ఎస్.ఐ. నరసింహా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు నిషేధించాలని వినతిపత్రం అందజేత

**సత్తెనపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త :** డిస్పోజల్ గ్లాసులు, ప్లాస్టిక్ కవర్లు నిషేధించాలని ప్రజా చైతన్యభారతీ, అమ్మ చేయూత ఛారిటబుల్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ విజయసారధికి శనివారం వినతిపత్రం అందజేశారు. నాయకులు కుమ్మరి దస్తగిరి, డి.జానకి రామారావు, పెద్దింటి వెంకటేశ్వర్లు, పి.ఆంజనేయులు, ఆశీర్వాదం, షేక్.బాబు, నాసరయ్య, హరిబాబు తదితరులు పాల్గొని మాట్లాడారు. ప్లాస్టిక్ వలన ప్రజలు క్యాన్సర్, జీర్ణకోశ వ్యాధులతో బాధపడుతున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ కవర్లలో ఆహార పదార్థాలను తీసుకోవద్దన్నారు. పర్యావరణానికి హాని కలిగించనటువంటి మట్టి గ్లాసులు, గాజు గ్లాసులు వినియోగించాలని వారు కోరారు.

# ఇస్సపాలెం ఆర్యవైశ్య సత్రంలో భోజన సదుపాయం

**నరసరావుపేట, ఆగస్టు 24 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో ఉన్న ఆర్యవైశ్య సత్రంలో ప్రతి ఆదివారం భోజన ఏర్పాట్లు చేస్తున్నామని ఎస్ఎస్ఎన్ కళాశాల కమిటీ సభ్యులు బత్తుల మురళీ శనివారం తెలియజేశారు. పట్టణంలోని కళ్యాణ మండపంలో జరిగిన ఆర్యవైశ్య అన్నదాన సత్రం, వన ప్రస్థాశ్రమం కమిటీల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. గౌరవాధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అన్నదాన పర్యవేక్షణకు సంబంధించిన బాధ్యతలను నిర్వహిస్తున్న బత్తుల మురళీని ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అభినందించారు. బత్తుల మురళీ మాట్లాడుతూ అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తుల కొరకు సత్రంలో అన్నదానం ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు చీతిరాల గురుపెద్దన్న, వివిఎస్‌పి సాంబశివరావు, చేగు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నితిన్ బ్యానర్‌లో మరో క్రేజ్ ప్రాజెక్ట్ మూవీ



హీరో నితిన్ హోమ్ బ్యానర్ శ్రేష్ట్ మూవీస్ అప్పుడప్పుడు కొన్ని నిర్ణయాలతో హాట్‌టాపిక్‌గా మారుతూ ఉంటుంది. నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డి, అక్క నిఖిత్ రెడ్డి సినిమాలని నిర్మించడంతో పాటు ఇతర మూవీస్‌ని డిస్ట్రిబ్యూట్ చేస్తూ ఉంటారు. శ్రేష్ట్ మూవీస్‌కి తెలుగు రాష్ట్రాలలో డిస్ట్రిబ్యూషన్ కంపెనీగా మంచి పేరుంది. గతంలో యూనివర్సల్ యాక్టర్ కమల్ హసన్ విక్రమ్ సినిమా తెలుగు రాష్ట్రాల థీయాట్రికల్_ట్స్‌ని శ్రేష్ట్ మూవీస్ సొంతం చేసుకుంది. ఈ సినిమా వారికి మంచి లాభాలు తెచ్చిపెట్టింది. అడ్వటైజ్‌మెంట్ ఆల్‌సో రీడ్ – సామ్ ఏంటీ ఇలా మారిపోయింది? ఏం జరుగుతోంది? ఇప్పుడు మరో తమిళ్ మూవీ తెలుగు రాష్ట్రాల థీయాట్రికల్ రైట్స్‌ని శ్రేష్ట్ మూవీస్ సొంతం చేసుకుంది. శివకార్తికేయన్ హీరోగా రాజ్‌కుమార్ పెరిస్వామి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న పాన్ ఇండియా మూవీ అమరన్ ఈ మూవీలో సాయిపల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా అక్టోబర్ 31న దీపావళి సందర్భంగా రిలీజ్ కాబోతోంది. ఈ మూవీని రాజ్‌కమల్ ఫిల్మ్ ఇంటెర్నేషనల్, సోనీ పిక్చర్స్ సంయుక్తంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. రాజ్‌కమల్ బ్యానర్ కమల్‌హసన్ దనే సంగతి అందరికీ తెలిసిందే. విక్రమ్ సినిమాతో శ్రేష్ట్ మూవీస్ అధినేత సుధాకర్ రెడ్డికి మంచి అనుబంధం ఏర్పడింది. ఈ నేపథ్యంలో అమరన్ సినిమా తెలుగు స్టేట్స్ థీయాట్రికల్ రైట్స్‌ని ఫ్యాన్సీ ధరకి సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈమూవీ రైట్స్‌ని శ్రేష్ట్ మూవీస్ దక్కించుకుందని తాజాగా వీడియో రిలీజ్ చేసి కన్ఫర్మ్ చేశారు.

సంగీత దర్శకుడిగా అన్ని జోనర్ సినిమాలు చేయాలని వుంది. చిన్నప్పటి నుంచి కమర్షియల్ సినిమాలుచూస్తూ పెరిగాను. కమర్షియల్ సినిమాలకు సంగీతం అందించాలనేది నా కోరిక. సంగీతాన్ని ట్రెండీగా.. కమర్షియల్‌గా చేయడానికి ప్రయత్నిస్తాను. ఇటీవల విడుదలై 'ఆయ్' సినిమా నాకు సంగీత దర్శకిగా మంచి పేరును తీసుకొచ్చింది అన్నారు. సంగీత దర్శకుడు అజయ్ అరసాడ. ఇటీవల విడుదలైన ఆయ్ చిత్రానికి మూడు పాటలు, నేపథ్యసంగీతం అందించాడు ఈ యువ సంగీత దర్శకుడు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటూ ఫీల్ గుడ్ ఎంట్‌టైనర్‌గా విజయపథంలోకి దూసుకెళ్తుంది. ఈ సందర్భంగా అజయ్ అరసాడతో జరిపిన ఇంటర్వ్యూ ఇది.

**సంగీతంలో నేను ఎక్కడ శిక్షణ పొందారు?** సంగీతంలో నేను ఎక్కడ శిక్షణ పొందలేదు. మాది సంగీత నేపథ్యం వున్న కుటుంబం కావడంతో సొంతంగా నేర్చుకున్నాను. చిన్నప్పటి నుంచి గిటార్‌ప్లే చేసేవాడిని, మొదట్లో షార్ట్‌ఫిల్మ్స్‌కు సంగీతం అందించేవాడిని మరో వైపు టీసీఎస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా జాబ్ చేసేవాడిని 2014లో 'జగన్నాటకం' అనే సినిమాతో సంగీత దర్శకుడిగా పరిచయం అయ్యాను. ఇక 2018లో జాబ్ వదిలేసి పూర్తిగా దృష్టి సినిమాలపై పెట్టాను. ఆ తరువాత కిరాక్, నేడు విడుదల, క్షీరసాగర మదనం, శ్రీరంగనీతులు, మిస్సింగ్ చిత్రాలకు సంగీత దర్శకుడిగా చేశాను.

**తం అందించాలని వుంది?** నాకు అన్ని జోనర్‌లు చేయా లని వుంది. చిన్నప్పటి నుండి కమర్షియల్ సినిమాలు చూసి చూసి నా బ్లడ్‌లో ఆ సినిమా మమేకం అయింది. కమర్షియల్ సినిమాలకు సంగీతం అందించడం నాకు చాలా ఇంట్రెస్ట్ కమర్షియల్ సినిమాలు చేయడ నా టార్గెట్, కమర్షియల్ సినిమాలకు ట్రెండీగా మ్యూజిక్ ఎలా చేయాలనేది రకరకాలుగా ఆలోచిస్తాను. నా బీజీఎమ్‌ను హమ్ చేసుకుంటే ఆ బీజీఎమ్ హిట్ అనేది నా నమ్మకం. కామెడీ కూడా కమర్షియల్ జోనర్‌లోనే ఉంటుంది. మన మైండ్‌లో వున్న ఎమోషన్‌ను సంగీతంగా మలచడం పెద్ద టాస్క్. దానికి ప్రాక్టికల్ ఇంప్లిమెంట్ అనేది ముఖ్యం. ఈ విషయంలో నేను పర్‌ఫెక్ట్‌గా వుంటా. ఇంకా కామెడీలో డీ

## 'ఆయ్' మంచి పేరు తీసుకొచ్చింది

తాజాగాఆయ్ సినిమాలో మూడుపాటలకు సంగీతంతో పాటు నేపథ్య సంగీతం అందించాను.

**ఆయ్ సినిమా మీకు ఎలాంటి పేరు తీసుకొచ్చింది?** ఆయ్ సినిమాలో మూడు పాటలు నేపథ్య సంగీతంచేశాను. ఆయ్ అనేది లెటెస్ట్ సక్సెస్, సినిమా పరంగా చాలా మంచి పేరు వచ్చింది. ఐటెమ్ సాంగ్, ప్రీక్లైమాక్స్ సాంగ్ వచ్చింది. టైటిల్ సాంగ్‌కు సంగీతం అందించాను. పాటలతో పాటు నేపథ్య సంగీతం కూడా బాగా చేశావనే పేరు వచ్చింది. ఆయ్ సినిమా వల్ల నాకు ఎక్కువ ఎక్స్‌పోజర్ వచ్చింది. పతాక సన్నివేశాల బీజీఎమ్‌కు కూడా ఎక్కువ అప్లాజ్ వస్తుంది.



అజయ్ అరసాడ

**ఆయ్ చిత్రానికి మీ రందుకున్న బెస్ట్ కాంప్లిమెంట్?** నిర్మాత బన్నీవాస్ నీ నేపథ్య సంగీతం వల్ల అందరూ సినిమా చూసే విధానం మారిపోయింది. పతాక సన్నివేశాల్లో నేపథ్య సంగీతం చాలా ప్లస్ అయింది అన్నారు.

**సంగీత దర్శకుడిగా మీ ప్లస్ ఏమిటని అనుకుంటున్నారు?** సాంగ్స్ అండ్ బ్యాక్‌గ్రాండ్ స్కోర్ పూర్తిగా అంకిత భావంతో ఇంకా మంచి అవుట్‌ఫుట్ ఇస్తారనే నమ్మకం వుంది. ఇక నాకు నేపథ్య సంగీతం నాకు ఆసక్తి. నా శక్తి కూడా అదే. సేవ్ ద టైగర్స్‌కు నేపథ్య సంగీతం ఒక పాట చేశాను. మొదటి సీజన్ గురించి ఎవరూ మాట్లాడలేదు. రెండో పార్ట్‌లో నేపథ్యసంగీతం వల్ల ఎమో షన్స్ బాగా క్యారీ అయింది. కామెడీ సినిమాలకు నేపథ్య సంగీతం అందించడం మంచి సంతృప్తి వస్తుంది. **మీకు ఏ జోనర్ సినిమాలకు సంగీ** ట్యూన్స్ కూడాను బాగా చేస్తానని అందరూ అంటుంటారు.

## 'కన్నప్ప' అవ్రామ్ మంచు ఫస్ట్ లుక్

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' చిత్రం రాబోతోన్న సంగతి తెలిసిందే. ప్రతీ సోమవారం కన్నప్ప నుంచి ఒక అప్డేట్ ఇస్తూ సినిమా మీద అంచనాలు పెంచేస్తూనే ఉన్నారు. సినిమాలోని కీలక పాత్రలకు సంబంధించిన పోస్టర్‌లను రిలీజ్ చేస్తూ బజ్ క్రియేట్ చేస్తున్నారు. కృష్ణజన్మాష్టమి సందర్భంగా ఆగస్టు 26న స్పెషల్ క్యారెక్టర్‌కు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేస్తున్నారు. కృష్ణాష్టమి సందర్భంగా మంచు విష్ణు తనయుడు అవ్రామ్ మంచు ఫస్ట్ లుక్ విడుదల కానుంది. ముఖ్యపాత్రలో నటిస్తున్న అవ్రామ్ ఈ సినిమాతో సినీ రంగ ప్రవేశం చేస్తున్నాడు. మంచువారి మూడు తరాలు ఇందులో కనిపించబోతున్నాయి. మోహన్ బాబు, విష్ణుమంచు, అవ్రామ్ మంచు కలయికతో ఈ చిత్రం స్పెషల్ కానుంది. అవ్రామ్ పాత్ర, సినిమాలో లుక్ ఎలా ఉంటుందో తెలుసుకోవాలంటే మరో 3 రోజులు ఆగాలి. విష్ణుమంచు టైటిల్ రోల్‌లో కనిపించనున్న కన్నప్ప అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా రాబోతోంది. ఇటీవల విడుదల చేసిన టీజర్‌కి అద్భుతమైన స్పందన రావడంతో అంచనాలు ఆకాశాన్నంటాయి. డిసెంబర్‌లో ఈ సినిమా పాన్ ఇండియా వైడ్‌గా విడుదల కానుంది.



## సిల్వర్ స్క్రీన్‌పై సమంత



స్టార్ హీరోయిన్ సమంత.. ఈమధ్య వార్తల్లో బాగా నిలుస్తోంది. మయోసైటిస్ బారినపడ్డ తర్వాత సినిమాలకు గ్యాప్ ఇచ్చిన ఆమె మళ్లీ సిల్వర్ స్క్రీన్ చూసేందుకు అభిమానులు ఎంతగానో వెయిట్ చేస్తున్నారు. అయితే అమ్మడు ఎప్పుడు పూర్తి చేసిన సిటాడెల్ హనీ బన్నీ వెబ్ సిరీస్ మరికొద్ది రోజుల్లో స్ట్రీమింగ్ కానుంది. తన బ్యానర్‌పై ఓ సినిమాను అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. మరిన్ని ప్రాజెక్టుల విషయంలో చర్చలు జరుపు తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆడ్వటైజ్‌మెంట్ ఆల్ సో రీడ్ – స్పిరిట్.. సందీప్ ప్లాన్ ఎలా ఉండబోతోంది? అయితే సోషల్ మీడియాలో మాత్రం ఫుల్ యాక్టివ్‌గా ఉంటుంది సమంత. తన ఫ్యాన్స్ కోసం ఎప్పటి కప్పుడు కొత్త పిక్స్ షేర్ చేసుకుంది. హెల్త్‌కు సంబంధిం చిన పలు విషయాలు పోస్ట్ చేస్తుంటుంది. అదే సమయంలో ఈ మధ్య ఓ స్పెషల్ అప్డేట్ అని చెప్పి పికిల్ బాల్ లీగ్‌లో చెన్నై ఫ్రాంచైజీని కొనుగోలు చేసినట్లు ప్రకటించింది. అప్పుడు సామ్.. డెనిమ్ జీన్స్, బ్లాక్ కలర్ పోలో టీషర్ట్ కాస్త ఫిట్‌గా కనిపించింది. కానీ ఆమె బాగా సన్నబడిందని నెటి జన్లు కామెంట్స్ పెట్టారు.




## కిరణ్ అబ్బవరం, రహస్యగోరక్ వివాహం

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం, హీరోయిన్ రహస్యగోరక్ వివాహం కర్ణాటకలోని కూర్గ్‌లో ఘనంగా జరిగింది. కూర్గ్‌లోని ఓ రిసార్ట్‌లో కుటుంబ సభ్యులు, సన్నిహితులైన మిత్రుల సమక్షంలో వీరి వివాహ వేడుకలు జరిగాయి. కిరణ్ అబ్బవరం, రహస్య గోరక్ వివాహ వేడుకలు ఫొటోస్, వీడియోస్ సోషల్ మీడియాలో సందడి చేస్తున్నాయి. సినీప్రియులు, చిత్ర పరిశ్రమకు చెందిన మిత్రులు ఈ కొత్త జంటకు శుభాకాంక్షలు చెబుతూ పోస్టులు చేస్తున్నారు. రాజా వారు రాణిగారు సినిమాలో కలిసి నటించిన కిరణ్ అబ్బవరం, రహస్య గోరక్ .. ఆ సినిమా చిత్రీకరణ సమయంలోనే పరస్పరం ఇష్టపడ్డారు. ఇప్పుడు పెద్దలఅంగీకారంతో వైవాహిక బంధంలోకి అడుగు పెట్టారు. కిరణ్ అబ్బవరం ప్రస్తుతంభారీ పీరియాడిక్ థ్రిల్లర్‌మూవీ 'క'లో నటిస్తున్నారు. ఈత్వరలోనే ఈ సినిమా పాన్ ఇండియా రిలీజ్‌కు రెడీ అవుతోంది.



## 'సీతారాం సిత్రాలు' ట్రైలర్ లాంచ్

లక్ష్మణ మూర్తి రతన, భ్రమరాంబిక తూటిక ప్రధానపాత్రల్లో రైజింగ్ హ్యాండ్స్ ప్రొడక్షన్స్ పి.పార్థ సారథి, డి.నాగేంద్ర రెడ్డి, కృష్ణ చంద్ర విజయబట్టు నిర్మాతలుగా డి.నాగ శశిధర్ రెడ్డి దర్శకత్వంలో వస్తున్న సినిమా సీతారాం సిత్రాలు. ఈ సినిమా గ్రాండ్ ట్రైలర్ లాంచ్ నేడు ఆకష్ జగన్నాథ్ చేతుల మీదుగా జరిగింది. ఈ సినిమా ఈ నెల 30న బ్రహ్మాండంగా విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా హీరో ఆకాష్ జగన్నాథ్ మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకులు సినిమా నచ్చితే తమ భుజాల పైన వేసుకుని ముందుకు తీసుకెళ్తారు. ప్రతి ఇండస్ట్రీ కూడా మన తెలుగు ప్రేక్షకుల వైపే చూస్తుంది. సినిమా బాగుంటే పెద్ద విజయాన్ని అందిస్తారు. ఈ సినిమా కూడా అందరూ చూసి ఆదరించి పెద్ద విజయాన్ని అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ, సీతారాం సిత్రాలులో పనిచేసిన ప్రతి ఒక్కరు ఇది తమ సొంత సినిమా లాగా కష్టపడి పని చేశారు. ఈ సినిమా డిజిటల్‌గా ట్రైలర్ లాంచ్ చేసిన డైరెక్టర్ మారుతికి, రెండు పాటల్ని విడుదల చేసిన హీరో విశ్వక్సేన్‌కి, హీరో సందీప్ కిషన్‌కి కృతజ్ఞతలు. చిన్న సినిమా అయిన సపోర్ట్ ఇస్తున్న హీరో కార్తికేయకి కృతజ్ఞతలు. ట్రైలర్ లాంచ్ చేసి మమ్మల్ని సపోర్ట్ చేస్తున్న ఆకాష్ జగన్నాథ్‌కి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము. ప్రేక్షులుఅందరూ ఈ చిన్న సినిమాని ఆదరించి పెద్ద సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు. హీరోయిన్ భ్రమరాంబిక మాట్లాడుతూ, ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కి వచ్చి మమ్మల్ని సపోర్ట్ చేసిన ఆకాష్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ సినిమా కోసం మేం అంత ఎంతో ఇష్టపడి కష్టపడి చేసాం. ప్రేక్షకులు కూడా ఈ సినిమాను చూసి మంచి సక్సెస్ చేయాలని మమ్మల్ని ఆశీర్వదించాలని కోరుకుంటున్నాము అన్నాము. డైరెక్టర్ డి.నాగశశిధర్ రెడ్డి మాట్లాడుతూ, ముందుగా మమ్మల్ని ఎంతో సపోర్ట్ చేస్తూ ఉన్న డైరెక్టర్ మారుతికి, హీరో విశ్వక్సేన్‌కి, హీరో సందీప్ కిషన్‌కి, హీరో కార్తికేయకి ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కి వచ్చి సపోర్ట్ చేస్తున్న ఆకాష్ జగన్నాథ్‌కి కృతజ్ఞతలు. ఈ సినిమా 2019 కోవిడ్ వచ్చిన తర్వాత మెంట్ స్రెటస్‌కి జనాలు ఎక్కువ గురవుతున్నారు. ఆ కోవిడ్ టైంలో ఎక్కువ స్ట్రెస్ రిలీఫ్‌ఇచ్చింది సినిమాలే. నేనుఎక్కువ చూసిన జంధ్యాల, ఈవీవీసత్యనారాయణ, రేలంగి గార్ల సినిమాలు ఎక్కువ చూశాను. మా ఈ సీతారాం సిత్రాలు సినిమా కూడా అలాంటి స్ట్రెస్ రిలీఫ్ సినిమా అవుతుంది. ఖచ్చితంగా ఈ సినిమా పెద్ద విజయం సాధిస్తుంది అని నమ్ముతున్నాను అన్నారు. హీరో లక్ష్మణ మూర్తి తన మాట్లాడుతూ, గుడికి వెళితే ప్రశాంతంగా ఎలా ఉంటుందో ఈ సినిమా చూస్తే అంతే ప్రశాంతంగా ఉంటుంది. ఈ సినిమా మొత్తం కొత్త వాళ్లం కలిసిచేసాం. మమ్మల్ని నమ్మి సినిమా చేసిన మా ప్రొడ్యూసర్లకి కృతజ్ఞతలు. దర్శకుడు శశిధర్ చెప్పిన కథ చాలా బావుంది. ప్రేక్షకులందరూ ఈ సినిమాని చూసి పెద్ద సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు. నటీనటులు: లక్ష్మణ మూర్తి రతన, భ్రమరాంబికతూటిక, కిషోర్ ధాత్రక్, ఆకేళ్ల రాఘవేంద్ర, సందీప్ వారణాసి ఢిల్లీ రాజేశ్వరి, కృష్ణ మూర్తి వంజారి. సాంకేతిక నిపుణులు: బ్యానర్: రైజింగ్ హాండ్స్ ప్రొడక్షన్స్, నిర్మాతలు: పార్థసారధి, డి. నాగేందర్ రెడ్డి, కృష్ణ చంద్ర విజయ బట్టు, కెమెరామెన్: అరుణ్‌కుమార్, పర్వతనేని మ్యూజిక్: రుద్ర కిరణ్, బిజిఎమ్: శిరీష్ సత్యవోలు, ఎడిటర్: ప్రణీత్‌కుమార్, సౌండ్ డిజైన్: సాయిమనిందర్ రెడ్డి, లిరిక్స్: శేఖర్ రాజు విజయభట్టు. రచన, దర్శకత్వం: డి. నాగ శశిధర్‌రెడ్డి, డిజిటల్ మీడియా: వారియ్ మీడియా, పిఆర్‌ఓ: మధు విఆర్ తదితరులు.



## 'మట్కా' షెడ్యూల్ షూటింగ్

మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ తన మోస్ట్ ఎక్స్‌పెన్సివ్ మూవీ 'మట్కా'తో పాన్ ఇండియాలో అడుగుపెడుతున్నారు. కరుణకుమార్ దర్శకత్వంలో వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి మూవీని మ్యాసీవ్ స్కేల్‌లో నిర్మిస్తున్నారు. వరుణ్‌తేజ్ డిఫరెంట్ లుక్స్‌లో ప్రజెంట్ చేసిన ఫస్ట్‌లుక్ అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ప్రస్తుతం ఈ సినిమా కాకినాడలో షూటింగ్ జరుపుకుంటుంది. ఈ ముఖ్యమైన షెడ్యూల్‌లో, టీమ్ టాకీపార్ట్, ప్రముఖ తారాగణంతో కూడిన యాక్షన్‌పార్ట్‌ను చిత్రీకరిస్తోంది. మేకర్స్ విడుదల చేసిన పోస్టర్‌లో వరుణ్‌తేజ్ చేతిలో తుపాకీతో కాకినాడ ఓడరేవులో క్రూయిజ్ షిప్ ముందు నిలబడి కనిపించారు. పిరియాడికల్ బ్యాక్‌డ్రాప్ సాగే ఈ సినిమాలో వరుణ్‌తేజ్ డిఫరెంట్ మేకోవర్‌లలో కనిపించనున్నారు. మీనాక్షిచౌదరి, నోరాఫతేహీ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పనిచేస్తున్నారు. జివి ప్రకాష్‌కుమార్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఎ.కిషోర్‌కుమార్ డీవోపీ పని చేస్తుండగా, కార్తీక్ శ్రీనివాస్ ఆర్ఎడిటర్. తారాగణం: వరుణ్‌తేజ్, నోరాఫతేహి, మీనాక్షిచౌదరి, నవీన్‌చంద్ర, సలోని, అజయ్‌ఘోష్, కన్నడకిషోర్, రవీంద్ర విజయ్, పి.రవిశంకర్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: కరుణకుమార్, నిర్మాతలు: డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల రజనీ తాళ్లూరి బ్యానర్లు: వైర ఎంటర్టైన్మెంట్, ఎస్ఆర్‌టి ఎంటర్టైన్మెంట్స్, సంగీతం: జి.వి. ప్రకాష్‌కుమార్, డీవోపీ: ఎకిషోర్‌కుమార్, ఎడిటర్: కార్తీకశ్రీనివాస్ ఆర్, ప్రొడక్షన్ డిజైనర్: కిరణ్ కుమార్ మన్నె, సీఈఓ: ఈవీవీ సతీష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఆర్కే జానా, ప్రశాంత్ మండవ, సాగర్, కాస్ట్యూమ్స్: కిలారి లక్ష్మి, పీఆర్వో: వంశీ–శేఖర్, మార్కెటింగ్: హ్యాష్‌ట్యాగ్ మీడియా.



# నేషనల్ కాన్ఫరెన్స్‌లో నేతల తిరుగుబాటు

## కాంగ్రెస్‌తో పొత్తు ప్రభావం

**శ్రీనగర్, ఆగస్టు 24:** జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్న వేళ.. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలో టికెట్ల కేటాయింపు మొదలైంది. దీంతో పార్టీలోని పలువురు నేతల్లో అసమ్మతి ఎగసిపడుతుంది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ పొత్తు పెట్టుకుంది. దీంతో పలు సీట్లు కాంగ్రెస్ పార్టీకి కేటాయించింది. ఈ నేపథ్యంలో సీట్లు దక్కని నేషనల్ కాన్ఫరెన్స్‌లోని పలువురు నేతలు తిరుగుబాటు బావుటా ఎగురవేసేందుకు సిద్ధమయ్యారు. దాంతో ఆపార్టీకిరాజీనామా చేసి స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోదిగాలని వారంతా నిర్ణయించుకున్నారు. చీనాబ్ వ్యాలీతోపాటు బనిహాల్ ప్రాంతాల్లోని పలువురు కీలకనేతలు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల వేళ ఈ పరి ణామం నేషనల్ కాన్ఫరెన్స్ అగ్రనాయకత్వానికి పెద్ద తలనొప్పిగా మారింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలు 60-30 స్థానాల్లో



అభ్యర్థులను బరిలో దింపాలని ఒప్పందం చేసుకున్నాయి. దీంతో నేషనల్ కాన్ఫరెన్స్ వదులుకున్న స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బరిలో దింపుతుంది. అలాంటి వేళ.. నేషనల్ కాన్ఫరెన్స్‌లోని పలు వురు కీలక నేతలు పార్టీని వీడాలని నిర్ణయించారు. అదీకాక.. కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలు ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలన్న సంగతి అందరికి తెలిసిందే. ఇక ఈ ఎన్నికల్లో బిజెపిని ఓడించేందుకు ఇతర రాజకీయ పార్టీలతో పొత్తు పెట్టుకుంటామని ఇప్పటికే నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు, మాజీ సిఎం ఒమర్ అబ్దుల్లా.. తన ఎన్నికల మేనిఫెస్టో విడుదల వేళ ప్రకటించిన విషయం విదితమే. జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీకి దాదాపు దశాబ్దం తర్వాత జరుగుతున్న ఎన్నికలు ఇవి. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జరుగుతున్న తొలి ఎన్నికలు కావడంతో.. అన్ని రాజకీయ పార్టీలు అభ్యర్థులను బరిలో నిలిపేందుకు తీవ్ర ఆసక్తిని కనబరుస్తున్నాయి. మొత్తం 90స్థానాలున్న జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీకి మూడు దశల్లో ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికల ఫలితాలు అక్టోబరు 4వ తేదీన వెలువడనున్నాయి. తొలి దశ పోలింగ్‌కు సంబంధించిన ఎన్నికల నోటిఫికేషన్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే విడుదల చేసిన సంగతి తెలిసిందే.

# ఇండియా సరిహద్దులో బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు మాజీ జడ్జి అరెస్ట్

**ఢాకా, ఆగస్టు 24:** ఇండియా సరిహద్దులో బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని ఆ దేశ సైనికులు అదుపులోకి తీసుకున్నారు. సిల్హెట్ వద్ద దేశం దాటేందుకు మాజీ జడ్జి షంషుద్దీన్ చౌదురి మాణిక్ ప్రయత్నించినట్లుగా స్థానిక మీడియా తెలిపింది. సిల్హెట్‌లోని కనైఘాట్ సరిహద్దు మీదుగా భారత్‌కు వెళ్లేందుకు ప్రయత్నించిన షంషుద్దీన్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సైనిక ఉన్నతాధికారులు తాజాగా వెల్లడించారు. కాగా అవామీ లీగ్ నాయకుడు ఫిరోజ్‌ను అతని నివాసంలో అరెస్టు చేశారు. బంగ్లాదేశ్



మాజీ ప్రధాని షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోవడంతో అక్కడ తాత్కాలిక ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. నోబెల్ గ్రహీత మహ్మద్ యూనస్ ఆగస్టు 8న తాత్కాలిక ప్రభుత్వ సలహాదారుగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం హసీనా ప్రభుత్వంలో పనిచేసిన మాజీ విదేశాంగ మంత్రి హసన్ మహమూద్, మాజీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దీపూ మోని, పలువురు ఉన్నతాధికారులను సైనికులు అదుపులోకి తీసుకున్నారు. అవామీలీగ్ పార్టీకి చెందిన నాయకుల ప్రాణాలకు ముప్పు ఉండడంతో వారు సైనిక స్థావరాల్లో ఆశ్రయం పొందుతున్నట్లుగా అధికారులు పేర్కొన్నారు. కాగా మాజీ న్యాయశాఖ మంత్రి అనిసుల్ హుక్, మాజీ ప్రధాని సలహాదారు సల్మాన్ ఎఫ్ రహ్మా ఢాకా నుంచి పారిపోవడానికి ప్రయత్నించడంతో సైనికులు వారిని అరెస్టు చేశారు. ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను చట్టబద్ధంగా తమ దేశానికి అప్పగించాలంటూ గత కొన్ని రోజులుగా బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ భారత ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది. హసీనాపై హత్య అభియోగాలు సహా పలు కేసులు నమోదయ్యాయి. ఈ విషయంలో విచారణ జరిపేందుకు ఆమెను తమకు అప్పగించాలని తాజాగా బిఎన్‌పి సెక్రటరీ జనరల్ మీర్జా ఫక్రుల్ ఇస్లామ్ ఆలంగిర్ డిమాండ్ చేశారు.



# ఆమోదనీయ నేతగా ప్రధాని మోడీ

## ఇప్సాస్ ఇండియాబస్ సర్వేలో 70% రేటింగ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** ప్రధానిమోడీ అన్నివిధాలా సమర్థుడైన ప్రధాన మంత్రి అని దేశంలో 70శాతం మంది ఆమోదం తెలిపారు. ఇప్సాస్ ఇండియాబస్ పిఎం అప్రూవల్ రేటింగ్ సర్వే ఆగస్టు నెలకుగాను నిర్వహించిన సర్వేలో ప్రధాని మోడీకే 70శాతం మంది ఓటు వేసారు. గత మేనెలలో కూడా ఇదేవిధంగా ఆయనకు రేటింగ్స్ ఆమోదం లభించింది. ప్రధానిగా మోడీ పనితీరుకే ఎక్కువ మంది మార్కులు వేసారు. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ మోడీ పాపులారిటీ ఎక్కడా తగ్గలేదు. ప్రత్యేకించి ఉత్తరభారతావని లో ప్రథమ శ్రేణి నగరాల్లో మరింతగా ఉన్నట్లు తేలింది. కేవలం రెండునెలలు మాత్రమే అయి నందున ఈ సర్వేలో పాలనాపరంగానే ఎక్కువ మార్కులు లభించాయి. అందులోనూ కొన్ని ప్రాంతాల్లో అంటే విద్య, పరిశుభ్రత, హెల్త్‌కేర్ రంగాల్లో చేపట్టిన మార్పులు సంస్కరణలకు మోడీకే ఎక్కువ మార్కులు వచ్చాయి. అయితే దక్షిణాదిజోన్‌లో ప్రధానిమోడీకి తక్కువ రేటింగ్ వచ్చిందని రేటింగ్ ఏజెన్సీ వెల్లడించింది. మేనెలలో నిర్వహించిన సర్వేలో మోడీకి 70శాతం మార్కులు వచ్చాయి. సర్వేలో పాలొనగన్న అభ్యర్తులంతా కూడా ప్రధానిగా ఆయన అవిరళ కృషిచేస్తున్నట్లు మెచ్చుకున్నారు. అద రీతిలో ఆయన పాపులారిటీ పెరుగుతూ వచినచంది. ఇప్సాస్ రేటింగ్‌సర్వే మేనెలలో నిర్వహించిన సర్వేలో కూడా ఇదే తీరులో 70శాతం ఆమోదం పలికారు. ఇప్పటికీ ప్రధానిమోడీ అద్భుతమైన కృషిచేస్తున్నారని తమకు ఎక్కువ రేటింగ్ మార్కులు వచ్చాయని సంస్థ వెల్లడించింది. ఆగస్టు నెలలో నిర్వహించిన ఇప్సాస్ సర్వేలో కూడా మోడీ పట్ల ప్రజలు ఎక్కువ మొగ్గు చూపించారు. మేనెలకంటేకూడా ఎక్కువ రేటింగ్ వచ్చిందనిచెపుతోంది. ఆగస్టులో నిర్వ హించిన సర్వేతో మోడీకి ప్రజల మద్దతు ఘనం గానే ఉన్నట్లు తెలుస్తోంది. దక్షిణాదిలో మాత్రం మరికొంత మెరుగుపడాల్సిన అవసరం ఉందని సర్వేసంస్థ ప్రస్తావించింది.

# కోల్‌కతా అత్యాచార నిందితుడికి పాలిగ్రాఫ్ పరీక్ష!







**కోల్‌కతా, ఆగస్టు 24:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచార ఘటనలో సిబిఐ దర్యాప్తు ముమ్మరం చేసింది. కోర్టు ఆదేశాల మేరకు ఈ కేసు నిందితుడు సంజయ్‌రాయ్ సహా మరో ఆరుగురికి పాలిగ్రాఫ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. నిందితుడు సంజయ్ ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా జైల్లో ఉండగా అక్కడే లై డిటెక్టర్ పరీక్ష చేపట్టారు. ఇక, ఈ కేసులో ఆర్‌జికర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపల్ సందీప్‌ఘోష్, బాధితురాలిపై హత్యాచార ఘటన చోటుచేసుకున్న రోజు డ్యూటీలో ఉన్న మరో నలుగురు వైద్యులు, మరో సివిల్ వాలంటీర్‌కు కూడా నేడు పాలిగ్రాఫ్ పరీక్ష నిర్వహి స్తున్నారు. ఇందుకోసం ఢిల్లీ నుంచి సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ బృందం కోల్‌కతా చేరుకుంది. ప్రస్తుతం ఈ పరీక్షలు కొనసాగుతున్నాయి. పాలిగ్రాఫ్ టెస్టునే లై డిటెక్టర్ అని కూడా పేర్కొంటున్నారు. దర్యాప్తు అధికారులు ప్రశ్నిస్తున్నప్పుడు నిందితులు నిజాలు చెబుతున్నారా లేదా అబద్ధమాడుతున్నారా? అనే విషయాన్ని దీని ద్వారా గుర్తించవచ్చు. ఇందులో ఎటువంటి ఔషధాలు, మత్తు మందులు వినియోగించరు. కేవలం వ్యక్తి శరీరానికి కార్డియో కఫ్‌లు లేదా తేలికపాటి ఎలక్ట్రోడ్‌లతోపాటు ఇతర పరికరాలు మాత్రమే అమర్చుతారు. వీటితో ఆ వ్యక్తి బిపి, శ్వాసక్రియ రేటును పర్యవేక్షిస్తారు. నిందితుడు సమాధానాలు చెప్పే సమయంలో వారి శరీరం ఎలా స్పందిస్తుందో వీటివల్ల తెలుసుకోవచ్చు. ఒకవేళ నిందితుడు అబద్ధం చెప్పినప్పుడు అతడి శరీరంలో మార్పులు కనబడతాయి. ముఖ్యంగా బిపి, శ్వాసక్రియ రేటు మారుతుంది. తద్వారా నిందితుడు చెప్పేది వాస్తవమా? కాదా? అని వాటికిచ్చిన నంబర్ ఆధారంగా దర్యాప్తు అధికారులు గ్రహిస్తారు. అయితే ఇందులో వ్యక్తి వాస్తవాలను దాచేందుకు ఆస్కారం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇటువంటి పరీక్షను 19వ శతాబ్దంలో ఓ ఇటలీ క్రిమినాలజిస్ట్ తొలిసారి వినియోగించినట్లు నివేదికలను బట్టి తెలుస్తోంది.

### సందీప్‌ఘోష్ పై సిబిఐ కేసు నమోదు

ఆర్జీకార్ వైద్యకళాశాల ఆసుపత్రి మాజీ ప్రిన్సిపల్ సందీప్‌ఘోష్‌పై కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ కేసునమోదుచేసింది. కోల్‌కత్తా హైకోర్టు ఇప్పటికే దర్యాప్తుచేస్తున్న సిట్‌నుంచి సిబిఐకి దర్యాప్తు అప్పగిస్తూ ఆదేశాలు జారీచేయడంతో సిబిఐ తాజా కేసునమోదుచేసింది. ఘోష్ హయాంలో కళాశాలలో అనేక ఆర్థికపరమైన అవకతవకలు జరిగాయని ఆయనపై అభియోగాలు ఆరోపణలు వెల్లువెత్తాయి. అప్పటి డిప్యూటి సూపరింటెండెంట్ స్వయంగా ఉన్నతాధికారులకు ఫిర్యాదులుచేసారు కూడా. ఆర్జీకర్ వైద్యకళాశాల ఆసుపత్రి మాజీ డిప్యూటి సూపరింటెండెంట్ అఖ్తర్ ఆలీ ఫిర్యాదులమేరకు సిట్ దర్యాప్తుచేపట్టిన సంగతి తెలిసిందే. ఇపుడు హైకోర్టు ఆదేశాలతో సిబిఐ దర్యాప్తునుప్రారంభించింది. కాగా ఘోష్ కళాశాల ప్రిన్సిపాల్‌గా రాజీనామాచేసిన సంగతి తెలిసిందే. 31 ఏళ్ల పిజి విద్యార్థినిపై హత్యాచారం కేసు దరిమిలా వెల్లువెత్తిన నిరసనల నేపథ్యంలో ఆయన రాజీనామాచేసారు. అయితే ఆ తర్వాత రెండురోజులకే మరో కళాశాలలో ఉన్నతపదవిలో నియమించడంపై హైకోర్టు, సుప్రీంకోర్టులు కూడా చురకలువేసాయి. దీనితో ఆయన్ను హత్యాచారం కేసు పరంగా విచారిస్తున్న సిబిఐ కొత్తగా ఆయన ప్రిన్సిపాల్‌గా ఉన్న కాలంలో కొనసాగించిన అవినీతి, అవకతవకలపైనా దర్యాప్తు చేస్తోంది.

# మోడీ ఉక్రెయిన్ పర్యటనపై అమెరికా స్పందన



**వాషింగ్టన్, ఆగస్టు 24:** భారత ప్రధాని నరేంద్ర మోడీ ఉక్రెయిన్ పర్యటనపై వైట్‌హౌస్ స్పందించింది. ఈ పర్యటనతో శాంతి కోసం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చేస్తున్న ప్రయత్నాలకు అనుగుణంగా ఫలితం రావాలని ఆకాంక్షించింది. ఇది ఎంతో ముఖ్యమైనదని ప్రపంచ దేశాలు మోడీ పర్యటనపై ఆసక్తి కనబరుస్తున్నాయని పేర్కొంది. ఈ పర్యటన ద్వారా రష్యా, ఉక్రెయిన్ సంఘర్షణకు ముగింపు పలికినట్టయితే.. అది బాగా ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నామని అమెరికా సెక్యూరిటీ కౌన్సిల్ అధికార ప్రతినిధి జాన్ కిర్బీ వెల్లడించారు. శుక్రవారం ఉదయం ఉక్రెయిన్ రాజధాని కీవ్ చేరుకున్న మోడీ ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీతో భేటీ అయ్యారు. ఉక్రెయిన్‌లో శాంతి పునఃస్థాపన కోసం జరిగే ప్రతీ ప్రయత్నంలో క్రియాశీలక పాత్ర పోషించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఉద్ఘాటించారు. ఇంకెంతమాత్రమూ సమయం వృథా చేయకుండా కూర్చొని మాట్లాడుకోవాలని, యుద్ధానికి ముగింపు పలకాలని రష్యా, ఉక్రెయిన్‌లకు పిలుపునిచ్చారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం విషయంలో భారత్ తటస్థంగా కాకుండా, శాంతివైపు ఉందని మోడీ చెప్పారు. వాణిజ్యం, రక్షణ, ఆరోగ్యసేవలు, ఔషధాలు, వ్యవసాయం, విద్య వంటి రంగాల గురించి అడిగితెలుసుకున్నారు. మోడీ-జెలెన్‌స్కీలమధ్య జరిగిన చర్చల గురించి విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్ మీడియాతో మాట్లాడారు. ప్రాంతీయంగా శాంతి, సుస్థిరతల స్థాపన జరిగేలా వినూత్న పరిష్కార మార్గాన్ని కనుగొనేందుకు రష్యా, ఉక్రెయిన్ పరస్పరం చర్చలు జరుపుకోవాల్సిన ఆవశ్యక తను జెలెన్‌స్కీకి మోడీ నొక్కి చెప్పారని తెలి పారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత్ శాశ్వత సభ్యత్వానికి ఉక్రెయిన్ మద్దతు పలికినట్లు పేర్కొన్నారు. కాగా గత నెలలో మాస్కో వెళ్లిన మోడీ రష్యా ఉక్రెయిన్ యుద్ధం గురించి అధ్యక్షుడుపుతిన్‌తో చర్చలు జరిపారు. యుద్ధక్షేత్రంలో ఏ సమస్యకూ పరిష్కారం దొరకదని, చర్చలు, దౌత్యం ద్వారానే దేనికైనా పరిష్కారం లభిస్తుందని ఆయనకు తెలిపారు. ఇంకెంత మాత్రం సమయం వృథా చేయకుండా చర్చల దిశగా అడుగు ముందుకు వేయాలని సూచించారు.

# అసోం అత్యాచార ఘటన.. తప్పించుకోబోయి నిందితుడు మృతి

**గువాహటి, ఆగస్టు 24:** అస్సాంలో పదోతరగతి చదువుతున్న బాలికపై ముగ్గురు మృగాళ్లు సామూహిక అత్యాచారానికి పాల్పడిన కేసులో అనూహ్య పరిణామం చోటుచేసుకొంది. ప్రధాన నిందితుడు తఫజుల్ ఇస్లాంను అరెస్టు చేసిన పోలీసులు శుక్రవారం దర్యాప్తులో భాగంగా అతడిని ఘటనా స్థలానికి తీసుకువెళ్లారు. దర్యాప్తు చేస్తుండగా నిందితుడు ప్రాణభయంతో తప్పించుకునే ప్రయత్నంలో చెరువులోకి దూకాడు. పోలీసులు రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి నిందితుడిని బయటకు తీయడానికి ప్రయత్నించారు. రెండు గంటల అనంతరం రెస్క్యూ బృందం నిందితుడి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుంది. అస్సాంలోని నాగావ్ జిల్లాకు చెందిన ఓ బాలిక (14) ట్యూషన్ అనంతరం సైకిల్‌పై ఇంటికి బయల్దేరింది. ఆ దారిలో బైక్‌పై వచ్చిన ముగ్గురు వ్యక్తులు ఆమెను అడ్డగించి సమీపంలోని చెరువు వద్దకు లాక్కెళ్లి అత్యాచారానికి పాల్పడి పారిపోయారు. గాయాలపాలై, అపస్మారకస్థితిలో పడి ఉన్న బాలికను స్థానికులు గమనించి రక్షించారు. ప్రాణాలతో బయటపడిన బాధితురాలు ప్రస్తుతం నాగావ్ జిల్లాలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈ దారుణ ఘటనకు పాల్పడిన నిందితులను అరెస్టు చేయాలని, మహిళలు, బాలికకు మెరుగైన భద్రత కల్పించాలని స్థానికులు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. ఈ ఘటనతో ప్రమేయమున్న మరో ఇద్దరు నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ పేర్కొన్నారు.

# బుల్డోజర్ న్యాయం సమర్ధనీయం కాదు: ప్రియాంకగాంధీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** మధ్యప్రదేశ్‌లోని ఛత్తాపూర్ జిల్లాలో జరిగిన నిరసనల్లో పాల్గొన వ్యక్తి ఇంటిని బుల్డోజర్‌తో కూల్చివేయడంపై కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ మండపడ్డారు. బుల్డోజర్‌తో న్యాయం ఆమోదయోగ్యం కాదని, వెంటనే ఆపేయాలని ఎక్స్ వేదికగా పోస్టు చేసారు. నేరారోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి నేరంచేస్తే కోర్టు వారిని శిక్షిస్తుందని, ఆరోపణలు మోపిన వెంటనే ఆ వ్యక్తిని శిక్షించడం, వారి ఇంటిని కూల్చేయడం అంటే అది చట్టాన్ని పాటించకపోవడం చట్టాన్ని కాపాడే వారికి ఉల్లంఘించేవారికి మధ్య చాలా వ్యత్యాసం ఉంటుంద న్నారు. ప్రభుత్వాలు నేరస్థుల్లా ప్రవర్తించకూడదని, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, మానవత్వం వీటిని పాటించాలని, రాజధర్మం నెరవేర్చలేని వారుప్రజాశ్రేయస్సుకు దేశ సంరక్షణకు పనిచేయలేరని అన్నారు. ఇటీవలే ఒక ఆధానయత్మికవేత్త ఆరోపణలకు నిరసనగా ఛత్తాపూర్ జిల్లాలో నిరసనప్రదర్శనలు జరిగాయి. నిరసన సమయంలో పలు హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలకు కారణమైన ఒకవ్యక్తి ఇంటిని బుల్డోజర్‌తో కూల్చేయడం గమనార్హం. ఇక నిరసనల్లో ఇద్దరు పోలీసులకు గాయాలవడంతో పాటు పలు వాహనాలు దెబ్బతిన్నాయని పోలీసులు తెలిపారు. నిరసనలో పాల్గొన్న 150 మందిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.



# జల్నా ఫ్యాక్టరీలో బాయిలర్ పేలుడు

## 22 మంది కార్మికులకు గాయాలు ముగ్గురి పరిస్థితి విషమం



**జల్నా(మహారాష్ట్ర), ఆగస్టు 24:** జల్నానగరంలోని ఎంఐడిసి ప్రాంతంలో ఉన్న ఒక ఫ్యాక్టరీలో బాయిలర్ పేలిపోవడంతో 22 మంది కార్మికులకు తీవ్రగాయాలయ్యాయి. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. గజ్‌కేసరి స్టీల్‌మిలులలో ఈ పేలుడు సంభవించింది. మధ్యాహ్నం వేళలో జరగడంతో సకాలంలోనే అక్కడికి అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు వెళ్లారు. ఈ పేలుడులో కొంతమేర వేడెక్కిన ఇనుపసామగ్రి కార్మికులపై పడింది. ముగ్గురు కార్మికులను ఛత్రపతి శంభాజీనగర్ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. వారి పరిస్థితి విషమంగానే ఉన్నట్లు తేలింది. తుక్కునుంచి ఫ్యాక్టరీ ఇనుప కడ్డీలను తయారుచేస్తోంది.

హటాత్తుగా జరిగిన ఈ ప్రమాదం ఎవ్వరూ ఊహించనిదని ప్రత్యక్ష సాక్షులు చెపుతున్నారు. పోలీసులు గాయపడిన కార్మికుల నుంచి వాంగ్మూలాలు తీసుకుంటున్నారు. కంపెనీ యజమానిపై న్యాయపరంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ తెలిపారు.

# బంగ్లాలో రాజకీయ అనిశ్చితి వేళ..

## భారీ వరదలు: 15 మంది మృతి, 11 జిల్లాలపై తీవ్ర ప్రభావం



**ఢాకా, ఆగస్టు 24:** రాజకీయంగా అనిశ్చితి ఎదుర్కొంటున్న బంగ్లాదేశ్‌పై మరో పిడుగు పడింది. ప్రకృతి ప్రకోపానికి పొరుగు దేశం అతలాకుతలం అవుతోంది. భారీ వరదలు పోటెత్తుతుండడంతో లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. సుమారు 50 లక్షల మంది ప్రజలు వరదల్లో చిక్కుకుపోగా, దాదాపు 15 మంది మరణించినట్లుగా స్థానిక మీడియా పేర్కొంది. సుమారు 5 నదులు కట్టలు తెగి పొంగిపొర్లుతున్నాయి. దీనివల్ల 11 జిల్లాలపై తీవ్ర ప్రభావం పడినట్లు అధికారులు వెల్లడించారు. 'మూడు దశాబ్దాల్లో దేశం చూసిన అత్యంత దారుణమైన వరదలు ఇవే. దేశవ్యాప్తంగా ప్రజలు వరదల్లో చిక్కుకుపోయారు. వర్షాలు కొనసాగుతుండటం వల్ల పరిస్థితులు మరింత దిగజారే అవకాశం ఉంది' అని వాతావారణ మార్పుల డైరెక్టర్ లియాకత్ అలీ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కాగా ప్రభుత్వం వరదల్లో చిక్కుకున్న ప్రజలకు సహాయక చర్యలు అందిస్తోంది. వరద బాధితుల కోసం ఆహారం, అత్యవసర వైద్య సేవలు అందించడానికి 3,176 షెల్టర్లను, 639 వైద్య బృందాలను నియమించినట్లుగా అధికారులు పేర్కొన్నారు. అయితే వీధుల్లో భారీగా వరదనీరు చేరడంతో సహాయక చర్యలకు అంతరాయం ఏర్పడుతున్నదని, అత్యవసర వస్తువుల రవాణా క్లిష్టతరంగా మారిందని తెలిపారు. ఇటీవల దేశంలో నెలకొన్న ఘోరమైన రాజకీయ నిరసనలు, హింస వల్ల ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి దేశం విడిచివెళ్లారు. ప్రస్తుతం ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. నోబెల్ బహుమతి గ్రహీత యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం అధికారం చేపట్టింది.

# పుణే ఫౌద్‌లో కుప్పకూలిన ప్రైవేటు హెలికాప్టర్

**పూణె, ఆగస్టు 24:** నగరానికి సమీపంలోని ఫౌద్ వద్ద ప్రైవేటు హెలికాప్టర్ ఒకటి కూలిపోయింది. నలుగురుతో వెళుతున్న ఈ హెలికాప్టర్ హటాత్తుగా గింగిరాలు తిరుగుతూ కూలిపోవ డంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎడబ్ల్యు 139 జుహు ముంబయినుంచి పైకి లేచింది. ముంబయినుంచి హైదరాబాద్‌కు రావాల్సి ఉన్న ఈ హెలికాప్టర్ మార్గమధ్యంలోనే ఫౌద్ వద్ద కూలిపోయింది. అయితే ఈప్రమాదంలో ఎలాంటి ప్రాణహాని జరగలేదని, కెప్టెన్ ఆనంద్‌కు కొంతమేరగాయాలయ్యాయని, సదర్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు పోలీసులు తెలిపారు. గ్లోబల్ వెక్ట్రా హెలికార్ప్ కంపెనీ ఈ హెలికాప్టర్ సర్వీసులు నడుపు తోంది. కెప్టెన్‌ను ఆసుపత్రిలో చేర్చామని మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని కంపెనీ వెల్లడించింది. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తుచేయాల్సి ఉందని కంపెనీ ప్రతినిధి తెలిపారు. అలాగే గడచిన మేనెలలో కూడా ప్రైవేటు హెలికాప్టర్ కూడా ఒకటి ఇదే తరహా ప్రమాదానికి లోనయింది. శివసేన డిప్యూటి నేత సుష్మ అంధారేను పికప్‌చేసుకునేందుకు వచ్చిన హెలికాప్టర్ హటాత్తుగా కూలింది. కాప్టర్ పైలట్ ప్రమాదానికి ముందే కిందకు దూకేయడంతో ప్రాణాపాయంనుంచి తప్పించుకున్నారు. కాగా పశ్చిమ మహారాష్ట్రలోని పూణె, సతారా జిల్లాలకు ఒక మోస్తరునుంచి భారీ వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణశాఖ హెచ్చరించింది. ఆరెంజ్ హెచ్చరికలను కూడా జారీచేసింది. మధ్య అరేబియా సముద్ర ప్రాంతంలో అల్పపీడన వాతావరణం అలుముకుంది. మహారాష్ట్ర తీరం వెంబడి ఈ హెచ్చరికలుండటంతో రానున్న 48 గంటల్లో మహారాష్ట్రలోని ఎక్కువ ప్రాంతాల్లో ఒకమోస్తరునుంచి భారీ వర్షాలు కురుస్తాయని చెపుతున్నారు.



# ఢిల్లీలో భారీ వర్షాలు:పార్కులోని వరదనీటిలో మునిగి బాలుని మృతి

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** ఢిల్లీలో కురుస్తున్న భారీ వర్షాలకుగాను అమన్‌విహార్‌పోలీస్ స్టేషన్ పరిధిలోని రోహిణి సెక్టార్‌లో డిడిఎ పార్కువద్ద ఒక వర్షపునీటి గుంతలోపడి ఏడేళ్ల బాలుడు ప్రమాదకర పరిస్థితిని తెచ్చుకున్నాడు. తరుణ్ అనే ఈ బాలుడు వర్షపునీటిధాటికి ఒక గుంతలో పడిపోయాడు. బాలుడి పరిస్థితి వెంటనే తెలుసుకున్న ఆప్రాంత పోలీసులు ఆప్రాంతానికి హుటాహుటిన వెళ్లి బాలుడిని రక్షించి ఆసుపత్రికి తీసుకునివెళ్లారు. అయితే వైద్యులు పరీక్షించి బాలుడు చనిపోయాడని నిర్ధారించారు. పార్కులో వర్షపునీరు పేరుకునిపోయి ఒక చెరువులాగా తయారయింది. ఈ చెరువులోనికే తరుణ్



ముందు కొట్టుకునిపోయాడని, అందువల్లనే చెరువులో మునిగిపోతున్న తరుణంలోనే తమకు అందిన ఫిర్యాదుతో అప్రమత్తం అయినట్లు పోలీసులు తెలిపారు. బాలుడి మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఆసుపత్రికి తరలించామని, ఇందుకు సంబంధించి తగిన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. అమన్ విహార్‌లో ఈబాలుడు నివసిస్తున్నాడని, ఆరో తరగతి చదువుతున్నట్లు తెలిపారు. ఆతని తండ్రి ఒక గార్మెంట్ ఫ్యాక్టరీలో పనిచేస్తాడని, తల్లిగృహిణి అని పోలీసులు వివరాలు సేకరించారు. 12 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఛాత్‌ఘాట్‌వద్ద జిల్లాపార్కులో వర్షపునీరు ఎక్కువ రావడంతో అక్కడ ఒక చెరువు తయారయింది. పార్కులో వేసిన కాంక్రీటు బెంచ్‌లు కూడా ఈ వర్షపునీటిలో మునిగిపోయాయి. అయితే ప్రమాదాన్ని పసిగట్టి ఈ చెరువుచుట్టూ కంచెనిర్మించారు. ఈ చెరువు సమీపానికి ఎవ్వరూ వెళ్లవద్దని హెచ్చరికలు కూడా మున్సిపల్ అధికారులు చేస్తున్నారు. కానీ ఏడెనిమిది మంది చిన్నపిల్లలు ఈ హెచ్చరికలను బేఖాతరుచేసి చెరువులోకి వెళుతున్నారని అధికారులు తెలిపారు. పార్కులో పనిచేసే గార్డు చెరువులో మునిగిపోయిన బాలుడిని గుర్తించి ఫిర్యాదుచేసాడని పోలీసులు తెలిపారు. బాలుడు పార్కులోకి వెళ్లిన విషయం కుటుంబానికి తెలియదని ఆ బాలుడి బంధువు జస్వంత్‌సింగ్ తెలిపారు. ఇలాంటి చెరువులపట్ల తగిన రక్షణ చర్యలు తీసుకోవడంలేదని అధికారులపై బాలుడి కుటుంబం ఆగ్రహం వ్యక్తంచేసింది. సరైన హెచ్చరికలతో బోర్డులు ఏర్పాటుచేయాలని, పార్కులో అనునిత్యం పర్యవేక్షణ ఉండాలని వారు కోరుతున్నారు.

# ప్రధాని, సిఎంలను ప్రశంసించిందని ట్రిపుల్ తలాక్

**లక్నో, ఆగస్టు 24:** రాష్ట్రంలోని బహ్‌రైచ్ జిల్లాలో అర్షద్‌తో 19 ఏళ్ల మరియం షరీఫ్‌కు ఇటీవలే వివాహం అయింది. ఆ జంట తాజాగా అయోధ్యలో పర్యటించింది. ఈ సందర్భంగా అయోధ్యలో జరిగిన అభివృద్ధి రామాలయ నిర్మాణం, నగరాభివృద్ధిపట్ల సంతోషం వ్యక్తం చేసింది. ఆక్రమంలో ప్రధాని నరేంద్రమోడీతో పాటు యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్‌లను ప్రశంసించింది. ప్రధానిగా దేశానికి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి యోగి చేస్తున్న సేవలను ఆమె కీర్తించింది. దీనితో బహ్‌రైచ్‌లోని అత్తింటికి చేరుకున్న తర్వాత ఆమెకు కష్టాలు ఆరంభం అయ్యాయి. ప్రధాని, సీఎంలను ప్రస్తుతించడంపట్ల ఆమె భర్తఅర్షద్ సహించలేకపోయాడు. ఇదే విషయం ఆతడు తన కుటుంబసభ్యులకు తెలిపాడు. దాంతో ఆమె కష్టాలు మరింత అధికమయ్యాయి. ప్రధాని సీఎంలను ప్రశంసించడాన్ని సహించలేకపోయిన భర్త అర్షద్ ఆమెకు ట్రిపుల్ తలాక్ చెప్పాడు. అంతేకాకుండా వేడివేడి పప్పునుసైతం ఆమె ముఖంపై విసిరికొట్టాడు. అత్తా మామ, మరుదులు ఆడపడుచు ఇలా అత్తింటిలోని వారంతా ఒక్కటై ఆమెను హింసించడం ప్రారంభించారు. దీనితో ఆన్‌లైన్‌లో ఆమె మహిళా పోలీసులకు ఫిర్యాదు చేసింది. అలాగే సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు సైతం ఆన్‌లైన్‌లో ఫిర్యాదుచేసింది. అలా అత్తింటివారిపై పోలీసులు కేసు నమోదు చేసారు. అనంతరం వారిని అరెస్టు చేసి జైలుకు తరలించినట్లు బహ్‌రైచ్ జిల్లా ఎస్పీ విరుద్ శుక్లా వెల్లడించారు.



# నల్ల మందు పేలుడుతో భార్యభర్తలు మృతి

## ప్రాణాపాయస్థితిలో బాలుడు

**గంగవరం,ఆగస్టు 24, ప్రభాతవార్త :** పవిత్రమైన శుక్రవారం వేళ తమ బిడ్డతో కలిసి దైవ ప్రార్థన చేశారు.ఆ రాత్రే వారి పాలిట కాలరాత్రిగా మారుతుందని ఎవరూ ఊహించలేక పోయారు.తమ బిడ్డతో ఇంట్లో ఆనందంగా గడుపుతుంటే ఊహించని రీతిలో ఇంట్లో నిల్వ ఉంచిన నల్లమందు డంప్ ఆకస్మికంగా పేలిపోయింది.కారణాలు ఏ విధంగా జరిగిందని సంబంధిత అధికారులు పరీక్షలు నిర్వహిస్తున్నారు.ఖాదర్‌బాషా నిర్లక్ష్యంతో తాను నిర్వహించే టపాకాయల వ్యాపారానికి సంబంధించి నల్లమందు డంప్‌ను తన ఇంట్లో నిల్వ ఉంచుకోవడమే అతను చేసిన మొదటి తప్పు.ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా నల్లమందును తన ఇంట్లో ఉంచుకోవడంతో అతనితో పాటు అతని భార్య మృతి చెందడం,ఏ సంబంధం లేని పసిగుడ్డు అతని కుమారుడు తీవ్ర ప్రాణాపాయస్థితో ప్రాణాలు కొట్టుమిట్టాడుతున్న హృదయ విధారకమైన సంఘటన ఇది.వివరాల్లోకి..చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలం గంగవరం పంచాయతీ పరిధిలోని మారేడుపల్లె సమీపంలో పలమనేరు,శంకర్‌రాయల్‌పేట రహదారి పక్కన పసలమందలో నివాసముంటున్న ఖాదర్‌భాషా టపాకాయలు తయారు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.ఈ నేపథ్యంలో ఖాదర్‌భాషా తాను నివాసం ఉంటున్న ఇంట్లోనే భారీ ఎత్తున నల్లమందు సామాగ్రిని,టపాకాయలను అక్రమంగా నిల్వ ఉంచడంతో ప్రమాదవశాత్తు తాను నిల్వ ఉంచిన నల్ల మందు డంప్ ఆకస్మికంగా పేలడంతో ఖాదర్‌భాషా(40)తో సహా భార్య రిహానా(35),కుమారుడు నవాజ్‌భాషాలు మంటల్లో చిక్కుకుని తీవ్రంగా గాయపడ్డారు.తన ఇంటి పక్కనే హేమంత్‌కుమార్‌కు చెందిన పశువుల కొట్టంలో ఉన్న రూ.2 లక్షలు విలువ చేసే రెండు పాడి ఆవులు,రెండు దూడలు దుర్మరణం చెందగా ఇల్లు పూర్తిగా కుప్పకూలిపోయి దాదాపు రూ.20 లక్షలు ఆస్తి నష్టం సంభవించింది.విషయం తెలుసుకున్న వెంటనే గంగవరం అర్బన్ సిఐ బొడ్డు ప్రసాద్ సిబ్బందితో సంఘన స్థలాన్ని పరిశీలించి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించి,శిథిలాల కింద చిక్కుకున్న రిహానాను స్థానికుల సహాయంతో బయటకు తీసి,తీవ్రంగా గాయపడ్డ ఖాదర్‌భాషా,నవాజ్‌భాషాలను 108 వాహనంలో పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో క్షతగాత్రులను చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు..అక్కడ వైద్య పరీక్షలు చేసిన వైద్యులు పరిస్థితి మరింత విషమంగా ఉండడంతో తిరుపతి రూయాకి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ దంపతులు శనివారం ఉదయం మృతి చెందినట్లు సిఐ బొడ్డు ప్రసాద్ తెలిపిరు.సిఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



తెలంగాణ నుండి చిల్లకల్లుకు తరలిస్తున్న లిక్కర్‌ను స్వాధీనపర్చుకున్న స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ మణికంఠరెడ్డి

# చిల్లకల్లుకు రవాణా చేస్తున్న తెలంగాణ లిక్కర్ పట్టివేత

**జగ్గయ్యపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండల కేంద్రమైన చిల్లకల్లు గ్రామానికి కారులో రవాణా చేస్తున్న లిక్కర్‌ను స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సిబ్బంది శనివారం తనిఖీల్లో కనుగొన్నారు. 51.68 లీటర్ల పరిమాణం కలిగిన 288 మద్యం సీసాలను స్వాధీనపర్చుకున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ మణికంఠరెడ్డి తెలిపారు. చిల్లకల్లు గ్రామానికి చెందిన మల్లెల అనిల్ అను పేరుగల నిందితుడిని అరెస్ట్‌చేసి, ఫోన్‌పే ద్వారా లిక్కర్ విక్రయ డబ్బులు స్వీకరిస్తున్నట్లు తెలుసుకుని రెండు సెల్‌ఫోన్లు స్వాధీనపర్చుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఈనేరంలో ఇంకా ఎవరిపాత్ర అయినా ఉన్నదా అనే కోణంలో కూడా దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.



# వానపల్లిలో నిన్న హామీ.. నేడు అమలు

### - చంద్రబాబు హామీ మేరకు ఇద్దరికి ఎలక్ట్రిక్ స్కూటర్లు అందజేసిన కలెక్టర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 24, ప్రభాతవార్త:** కొత్తపేట మండలం వానపల్లి గ్రామసభలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని 12 గంటల్లోనే అమలు చేసి చూపించారు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్. శుక్రవారం జరిగిన వానపల్లి గ్రామసభలో కొత్తపేట మండలం వానపల్లి గ్రామ పంచాయతీ సంఘంపాలెంకు చెందిన ఇళ్ల భగవాన్ (దివ్యాంగుడు), కొత్తపేట మండలం వాడపాలెం గ్రామానికి చెందిన చింతపల్లి నాగమల్లేశ్వర కిరణ్‌లకు ఎలక్ట్రిక్ స్కూటర్లు ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ మేరకు శనివారం ఇద్దరు వ్యక్తులకు ఒక్కొక్కటి రూ.1.5లక్షల విలువ కలిగిన ఎలక్ట్రిక్ స్కూటర్లను కలెక్టర్ శనివారం అమలాపురం కలెక్టరేట్‌లో అందజేశారు. కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ మాట్లాడుతూ వీరిరువురికి జిల్లా రవాణా అధికారి ఆధ్వర్యంలో డ్రైవింగ్ పరీక్ష నిర్వహించి సక్రమంగా డ్రైవింగ్ చేస్తున్నారని నిర్ధారణకు వచ్చిన తర్వాత వారు కోరిన రంగు గల స్కూటర్లను అందజేయడం జరిగిదన్నారు. డ్రైవింగ్ చేసే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, రోడ్డు నియమాలను పాటించాలని సూచించారు. సీఎం చంద్రబాబు హామీ ఇచ్చిన మరుసటి రోజే వాహనాలను అందజేయడం సంతోషంగా ఉందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, కొత్తపేట రెవెన్యూ డివిజినల్ అధికారి జివివి సత్యనారాయణ, జిల్లా రవాణా అధికారి అశోక్ ప్రతాప్ పాల్గొన్నారు.



# అమరావతి రైతులతో సమావేశమైన ప్రపంచబ్యాంకు ప్రతినిధులు

విజయవాడ ఆగస్టు 24 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రపంచ బ్యాంకు ఏడీబీ ప్రతినిధులు ఈ రెండు బ్యాంకుల ప్రతినిధుల రాజధాని బృందం ఏపీ రాజధాని నగరం అమరావతిలో పర్యటించారు. నీరుకొండలోని ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో రాజధాని రైతులతో కొందరు ప్రతినిధులు భేటీ అయ్యారు. అమరావతి అభివృద్ధి భూ సమీకరణ జీవనోపాధి తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజధాని అభివృద్ధి పథంలో ఉండగా 2019 లో అధికారంలోకి వచ్చిన వైకాపా అమరావతిని సర్వనాశనం చేసింది. ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. మూడు రాజధానులకు వ్యతిరేకంగా మేం శాంతియుతంగా ఉద్యమించాం. అయినా వైకాంగ్రెస్ పార్టీ పా ప్రభుత్వం మాపై కక్షగట్టి సభ్యులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మిమ్మల్ని జైలుకు పంపించారా? అని అడిగారు. ఎంతమంది జైలుకు వెళ్లారన్న ప్రతినిదులు ప్రశ్నకు రైతులు సమాధానమిస్తూ దాదాపు 150 మంది వరకు వెళ్లారని చెప్పారు. జగన్ ప్రభుత్వ వైఖరి కారణంగా 250 మంది వరకు మానసిక క్షోభతో మరణించారని చెప్పారు. తాము ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపామన్నారు. మీరు సీఆర్డీఏకు స్వచ్ఛందంగానే భూములు ఇచ్చారా,ఎలాంటి రాజధానిని కోరుకుంటున్నారు, ప్రస్తుత ప్రభుత్వం అమరావతి నిర్మిస్తుందని నమ్మకం ఉందా.,అని బ్యాంకుల ప్రతినిధులు రైతులను ప్రశ్నించారు.

అమరావతి రాష్ట్రానికి మధ్యలో ఉందని, ఈ ప్రాంతం అన్ని విధాలా అనువైందని రైతులు తెలిపారు. రాజధానిలో గతంలో ఎలాంటి పంటలు పండేవి,ప్రస్తుతం నీటి వసతి ఎలా ఉంది? అని బ్యాంకుల ప్రతినిధులు అడిగారు. ప్రస్తుతం సేద్యం లేదు కదా? మీ జీవనోపాధి ఎలా? అని రైతులను ప్రశ్నించారు. తాము కౌలు పైనే ఆధారపడి జీవిస్తున్నామని వివరించారు. ప్రపంచ బ్యాంకు ఏడీబీ ప్రతినిధులు నిర్మాణంలో ఉన్న ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఏఐఎస్‌ల నివాస సముదాయాలను చూశారు. వాటి గురించి సీఆర్డీఏ ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నీరుకొండలోని ఎస్ఆర్ఎం, ఐనవోలులోని విట్ విశ్వవిద్యాలయాల ప్రాంగణాలకు వెళ్లారు. మరో బృందంలోని సభ్యులు రాజధానిలో రైల్వే అనుసంధానతను పరిశీలించారు. మంగళగిరి కృష్ణా కెనాల్ జంక్షన్ రైల్వే స్టేషన్లను చూశారు. ఒగారం పండే భూములను చంద్రబాబుపై నమ్మకంతోనే రాజధాని నిర్మాణానికి పైసా తీసుకోకుండా ఇచ్చాం.

బాబు మళ్లీ సీఎం కావడంతో అమరావతి అభివృద్ధికి రెక్కలొచ్చాయి. ఈ పరిస్థితుల్లో ప్రపంచ బ్యాంకు రుణం ఇచ్చేందుకు ముందుకొచ్చిందని తెలిసి సంతో షించాం . ఇది అమరావతి పునర్నిర్మా ణానికి ఎంతో ఉపయోగపడుతుంది. ఉదారంగా రుణ మిచ్చి అభివృద్ధికి తోడ్పడాలి అని రాజధాని రైతులు ప్రపంచ బ్యాంకు ఏడీబీ ప్రతినిధులను కోరారు.

# రూ.18లక్షల విలువైన 350 కేజిల గంజాయి పట్టివేత

### వ్యాన్ సీజ్ - ఇద్దరు వ్యక్తుల అరెస్టు, నిరంతరం వాహనాల తనిఖీని కొనసాగిస్తాం:ఎస్పీ పంకజ్‌కుమార్ మీనా

**చింతూరు ఆగస్టు24 ప్రభాతవార్త** గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయటానికి అవసరమైన చోట సిసికెమెరాల ఏర్పాటు చేస్తామని, చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి 24గంటలు వాహనాల తనిఖిని కొనసాగిస్తామని చింతూరు ఎయస్‌పి పంకజ్‌కుమార్ మీనా అన్నారు. మోతుగూడెం పోలీసు స్టేషన్ పరిధిలో రూ॥18 లక్షల విలువైన 350కేజిల గంజాయి పట్టు బడటంతో శనివారం చింతూరు ఎయస్‌పి కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గంజాయి అక్రమ రవాణాను అడ్డుకట్టవేయటానికి 100రోజుల కార్యచరణ చేపట్టామని,కొత్తచట్టం బియన్‌యస్ ప్రకారం గంజాయితో సంబంధం ఉన్నవారిపై పిడియాక్ట్ కేసుపెడతామని,ఇతర రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకోని గంజాయి అక్రమ రవాణాను అడ్డుకుంటామని అన్నారు. శుక్రవారం మోతుగూడెం పోలీసు స్టేషన్ పరిధి నుంచి వాహనంలో భారీ ఎత్తున గంజాయి రవాణా అవుతున్నట్టు వచ్చిన విశ్వసనీయ సమా చారం ప్రకారం మోతుగూడెం యస్.ఐ.గోపాల్,ఆయన సిబ్బంది వాహనాల తనిఖి చేపట్టారని,అటుగా వచ్చిన టియస్07యుఎ 3969 నెంబరుగల అశోకాలైల్యాండ్ వ్యాన్‌ను తనిఖి చేయగా బ్యాగుల్లో దాచిన గంజాయి ప్యాకెట్లు బయటపడ్డాయని, అందుల్లో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోని గంజాయిన సీజ్‌చేశామని తెలిపారు. పట్టుబడ్డ ఇద్దరిని పోలీసులు విచా రించగా ఒరిస్సాలోని కుర్మ నూర్‌కు చెందిన రెడ్డి అనే వ్యక్తి వద్ద మహారాష్ట్రకు చెందిన అన్సార్ ఆలీ,యూనస్ ముస్తాక్‌లు గంజాయి కొనుగోలు చేసి,మోతుగూడెం సమీపంలోని అడవిలో వ్యానులో లోడ్ చేసి మహారాష్ట్ర లోని లాతూర్‌కు తరలిస్తున్నట్టు విచారణలో తెలిపారని, మహారాష్ట్రకు చెందిన సంతోష్ అనే వ్యక్తి ,ఒరిస్సాకు చెందిన రెడ్డి పరారిలో ఉన్నారని, పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు రూ॥18 లక్షలు ఉంటుందనిగంజాయితో పాటు లిక్విడ్ గంజాయిని ఒక సీసాలో ఉండగా సీజ్ చేసినట్టు తెలిపారు. సమావేశంలో చింతూరు సిఐ యం.గజేంద్ర కుమార్, మోతుగూడెం యస్.ఐ.గోపాల్ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎయస్‌పి

# 26న దుర్గమ్మ ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 24, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో ఈనెల 26న కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నామని ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. ఆలయ రాజగోపురం వద్ద ఉదయం 8 గంటలకు రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణునికి పూజాది కార్యక్రమాలు, అనంతరం గోపూజ, సాయంత్రం 5 గంటల కు దేవస్థాన పురాణ పండితులతో ఉపన్యాసం, సాయంత్రం 6.30గంటలకు ఉట్టికొట్టు వేడుకలు నిర్వహిస్తామన్నారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ దుర్గమ్మ, శ్రీ కృష్ణభగవానుని అనుగ్రహం పొందాలన్నారు.

- దుర్గమ్మ సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి:

దుర్గమ్మను శనివారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీ నరసింహ దర్శించుకున్నారు. ఆయన అమ్మవారి ఖడ్గమాలార్చన సేవలో పాల్గొన్నారు. ఆయన దుర్గమ్మ ను దర్శించుకున్న తరువాత దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదస్వస్తి పలికారు.

- నిత్యాన్నదానానికి రు.3లక్షల విరాళం:

దుర్గమ్మ ఆలయంలోజరిగే శాశ్వత నిత్యాన్నదాన పథకానికి విశాఖపట్నంకు చెందిన ఎంవి సంధూజ, ఎం స్నిగ్ధ లు రు3లక్షలను విరాళంగా శనివారం అందించారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు వేదస్వస్తి పలికారు.

- దుర్గమ్మను దర్శించుకున్న ఎండోమెంట్ కమీషనర్:

దుర్గమ్మను శనివారం రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ దర్శనానంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. జతిస్వరం కూచిపూడి, రామాయణశబ్దం కూచిపూడి, వినాయకకౌతం కూచిపూడి, బ్రహ్మాంజలి కూచిపూడి, నటేశకౌతకు భరతనాట్య భంగిమల్లో నృత్యాన్ని సాగించారు. అలాగే మహిషాసుర మర్దిని, ఓం శర్వాణి, భావములోన, విన్నపాలు వినవలె, ముద్దుగారేయశోధ, అదివో అల్లదివో, అఖిలాండేశ్వరి, ఝణుతశబ్దం, అయిగిరి నందిని, నారాయణతే నమోనమో, మధురం మధురం, మహాకనకదుర్గ, శివపంచాక్షరి లకు వారందించిన భరతనాట్యం, కూచిపూడి, ఆంధ్రనాట్య విన్యాసాలు ఆహుతులను మంత్రముగ్దులను చేశాయి.


సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీ నరసింహకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం


నిత్యాన్నదాన పథకంకు విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మ వారి జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

# కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో భారత్ నెట్ ప్రాజెక్టు అమలుపై నివేదిక

**విజయవాడ,ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు ఆంధ్రప్రదేశ్‌లో భారత్ నెట్ ప్రాజెక్టు అమలుపై నివేదికను రాష్ట్ర పెట్టుబడులు,మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి సురేష్ కుమార్ సమర్పించారు. భారత్ నెట్ ప్రాజెక్టును మరింత విస్తృతంగా అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం అందించాలని సురేష్‌కుమార్ కేంద్రమంత్రిని కోరారు.ఏపీ సైబర్ నెట్ మెనేజింగ్ డైరెక్టర్ నెట్ మేనేజింగ్ డైరెక్టర్ కె.దినేనేషన్‌కుమార్‌లు పలు అంశాలు కేంద్రమంత్రి పెమ్మసానికి వివరించారు. ఏపీలో కచ్చితంగా భారత్ నెట్ ప్రాజెక్టు అమలుపై తగిన చర్యలు తీసుకుంటామని పెమ్మసాని అధికారులకు తెలిపారు.ఎక్కడా రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలపై ఉదాశీనత ఉండదని, అన్నింటిని పరిశీలించి ప్రాధాన్యతను ఇస్తామన్నారు.


కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో భారత్ నెట్ ప్రాజెక్టు అమలుపై నివేదిక అందచేస్తున్న ఫైబర్‌నెట్ అధికారులు

# తిరుపతిలో అనాధ బాలికపై అత్యాచారం

### - కేసు నమోదు చేసిన పోలీసులు

**తిరుపతి,ఆగస్ట్ 24ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో యువతులు,మహిళలపైనేగాక బాలికలు, చిన్నారులపై కూడా కామాంధులు అత్యాచారాలు, హత్యాచారం చేస్తున్న సంఘటనలు జరుగుతున్నాయి. తిరుపతిలో 9వతరగతి చదువుతున్న అనాధబాలికపై యువకుడు అత్యాచారం చేసిన ఘటన శనివారం వెలుగుచూసింది. తిరుపతిలో ఓ అనాధబాలికపై బుధవారం అత్యాచారం చేయడంతో శనివారం పోలీసులకు ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చింది. బాధితురాలు తిరుపతిలోని జువైనల్‌హోమ్‌లో ఉంటోంది. నేరచరిత్ర కలిగిన బాలికలతో బాటు అనాధ బాలికలు ఈ జువైనల్‌హోమ్‌లో ఉంటున్నారు. ఈ గృహంలో స్థానిక నెహ్రూ మున్సిపల్ పాఠశాలలో 9వతరగతి బాలిక చదువుతోంది. రిషి అనేయువకుడు స్టడీ అవర్‌సమయంలో బాలికపై మాయమాటలతో అత్యాచారం చేశాడు. ఒంటిపై గాయాలతో జువైనల్‌హోమ్‌కు వెళ్లిన బాలికను తోటి విద్యార్థులతోబాటు సిబ్బంది ప్రశ్నించారు. దీంతో జరిగిన విషయాన్ని వారికి బాధిత బాలిక వివరించింది. ఈ క్రమంలో జరిగిన ఘటనపై తిరుపతి వెస్టు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాలికను వైద్యపరీక్షల కోసం రుయా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడుకోసం దర్యాప్తుచేస్తున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎవరినీ వదలేది లేదు

### కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి స్పష్టకరణ

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కేసుతో సంబంధం వున్న ఎవరినీ వదిలేది లేదని స్పష్టం చేశారు. ప్రతీ ఒక్కరిని విచారిస్తామని ఆయన తెలిపారు. ఈ కేసులో ఇప్పటి వరకు కీలకంగా వున్న నలుగురు నిందితులు అరెస్టయ్యారని, పరారీలో వుండి అమెరికాలో తల దాచుకున్న ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావు, మీడియా అధినేత శ్రవ ణ్ రావులను కూడా త్వరలోనే పట్టుకుంటామని కమిషనర్ తెలిపారు. వీరికి మొదట బ్లూకార్నర్ నోటీసులు జారీ చేయాలనుకున్నామన్నారు.

# జీవిత ఖైదీ మహేష్‌రెడ్డి అనారోగ్యంతో మృతి

**అనంతపురం, ఆగస్టు 24 ప్రభాతవార్త బ్యూరో.** పెద్దవడుగూఉ వైసీపీ నేత, జీవిత ఖైదీ చిన్నవడుగూరు ఉమా మహేందర్‌రెడ్డి (53) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఒక కేసులో శిక్ష అనుభవిస్తూ కడప జైల్లో కొద్ది కాలంగా ఉ న్నారు. శనివారం అస్వస్థతకు గురి కావడంతో కడప జైలు సిబ్బంది తిరుపతి ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మార్గ మధ్యంలో ఉమా మహేశ్వరరెడ్డి చనిపోయినట్లు తెలిసింది. దీంతో ఉమామహేశ్వరరెడ్డి మృతదేహాన్ని పెద్దవడుగూరు మండలంలోని చిన్న ఒడుగూరు గ్రామానికి తరలించారు. ఉమామహేశ్వరరెడ్డి చాలా కాలం తెలుగుదేశం పార్టీలో కొనసాగారు. టిడిపి జిల్లా నేతలు దివంగత పరిటాల రవీంద్ర, ప్రస్తుత హిందూపురం ఎంపి బికె.పార్థసారధి లాంటి నేతలతో మంచి సంబంధాలు కొనసాగించారు. టిడిపి హయాంలో ఉమా మహేశ్వర్‌రెడ్డి తుంగభద్ర నార్త్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌గా పనిచేయగా ఆయన సతీమణి అప్పట్లో పెద్దవడుగూరు జడ్పిటిసిగా పని చేశారు. గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వైసీపీలో కొనసాగారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టిడిపి నుంచి వైసీపీలో చేరారు. గత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి కె.పెద్దారెడ్డి విజయం కోసం పని చేశారు. చిన్నవడుగూరు గ్రామానికి చెందిన మహేష్‌రెడ్డి వివిధ పార్టీలలో రాజకీయ నాయకునిగా వెలగొంది శనివారం హార్ట్ ఎటాక్‌తో మృతి చెందినట్లు ఆయన కుటుంబ సభ్యులు చెబుతున్నారు.

జేసి దివాకర్‌రెడ్డి ముఖ్య అనుచరుడైన లాయర్ ప్రసాద్‌రెడ్డి హత్య కేసులో జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. గత కొంత కాలంగా మొదట అనంతపురం జైల్లోనూ, ఆ తర్వాత కడప జిల్లాను శిక్ష అనుభవించారు. మహేష్‌రెడ్డి మృతి పట్ల వివిధ పారీలకి చెందిన నేతలు సంతాపం ప్రకటించారు.

# సుమోటో క్యాస్ట్ సర్టిఫికెట్ల విషయంలో ఆందోళనలో విఆర్‌ఓలు

**విజయవాడ, ఆగస్టు 24, ప్రభాత'వార్త'** గత ప్రభుత్వ హయంలో సుమోటో క్యాస్ట్ సర్టిఫికెట్ల విషయంలో ఎన్నోసార్లు తమ ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి, రెవెన్యూ మంత్రికి తాము విన్నవించినా ఇప్పటి కూటమి ప్రభుత్వంలో కూడా ఎటువంటి ఫలితం లేదని ఏపి రాష్ట్ర గ్రామరెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్రాధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు ఒక ప్రకటనలో వెల్లడించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో తమపై ఒత్తిడి తెచ్చి అసంబద్ధమైన డేటాతో విఆర్‌ఓల లాగిన్‌లో లక్షలాది సర్టిఫికెట్లు పంపించడం జరిగిందని, దానిపై తాము ఉన్నతాధికారులకు, మంత్రికి విన్నవించగా క్యాస్ట్ సర్టిఫికెట్ల విషయంలో రోజుకు 5 లేదా 6 మాత్రమేచేయాలని చెప్పారని కానీ ప్రస్తుతం ఉన్నతాధికారులు క్యాస్ట్‌సర్టిఫికెట్లు 50 నుండి 100 వరకు రోజుకు చేయాలని తమపై ఒత్తిడి చేస్తున్నారన్నారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ రెవెన్యూ అధికారులంతా సుమోటో ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లను ఆగస్టు 25, 26 రెండు రోజులు రీవెరిఫికేషన్ చేసి ప్రతి దరఖాస్తుకు చెక్‌లిస్టు తయారు చేసి తహసీల్దార్‌సంతకంతో సదరు దరఖాస్తుదారునికి అందించాలని ఆదేశించారని ఆమేరకు చెక్‌లిస్టులు తయారు చేసుకోవాలని తహసీల్దార్ ఆదేశించారన్నారు.

# ఘట్‌కేసర్‌లో డ్రగ్ తయారీ కేంద్రంపై ఎక్సైజ్ పోలీసుల దాడి

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** ఒక కంపెనీలో చిరుఉద్యోగిగా జీవితం ప్రారంభించిన నిందితుడు డ్రగ్స్ తయారీ కేంద్రాన్ని స్థాపించి డ్రగ్ ప్రపంచానికి డాన్‌గా ఎదగాలని కలలు గని ఆ కలలు తీరకముందే ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంటు శాఖకు చిక్కి కటకటాల పాలైన సం ఘటన ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గుట్టుచప్పుడు కాకుండా డ్రగ్స్ తయారు చేస్తున్న అడ్డాపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంటు శాఖ అధికా రులు శుక్రవారం రాత్రి దాడిచేసి 30 లక్షల విలువైన ఆల్ఫోజోలంతోపాటు తయారీసామాగ్రిని స్వాధీనం చేసుకుని ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. సంఘటన వివరాలను శనివారం రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ డైరక్టర్ వి.బి. కమలాసన్‌రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. సూర్యాపేట్‌కు చెందిన మేన శ్రీనివాస్ బిఎస్సీ చదువుకుని ఓ కంపెనీలో కెమిస్ట్‌గా జీవితాన్ని ప్రారంభించాడు. రాత్రికిరాత్రి కోటీశ్వరుడు కావాలని దురాశతో ఆల్ఫోజోలం తయారీ కేంద్రం ఏర్పాటు చేయా లని శ్రీనివాస్ తన మిత్రులు కాకర చంద్రశేఖర్, పోలిశెట్టి రాంబాబు, తాటి లక్ష్మణ్‌లను సంప్రదిస్తే వారు అందుకు సహకారం అందిస్తామని తెలిపారు. ప్రధాన నిందితుడు శ్రీనివాస్ కూకట్‌పల్లి వైజంక్షన్‌లో గల నర్మదా కెమికల్స్ యాజమాని రాజేశ్వరావు నుండి ఆల్ఫోజోలం తయారీ ఫార్మూలాకు కావాల్సిన ముడిసరుకును క్రయవిక్రయాలు జరిపేందుకు ఒప్పందం కుదుర్చున్నట్లు తెలిపారు. తయారుచేసిన డ్రగ్‌ను పెద్దఎత్తున సరఫరా చేసి విక్ర యించేందుకు నిజామాబాద్ జిల్లాకు చెందిన సునీల్ అలియాస్ శ్రీనివాస్ సంప్రదించి కొనుగోలు ఒప్పందం చేసుకున్నాడు. డ్రగ్స్ తయారీతో పాటు సరుకు విక్రయం పూర్తయిన తర్వాత ఆల్ఫోజోలం కేంద్రం ఏర్పాటుకు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారం పంచాయతీ పరిధిలోని దివ్యా నగర్‌లోని గేటేడ్ కమ్యూనిటీ కాలనీని ఎంచుకున్నాడు. దివ్యానగర్‌లోని ఓ ఇంటిని అద్దెకు తీసుకుని జీడిమెట్లలో ఓ షాపు నుండి ఆల్ఫోజోలం తయారీకి కావాల్సిన ముడి సరుకు కొనుగోలు చేసి డ్రగ్ తయారీని ప్రారంభించాడు. ఇదిలా ఉండగా డ్రగ్స్ తయారు చేస్తున్నారని ముందస్తు సమాచారం అందుకున్న పోలీసులు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ ఆధ్వర్యంలో స్టేట్ టాస్క్‌ఫోర్స్ టీం అడిషనల్ ఎస్‌పి భాస్కర్ అక్రమ డ్రగ్ తయారుదారులైన శ్రీనివాస్ కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. డ్రగ్ కేంద్రాన్ని గుర్తించి శుక్రవారంరాత్రి దాడిచేసి మేన శ్రీనివాస్‌తోపాటు చంద్రశేఖర్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా డ్రగ్స్ తయారీగుట్టును వెల్లడించినట్లు తెలి పారు. వీరికి సహకరించిన మరో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పోలీసులకు పట్టుబడిన వారిలో నాచారంలోని రాఘవేంద్రనగర్‌కు చెందిన మేన శ్రీనివాస్, గాజుల రామారానికి చెందిన కాకర చంద్ర శేఖర్), నాగోల్‌కు చెందిన పోలిశెట్టి రాంబాబు, వనస్థలిపు రానికి చెందిన తాటి లక్ష్మణ్, కూకట్‌పల్లికి చెందిన రాజేశ్వర్‌రావును అరెస్టుచేసి వారి నుండి 30 లక్షల విలు వైన మూడు కిలోల ఆల్ఫోజోలం మత్తుపదార్థంతో పాటు ఉత్పత్తికి ఉపయోగించే ముడిసరుకు, సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

25-8P□g7exHMNWJQE.qxd:25-8P□g7exHMNWJQE.qxd 01/01/01 9:48 AM Page 1



# గణేశ ఉత్సవాలు సాఫీగా జరిగేలా అన్ని విభాగాలు కృషి చేయాలి



గణేశ ఉత్సవాల ఏర్పాట్లపై అంతర్ విభాగాలతో జరిగిన సమీక్షలో మాట్లాడుతున్న కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి. చిత్రంలో బల్దియా కమిషనర్ ఆమ్రపాలి తదితరులు

## ఏర్పాట్లపై అధికారులతో కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సమీక్ష

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** వచ్చే నెల ఏడవ తేదీన జరగనున్న వినాయక చవితి.. అదేరోజున మొదలై 11 రోజులపాటు కొనసాగనున్న గణేశ ఉత్సవాల ఏర్పాట్లపై సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి శనివారం పలువిభాగాల అధికా రులతోపాటు భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి నిర్వాహకులతో భేటీ అయ్యారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రంలో జరిగిన ఈ భేటీలో బల్దియా కమిషనర్ ఆమ్రపాలి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సైబరాబాద్ కమి షనర్ అవినాష్ మొహంతి, సిటీ శాంతిభద్రతల అదనపు కమిషనర్ విక్రం సింగ్‌మాన్, ట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గణేశ ఉత్సవాలు సాఫీగా సాగేందుకు అన్ని సర్కారీ విభాగాలు తమ వంతుగా కృషి చేయాలని కోరారు. ఉత్సవాల వేళ వినాయక విగ్రహాల ప్రతిష్ఠ మొదలుకొని నిమజ్జనం వరకు అన్ని కార్యక్రమాలకు వాహనాలు ఎంతో అవసరమని, ఈ విషయంలో రవాణా శాఖ తమ వంతు సహ కారం అందించాలని ఆయన కోరారు. దీంతోపాటు పారిశుధ్య నిర్వహణలో బల్దియా, విద్యుత్ సరఫరాలో ట్రాన్స్‌కో విభాగాలు సహకారం అందించాలని ఆయన కోరారు. వినాయక విగ్రహాల ప్రతిష్ఠ సందర్భంగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నిర్వాహకులు అంతా సక్రమంగా జరిగేలా చూడాలని కమిషనర్ కోరారు. భక్తులతోపాటు సాధారణ పౌరులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడా లని ఆయన కోరారు. ఈ సమావేశంలో రాచకొండ పోలీసు కమిషనరేట్ అధికారు లతో పాటు వాటర్ వర్క్స్, రవాణా, ఆర్టీసీ, ఆర్ అండ్ బి, హెచ్ఎండిఎ, మెట్రో రైల్ విభాగాల అధికారులు కూడా పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1 నుంచి ఐసెట్-2024 కౌన్సెలింగ్

### 8 వరకు దరఖాస్తులకు అవకాశం.. 14న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఐ సెట్-2024 కౌన్సెలింగ్ ప్రక్రియ సెప్టెంబర్ 1 నుంచి ప్రారంభం కానుంది. సెప్టెంబర్ 1 నుంచి 8 వరకు ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. 3 నుంచి 9 వరకు సర్టి ఫికెట్ వెరిఫికేషన్ కొనసాగనుంది. సెప్టెంబర్ 4 నుంచి 11 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశమిచ్చారు. సెప్టెంబర్ 14న సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందినవారు 14 నుంచి 17 వరకు కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంని ఐసెట్-2024 అడ్మిషన్ల కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐ సెట్ అడ్మిషన్ల కమిటీ సమావేశం జరగగా ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రితోపాటు సభ్యులు పాల్గొన్నారు. ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్ సెప్టెంబర్ 20న దరఖాస్తుకి అవకాశమిచ్చారు. 21న సర్టిఫికెట్ వెరిఫికేషన్.. 21, 22 తేదీల్లో వెబ్‌ఆప్షన్లకు అవకాశం కల్పించారు. సెప్టెంబర్ 25న సీట్ల కేటాయింపు చేస్తారు. ట్యూషన్ ఫీజు చెల్లించి 25 నుంచి 27 తేదీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. సీట్లు పొందిన విద్యార్థులు సెప్టెంబర్ 25 నుంచి 28 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. రాష్ట్రంలోని ప్రైవేటు ఎంబీఏ, ఎంసీఏ కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లకు సంబంధించిన మార్గదర్శ కాలను సెప్టెంబర్ 27న జారీ చేయనున్నట్టు కమిషనర్ శ్రీదేవసేన తెలిపారు.

# బిసి గురుకుల బిఎ యానియేషన్ కోర్సు దరఖాస్తుకు 31 వరకు అవకాశం

### ఇంటర్ పూర్తిచేసిన వారు అర్హులు

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న బీసీ గురుకుల డిగ్రీ కాలేజీలో కొత్తగా ప్రారంభించిన బీఏ యానిమేషన్ కోర్సులో అడ్మిషన్ల కోసం గడువును మరో సారి పొడిగించారు. ఈ నెల 31 వరకు గడువును పొడిగించినట్టు బీసీ గురు కుల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ గురుకుల సొసైటీ అధ్వర్యంలో కొనసాగుతున్న చేవెళ్ల మండల కేంద్రంలో ఉన్న బీసీ గురుకుల ఫైన్ ఆర్ట్స్ కాలేజీలో 2024-25 విద్యా సంవత్సరం నుంచి బీఏ యానియమేషన్ కోర్సును ప్రారంభిస్తున్నట్టు బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి తెలిపారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను ఈ నెల 17 వరకు స్వీకరించనున్నట్టు ఈ నెల 2న ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం దర ఖాస్తు గడువును మొదట ఈ నెల 24 వరకు పొడిగించగా.. గడువును కాస్త మరో సారి ఈ నెల 31 వరకు పొడిగించినట్టు ప్రకటనలో తెలిపారు. బీఏ యానిమేషన్ కోర్సులో ప్రవేశం పొందడం కోసం ఇప్పటికే ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచిం చారు. అర్హత, ఆసక్తి ఉన్న విద్యార్థులు బీఏ యానిమేషన్ కోర్సులో చేరడానికి సొసైటీ వెబ్‌సైట్‌లో దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేసుకొని, భర్తీ చేసిన ఫారమ్‌ని స్కాన్ చేసి ఎంపీజే యానిమేషన్45యట్‌ది రేట్ జీమెయిల్‌కి మెయిల్ చేయాలని సూచించారు. మెయిల్ పంపించిన దరఖాస్తు ఫారమ్‌ను కాలేజీ అడ్రస్‌కి రిజిస్టర్ ఫోస్ట్ పంపించాలన్నారు. పూర్తి వివరాలకు 9032644463, 9063242329 నంబర్‌లో సంప్రదించాలని బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి సైదులు ప్రకటనలో పేర్కొన్నారు.

# అర్బన్ హెల్త్‌ట్రైనింగ్ సెంటర్‌కు రెండెకరాల భూమిని కేటాయించండి

### సిఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** ఎయిమ్స్ బీబీనగర్‌కు అనుబంధంగా అర్బన్ హెల్త్ అండ్ ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు హైదరాబాద్ నగరంలో రెండు ఎకరాల భూమిని కేటాయించాలని, అప్పటి వరకు తాత్కాలికంగా ఏదైనా ప్రభుత్వ భవనాన్ని కేటాయించాలని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు. ఈ మేరకు సిఎంకు లేఖ రాశారు. రాష్ట్రంలో 2019లో బీబినగర్‌లో రూ.1300 కోట్లతో ఎయిమ్స్ ఆసుపత్రిని ఏర్పాటు చేశారని, ప్రస్తుతం ఓపిడి సేవలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఎయిమ్స్ మెడికల్ కాలేజీని కూడా కొత్త ఏర్పాటు చేయడం, ప్రస్తుతం వైద్య కళాశాల తరగతులు కూడా ప్రారంభం అయ్యాయన్నారు. ఎయిమ్స్ కొత్త భవనానికి సంబంధించిన పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ఎయిమ్స్ బీబీనగర్ హైదరాబాద్ నగరంలో ఒక అర్బన్ హెల్త్ గ్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుందన్నారు.

ఈ కేంద్రం ద్వారా వైద్య విద్యార్థులకు అవసరమైన బోధన, శిక్షణ కార్యక్రమాలను, నగరంలో నివసిస్తున్న ప్రజలకు అత్యాధునిక వైద్యసేవలను అందుబాటులోకి తీసుకురావడానికి వీలుగా ఉంటుందన్నారు.

ఎయిమ్స్ బీబీనగర్ ఎక్స్‌టెన్షన్ కోసం హైదరాబాద్ నగరంలో తాత్కాలికంగా ఒక ప్రభుత్వ భవనాన్ని కేటాయించినట్లైయితే అక్కడ బీబీనగర్‌కు అనుబంధంగా అర్బన్ హెల్త్ అండ్ ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి నగరంలో నిసిస్తున్న ప్రజలకు తాత్కాలికంగా వైద్య సేవలను వెంటనే అందుబాటులోకి తీసుకువస్తుందన్నారు. నగరం నడిబొడ్డున రెండు ఎకరాల స్థలాన్ని కూడా కేటాయించినట్లాయితే అర్బన్ హెల్త్ అండ్ ట్రైనింగ్ సెంటర్‌కు శాశ్వత భవనాన్ని నిర్మాణం చేయడానికి ఎయిమ్స్ బీబీనగర్ సిద్ధంగా ఉందన్నారు. ఇదే విషయాన్ని తెలియజేస్తూ జూలై 26న డిప్యూటీ డైరక్టర్ ఎయిమ్స్ హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారని తెలిపారు. ఈ నేపథ్యంలో రెండు ఎకరాల భూమిని బీబీనగర్ ఎయిమ్స్‌కు కేటాయించాలని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ కుట్రలను న్యాయపరంగా ఎదుర్కొంటాం

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు


శనివారం బిజెపి రాష్ట్ర కార్యాయలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వరు

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** కాంగ్రెస్ కుట్రలు, కుతంత్రాలను న్యాయపరంగా ఎదుర్కొంటామని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంక టేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం పార్టీ కార్యాయలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి గ్లోబెల్స్‌ను మించి అబద్దాలతో ప్రచారం చేస్తూ లబ్దిపొందడమే పనిగా పెట్టుకుందన్నారు. నాడు స్వాతంత్ర్య పోరాటంలో నెహ్రూ కుటుంబం మాత్రమే పోరాం చేసిందని అసత్యపు ప్రచారాలు చేసిందన్నారు. రాహుల్ కుటుంబం, గాంధీ వారసులు కాకపోయినా రాజకీయ అవసరాల కోసం గాంధీ వారసత్వాన్ని పుణికిచ్చుకున్నారన్నారు. గత ఎన్నికల్లో తెలంగాణలో పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తన అనుచర బృందం బిజెపికి వ్యతిరేకంగా అబద్దపు ప్రచారం చేసింది. లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవితను అరెస్టుం చేయడం లేదని, అందుకు లోపాయికార ఒప్పందమే కారణంటూ కాంగ్రెస్ పార్టీ అబద్దపు ప్రచారం చేసిందన్నారు. రుణమాఫీ సగం మందికే చేశారన్నారు. రైతులకు అనేక హామిలిచ్చి అమలు చేయకుండా మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు తొలగించే కుట్ర చేస్తుందంటూ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కోర్టులో ఫిర్యాదు చేశామన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారం దిశగా అధికారులు కృషి చేయాలి

### ముఖ్యమంత్రి కార్యదర్శి మానికారాజ్

**కొడంగల్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని ముఖ్యమంత్రి కార్యదర్శి కే.మానికా రాజ్ తెలిపారు. శనివారం కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని కడా కార్యాలయంలో కొడంగల్ నియోజకవర్గంలో ప్రజల నుంచి 874 వివిధ అంశాలపై వచ్చిన ధరఖాస్తులపై శాఖల వారిగా వికారాబాద్, నారాయణపేట్ జిల్లా కలెక్టర్లు ప్రతీక్‌జైన్,స్నిక్తా పట్నాయక్‌లతో కలిసి సీఎం కార్యదర్శి మానికారాజ్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ఆర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు అధికారులు అధిక ప్రాధాన్యత కల్పించాలన్నారు. అధికారులు రోజు వారీ కార క్రమాలను ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఉదో గ్యుల విధానంలో మార్పులు రావాలని, జిల్లా అధికా రులు వారంలో కనీసం 3 రోజులు తప్పనిసరిగా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న సిఎం కార్యదర్శి మానికారాజ్

ప్రభుత్వ ఉద్యోగులు సమయ పాలన పాటించాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రమాదాలు అధికంగాజరిగే ప్రాంతా లను గుర్తించి సూచిన బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆర్‌అండ్‌బి, రవాణా, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్‌లను గుర్తించి ప్రమా దాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. సెప్టెంబర్ 30వ తేదిలోపు విద్యుత్తు సమస్యల పరిష్కారానికి సంభందిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా విద్యుత్తును అందించాలని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్స్ నిమిత్తం వచ్చిన అర్జీలను పరిశీలించి సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

#### మంగళవారం గ్రీవెన్స్ యాప్‌పై శిక్షణ : ముఖ్యమంత్రి కార్యదర్శి

మంగళవారం కడా కార్యాలయంలో గ్రీవెన్స్ రిపోర్ట్‌లను తెలుసుకునేందుకు గ్రీవెన్స్ యాప్‌లో ఆర్జీలను ఎలా అప్లోడ్ చేయాలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ముఖ్యమంత్రి కార్యదర్శి మానికా రాజ్ తెలిపారు. ఈ యాప్ ద్వారా సమస్య స్థితి గతులు, సమస్య పరిష్కారం అయ్యింది లేనిది తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. సమీక్షా సమావేశంలో వికారాబాద్, నారాయణపేట్ ఎస్పీలు కే.నారాయణరెడ్డి, యోగేష్ గౌతం, అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్లు ఉమా హారతి, గరిమ నరుల, కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డిలతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మహిళలపై పోలీసుల పక్షపాత వైఖరిని ఖండిస్తున్నాం

### మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** మహిళలపై పోలీసుల పక్షపాత వైఖరిని ఖండిస్తున్నామని కాంగ్రెస్ ఫార్టీ మహిళా అధ్యక్షురాలు సునీతారావు అన్నారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. సిఎం రేవంత్‌రెడ్డి పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు ప్రతిపక్ష పోషిస్తున్నారా అర్థం కావడం లేదన్నారు. మమ్మల్ని జుట్టుపట్టుకుని బూట్లతో తన్నారన్నారు. సిఐ విచారణ చేసి యూనిఫాం వేసుకున్నదొంగ పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. మాజీ మంత్రి కెటిఆర్‌ను చూస్తే మహిళలు తలదించుకుని పోతారన్నారు. మహిళలను కించ పరిచేలా మాట్లాడుతున్నారన్నారు. కెటిఆర్ అహంకారం ఇంకా తగ్గలేదన్నారు. మహిళా కమిషన్ కెటిఆర్‌పై సుమోటోగా తీసుకుని కేసు పెట్టాలన్నారు. అన్ని పార్టీల మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్‌లోని మాల, మాదిగ ప్రజాప్రతినిధులు రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదు : గజ్జెల కాంతం

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌లో ఉన్న మాల, మాదిగ ప్రజాప్రతినిధులు ఎవరూ రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని ఆ పార్టీ సీనియర్ నాయకులు గజ్జెల కాంతం అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అన్ని దళజత వర్గాలు వర్గీకరణకు కట్టుబడి ఉన్నాయన్నారు. క్రిమలేయర్‌ను అడ్డంపెట్టుకుని మోడి ప్రభుత్వం రిజర్వేషన్లు ఎత్తివేయాలని కుట్ర చేస్తున్నారన్నారు. మోడీ మాల, మాదిగల మధ్య గొడవ పెట్టాలని చూస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై క్రిమిలేయర్ విధానాన్ని ఖండిస్తున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణను స్వాగతిస్తున్నామని కిషన్‌రెడ్డి, బిజెపి నాయకులు స్పందించలేదన్నారు. మందకృష్ణ మాదిగ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బిజెపికి అనుకూలంగా మాట్లాడుతున్నారన్నారు.


ఐక్యతను చాటుతున్న సమితి నాయకులు. చిత్రంలో వడ్లమూరి కృష్ణస్వరూప్ తదితరులు

# వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును ఉపసంహరించుకోవాలి

### సెప్టెంబరు 2, 11, 16, 27న ఆందోళన కార్యక్రమాలు

### ఎస్సీ, ఎస్టీ వర్గీరణ వ్యతిరేక పోరాట సమితి హెచ్చరిక

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 24, ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉపసంహరించుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ 'వర్గీకరణ అంతం-దళితుల పంతం' అనే నినాదంతో ఉద్యమిస్తామని ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి హెచ్చరించింది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ముఖ్యమంత్రి వర్గీకరణకై ప్రయత్నం చేసినా, ఆర్డినెన్స్ తీసుకువచ్చిన పెద్ద ఎత్తును ఉద్యమిస్తామని సమితి జాతీయ ఛైర్మన్, దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ చెప్పారు. ఈ మేరకు శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమ కార్యాచరణను ప్రకటించారు. ఇందులో భాగంగా సెప్టెంబరు 2వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల తహసిల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు, 11వ తేదీన అధికార, ప్రతిపక్ష పార్టీల ప్రజా ప్రతినిధుల నివాసాల ఎదుట నిరసన ప్రదర్శనలు చేపడతామని, 16వ తేదీన అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేస్తామని, 27న 'చలో హైదరాబాద్' పేరిట సచివాలయం ఎదుట నిరసన చేపడతామని హెచ్చరించారు. ఇప్పటికే వర్గీకరణకు వ్యతిరేకంగా ఉత్తర భారతదేశంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు జరుగుతున్నాయని, కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం బిజెపి కుట్ర పూరితంగా దళితుల జీవితాలను సమాధి చేసేందుకు కుట్ర పన్నుతున్నదని ఆయన ధ్వజమెత్తారు. సుప్రీంకోర్టు తీర్పు వెనుక బిజెపి, ఆర్ఎస్ఎస్ హస్తం ఉందని, సిఎం రేవంత్‌రెడ్డి ఆర్డినెన్స్ తీసుకువస్తే ఆయన్ని ఇంటికి పంపుతామని, ఆర్డినెన్స్‌పై కోర్టులో సవాల్ చేస్తామని, సిఎంకు దమ్ముంటే ఆర్గినెన్స్ తీసుకురావాలని హెచ్చరించారు. సమావేశంలో సమితి రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల శ్రీకాంత్, జాతీయ ప్రధానకార్యదర్శి వాడాల భాస్కర్, కార్యనిర్వా హక కార్యదర్శి గోలి నరేష్, రోజాలీలా, పి.మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఇంజినీరింగ్ కౌన్సెలింగ్

### కన్వీనర్ కోటాలో 75,107 సీట్లు భర్తీ

### ముగిసిన ఇంటర్నల్ స్లైడింగ్

### సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** ఎప్ సెట్-2024 ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో భాగంగా సీట్ల కేటాయింపు పూర్తయిన తరువాత.. వారు చేరిన కాలేజీల్లో ఇతర బ్రాంచ్‌ల్లోకి మారడానికి ఇంటర్నల్ స్లైడింగ్‌కి ఇచ్చిన గడువు ముగిసింది. ఈ నెల 21, 22 తేదీల్లో రెండు రోజులపాటు ఇంటర్నల్ స్లైడింగ్‌కి అవకాశం కల్పించారు. ఇంటర్నల్ స్లైడింగ్ చేసిన విద్యార్థులకి శనివారం సీట్ల కేటాయింపు చేశారు. మొత్తం 10,300 మంది స్లైడింగ్‌కి ఆప్షన్ పెట్టుకున్నారు. వారిలో 5579 మందికి ఇతర బ్రాంచ్‌ల్లో సీట్లు కేటాయించారు. కొత్త బ్రాంచ్‌ల్లో సీట్లు పొందిన వారు.. కొత్త బ్రాంచ్‌ల్లో చేరడానికి శనివారం, ఆదివారం(ఆగస్టు 25) అవకాశం కల్పిం చారు. ఇంటర్నల్ స్లైడింగ్‌కి కన్వీనర్ కోటాలో అనుమతి ఇస్తున్నందున.. కొత్తగా కోర్సులో చేరే విద్యార్థులకి రీయింబర్స్‌మెంట్ అవకాశం కల్పిస్తున్నట్టు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన శనివారం జారీ చేసిన ప్రకటనలో స్పష్టం చేశారు. ఎప్ సెట్-2024కి సంబంధించిన ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో భాగంగా మూడు విడతల్లో సీట్ల కేటాయింపు చేశారు. రాష్ట్రంలోని కన్వీనర్ కోటాలో ఉన్న 86,943 సీట్లలో 75,107 సీట్లను కేటాయించారు. మొత్తం సీట్లలో 86.39 శాతం సీట్లు భర్తీ కాగా.. మరో 11,836 సీట్లు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలో ఉన్న 175 ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 86,943 కన్వీనర్ కోటా సీట్లకు గానూ.. 75,107 సీట్లు భర్తీ అయ్యాయి. రాష్ట్రంలో మొత్తం కన్వీనర్ కోటా సీట్లలో 86.39 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. కంప్యూటర్ సైన్స్ విభాగంలో మొత్తం 61,587 సీట్లు ఉండగా వాటిలో 57,637 సీట్లు భర్తీ కాగా.. మరో 3950 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం కంప్యూటర్ సైన్స్‌లో 93.59 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్స్‌లో 16,692 సీట్లు ఉండగా.. వాటిలో 12,672 సీట్లు భర్తీ కాగా.. మరో 4020 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 75.92 శాతం భర్తీ అయ్యాయి. ఇంజనీరింగ్‌లో కోర్ కోర్సులైన సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్‌కు సంబంధించి 7458 సీట్లు ఉండగా.. వాటిలో 4081 సీట్లు భర్తీ కాగా.. మరో 3377 సీట్లు ఖాళీగా ఉన్నాయి. కోర్ కోర్సుల్లో 54.72 శాతం భర్తీ అయ్యాయి. ఇతర ఇంజనీరింగ్ కోర్సుల్లో 1206 సీట్లు ఉండగా.. వాటిలో 717 సీట్లు భర్తీ కాగా.. మరో 489 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 59.45 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. ఓవరాల్‌గా రాష్ట్రంలోని 175 ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో 86,943 సీట్లకు గానూ 75,107 సీట్లు భర్తీ అయ్యాయి. మరో 11,836 సీట్లు ఖాళీగా ఉన్నాయి.

# హైదరాబాద్‌లో గడువు తీరిన కర్ణాటక సర్కారు పాల పొడి అమ్మకాలు

### వ్యాపారి అరెస్టు.. భారీగా పాలపౌడర్ బస్తాలు జప్తు

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** పొరుగు రాష్ట్రం కర్నాటకలో క్షీర భాగ్య పథకంలో భాగంగా ప్రజలకు పంపిణీ చేసేందుకు ఉద్దేశించిన పాల పౌడర్ గడువు ము గియడంతో దానిని పెద్ద మొత్తంలో దొంగచాటుగా హైదరాబాద్‌కు తరలించి ఇక్కడ ఎక్కువ ధరకు అమ్ముతున్న ఓ వ్యాపారిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి 11 లక్షల 50 వేల రూపాయల విలువ చేసే గడువు తీరిన పాల పౌడర్‌ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫో ర్స్ డిసిపి సుధీంద్ర శనివారం మీడియాకు వెల్లడించారు. నగరంలోని భోలక్‌పూర్‌కు చెందిన చిట్టబోయిన దామోదర్ (46) ఓ చిరు వ్యాపారి. చిన్నా చితక వ్యాపారా లు చేసే ఇతను కొన్ని రోజుల క్రితం కర్నాటక రాష్ట్రంలో క్షీర భాగ్య పథకంలో భాగంగా పంపిణీ చేసేందుకు ఉద్దేశించిన పాల పౌడర్‌ను పెద్ద మొత్తంలో కిలో 180 రూపాయల ధరకు షోలాపూర్‌లోని రవి అనే వ్యక్తి నుంచి కొన్నాడు. దీనిని ఇక్కడ 210 రూపాయలకు కిరాణా వ్యాపారులకు రోడ్ల పక్కన టీ బండ్లు నిర్వహించే వారి కి అమ్మసాగాడు. వాస్తవానికి ఈ పాల పౌడర్ గడువు ముగిసింది. దీనిని విక్రయిం చేందుకు వీల్లేదు. దీనిని వాడడం వల్ల వినియోగించే వారు అనారోగ్యానికి గరయ్యే ప్రమాదం వుంది. అయినా కూడా దామోదర్ ఈ విషయాన్ని దాచి తనకు తెలిసిన వారి ద్వారా గడువు ముగిసిన పాల పౌడర్‌ను అమ్ముతున్నాడు. దీనిపై బల్దియా ఫుడ్ సేఫ్టీ అధికారులు పక్కా సమాచారం సేకరించి టాస్క్‌ఫోర్స్ అధికారులతో కలిసి శుక్రవారం రాత్రి భోలక్‌పూర్‌లోని దామోదర్ ఇంట్లో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇతని ఇంట్లో 3990 కిలోల లూజ్‌గా వున్న గడువు తీరిన పాల పౌడర్‌తో పాటు 1290 కిలోల కిలో ప్యాకెట్‌లో వున్న గడువు తీరిన పాల పౌడర్‌ను జప్తు చేశారు. వీటి విలువ 11 లక్షల 50 వేల రూపాయలు వుంటుంది. అరెస్టు చేసిన నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం బల్దియా సికింద్రాబాద్ సర్కిల్ విభాగానికి అప్పగించారు.


టాస్క్‌ఫోర్స్‌కు పట్టుబడిన వ్యాపారి, అతని వద్ద లభ్యమైన గడువు తీరిన కర్ణాటక సర్కారు పాల పౌడర్ బస్తాలు.

# ఎన్-కన్వెన్షన్ కూల్చేందుకు ఇన్నేళ్లు ఎందుకు పట్టింది?

### ఎంఐఎంకు భయపడి మీరాలంట్యాంక్‌పై ఆక్రమణలు తొలగించడం లేదు

### 2014లో కోర్టు ఆదేశాలు ఇచ్చినా ఎందుకు పట్టించుకోలేదు?:బిజెపి ఎంపి రఘునందన్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** హైదరాబాద్ తుమ్మిడి చెరువు వద్ద నటుడు నాగార్జున నిర్మించిన ఎన్ కన్వెన్షన్‌ను కూల్చేందుకు ఇన్నేళ్ల సమయం ఎందుకు పట్టిందని బిజెపి ఎంపి రఘునందన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 2014లో కూల్చివేయాలని ఉత్తర్వులు ఉన్నప్పటికీ ఎందుకు కూల్చివేయలేదన్నారు. తెలం గాణ చేనేతకు నాగార్జున కోడలును ఎందుకు బ్రాండ్ అంబాసిడర్‌గా పెట్టుకు న్నారన్నారు. ఈ కన్వెన్షన్‌పై వచ్చిన ఆదాయాన్ని హీరో నుంచి వసూలు చేయాల న్నారు. హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చి పది సంవత్సరాలు అవుతున్నప్పటికీ అప్పటి మంత్రి కెటిఆర్ ఎందుకు తొలగించలేదన్నారు. ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలను కూల్చాలని 2010లో హైకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి 1994లో మీరాలం ట్యాంక్ అక్రమ నిర్మాణాలు తొలగించారన్నారు. ఈ రోజు మీరాలం ట్యాంక్ ఉందా అన్నారు. ఎంఐఎం కార్పోరేటర్లకు బయపడి హైడ్రా వెనక్కి తగ్గిందన్నారు. అక్కడికి సిఎం రేవంత్‌రెడ్డి వెళ్లాలన్నారు. ఆంధ్రోళ్లు అనేక కబ్జాలు చేశారని, వాటిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. మీ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఇళ్లు లేవా?హరీష్‌రావు, కవిత, కెటిఆర్‌కు 111 జిఒ పరిధిలో ఆస్తులు లేవా అంటూ ప్రశ్నించారు. వాటిని ఎందుకు కాపాడుతున్నారన్నారు. ముందు ఈ ముగ్గురు ఇళ్లు కూలగొట్టాలన్నారు. జన్వాడ ఫాం కొట్టడానికి రేవంత్‌రెడ్డికి భయమెందుకు అన్నారు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి భయపడకుండా మీ జేసిబిలో మీరాలం ట్యాంక్ దగ్గరకు రావాలన్నారు. కెసిఆర్ హయాంలో జరిగిన నయీం ఎన్‌కౌంటర్, మియాపూర్ భూముల కేసు, డ్రగ్స్ కేసు ఎక్కడికిపోయింద న్నారు. అదేవిధంగా నటుడు నాగార్జున ఇచ్చిన వివరణపై స్పందిస్తూ కోర్టు ఎన్ కన్వెన్షన్ మీద స్టే ఎలా ఇస్తుందని ప్రశ్నించారు. బరాబర్ కూలగొట్టాల్సిందే అన్నారు. కోర్టుకు తాను విజ్ఞప్తి చేస్తున్నానని, ఎన్ కన్వెన్షన్ మీద గతంలో తీర్పు ఇచ్చిన జడ్జిమెంట్‌ను చూడాలన్నారు. ఏ అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలను కూల్చివేసే అధికారం పంచాయతీ కార్యదర్శులు ఉందన్నారు.


శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ ఎంపి రఘునందన్‌రావు

# బిఆర్ఎస్ నేతలు మహిళలను గౌరవించడం నేర్చుకోవాలి

### కాంగ్రెస్ సీనియర్ నేత బండ్రు శోభారాణి

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నేతలు మహిళలను గౌరవించుకోవడం నేర్చుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నేత బండ్రు శోభారాణి అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మా ప్రభుత్వం ఎప్పుడు మహిళలను గౌరవిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదట ఉచిత బస్సు ను ప్రయాణం అమలులోకి తీసుకుని వచ్చామన్నారు. ఉచిత బస్సుపై మహిళలను కించపరుస్తూ మాజీ మంత్రి కెటిఆర్ వ్యాఖ్యలు చేశాడన్నారు. ఫాంహౌజ్ లీసుకున్నానని కెటిఆర్ మాట్లాడుతున్నారన్నారు. జన్వాడలో ఇంచుభూమైనా నీ కుటుంబం పేరు ఉందని తెలిస్తే అది తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ఇవ్వడానికి నువ్వు సిద్ధమా అన్నారు.

25-8pg10.qxd:25-8pg10.qxd 01/01/01 7:59 AM Page 1



వార్త, గుంటూరు, ఆదివారం 25, ఆగస్టు 2024



# ఒకే మ్యాచ్‌లో ట్రిపుల్ సూపర్ ఓవర్లు

## క్రికెట్ చరిత్రలో తొలిసారి అరుదైన ఘటన

**న్యూ ఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్‌లోనైనా, ఫ్రాంఛైజీ లీగ్ క్రికెట్‌లోనైనా డబుల్ సూపర్ ఓవర్ జరగడం చాలా చాలా అరుదుగా చూస్తూ ఉంటాం. అటువంటిది కర్ణాటకలో జరుగుతున్న మహారాజ్ టి20 టోర్నీలో ఏకంగా మూడు ఓవర్లతో మ్యాచ్ ఫలితాన్ని తేల్చాల్సి రావడం క్రికెట్ చరిత్రలో తొలిసారిగా నమోదైంది. కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న మహారాజా టి20 ట్రోఫీలో ఈ అరుదైన ఘటన చోటు చేసుకుంది. ఈ ట్రోఫీలో భాగంగా తాజాగా హుబ్లీ టైగర్స్, బెంగుళూరు బ్లాస్టర్స్ మధ్య జరిగిన మ్యాచ్‌ఫలితం ఎట్టకేలకు మూడు సూపర్ ఓవర్లతో తేలింది. చివరి వరకూ ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో హుబ్లీ టైగర్స్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన హుబ్లీ టైగర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 164 పరుగులు చేసింది. హుబ్లీ టైగర్స్ బ్యాటర్లలో కెప్టెన్ మనీష్ పాండే 33 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన బెంగుళూరు బ్లాస్టర్స్ కూడా నిర్ణీత ఓవర్లలో సరిగ్గా 9 వికెట్లు కోల్పోయి 164 పరుగులే చేసింది. దీంతో మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారితీసింది. బెంగుళూరు బ్లాస్టర్స కెప్టెన్ మయాంక్ అగర్వాల్ 54 పరుగులతో రాణించాడు. ఇక తొలిసూపర్ ఓవరల్‌లో మొదట బ్యాటింగ్ చేసిన బెంగుళూరు బ్లాస్టర్స్ కేవలం 10 పరుగులు మాత్రమే చేసింది. మయాంక్ అగర్వాల్ గోల్డన్ డక్‌గా వెనుదిరగగా, అనిరుద్ జోషీ 8 పరుగులు చేశాడు. అనంతరం బెంగుళూరు బ్లాస్టర్స్ కూడా మళ్లీ పరుగులు చేసింది. దీంతో రెండో సూపర్ ఓవర్ నిర్వహించాల్సి వచ్చింది. ఈ సారి రెండో సూపర్ ఓవర్‌లో మొదట బ్యాటింగ్ చేసిన హుబ్లీ టైగర్స్ 8 పరుగులుచేయగా, బెంగుళూరు బ్లాస్టర్స్ కూడా 8 పరుగులే చేసింది. దీంతో మళ్లీ స్కోరు సమంకావడంతో మ్యాచ్ ఫలితాన్ని తేల్చ డానికి మూడో సపర్‌నిర్వహించారు. మొదట బ్యాటింగ్ చేసిన బెంగుళూరుబ్లాస్టర్స్ 12 పరుగులు చేయగా, అనంతరం హుబ్లీ టైగర్స్ 13 పరుగులుచేసి చారిత్రత్మక విజయాన్ని అందుకుంది.

# బ్యాట్ పడితే దూకుడే



## ప్రత్యర్థుల్లో అలజడి రేపే షాట్స్

## వరల్డ్ టాప్ 5 అగ్రెసివ్ క్రికెటర్లు

**న్యూ ఢిల్లీ:** ప్రపంచ క్రికెట్‌లో స్టార్ ప్లేయర్లు చాలా మంది ఉన్నారు. వీరిలో కొందరు మిస్టర్ కూల్‌గా పాపులర్ అయితే, మరో కొందరు గ్రౌండ్‌లో బ్యాట్ పడితే దూకుడుతో ఆడి ప్రత్యర్థుల్లో అలజడి రేపడంలో ఆకట్టుకుంటారు. ఎటువంటి పరిస్థితులను అధిగమించి, మైదానంలో అద్భుత ఇన్నింగ్స్‌లతో రచ్చ రచ్చ చేసి తమ జట్టుకు విజయాలను అందిస్తారు. అటువంటి వరల్డ్ ఫేమస్ అగ్రెసివ్ క్రికెటర్లలో టాప్ 5ను పరిగణలోకి తీసుకుంటే నజాఫ్‌గఢ్ నవాబ్‌గా పేరొందిన మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ దూకుడు వేరే లెవెల్లో ఉంటుంది. మొదటి బంతి నుంచే బాదుడు మొదలుపెడతాడు. ఎదుట ఉన్న బౌలర్ ఎంతటి వాడైనా, ఎవరనే దానితో సంబంధం లేకుండా నిర్భయంగా ఆడతాడు. అతడు పరుగులు చేస్తుంటే బౌలర్లు ప్రేక్షకుల్లా మారిపోవడం సర్వసాధారణం. ఈ దూకుడుతోనే క్రికెట్ చరిత్రలో మోస్ ఎంటర్‌టైనింగ్ మరియు ఎఫెక్టివ్ ఓపెనర్‌గా సెహ్వాగ్ గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇక టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ దూకుడు అతడి బ్యాటింగ్‌లోనే కాదు, ఆటలోనూ ప్రతీ అంశంలనూ కన్పిస్తుంది. ఎప్పుడు పరుగులు చేయాలనే కసితోఉండే కోహ్లీ, మొదటి బంతి నుండే ప్రత్యర్థిపై ఆధిపత్యం చెలాయించేందుకు ప్రయత్నిస్తాడు. బ్యాటింగ్, ఫీల్డింగ్, కెప్టెన్సీ ఇలా అన్నింట్లో కోహ్లీ దూకుడుకు కొత్త బెంచ్ మార్క్‌ను సెట్ చేశాడు. ఛేజింగ్‌లో అద్భుతంగా రాణించి, భారత్‌కు అత్యధిక విజయాలు అందించడంతో అతడు ప్రస్తుత క్రికెట్‌లో అగ్రెస్సివ్ క్రికెట్‌కి ఐకాన్‌గా మారాడు. అలాగే క్రిస్ గేల్‌ని క్రికెట్ ప్రపంచంలో యూనివర్స్ బాస్‌గా పేర్కొంటారు క్రికెట్‌లో పవర్, దూకుడుకు గేల్ పర్యాయపదం. ఎలాంటి పరిస్థితుల్లో నైనా బంతిని బౌండరీ దాటించడంలో దిట్ట. గేల్ తన దూకుడుతో టి20 క్రికెట్ టోర్నీల్లో చాలా విధ్వంసాలు సృష్టించాడు. క్రీజులో గేల్ కుదురుకుంటే ఇక ప్రత్యర్థి జట్టు తమ వ్యూహాలు మార్చుకోవాల్సిందే. కాగా ప్రపంచ క్రికెట్‌లోని టాప్ బౌలర్లలో బ్రెట్ లీ ఒకడు. అతగి డెలివరీలు బ్యాటర్‌కు సవాలును విసురుతాయి. లీ దూకుడు అతని బౌలింగ్‌కే పరిమితం కాలేదు. ప్రత్యర్థులను మానసికంగా దెబ్బతీసేందుకు బ్రెట్‌లీ కామెంట్స్ చేస్తుంటాడు. అంతేకాకుండా స్లెడ్జింగ్‌కి దిగుతాడు.

చివరిగా ఫ్యాన్స్ ముద్దుగా బూమ్ బూమ్‌గా పిలుచుకునే పాకిస్థాన్ ప్లేయర్ షాహిద్ అఫ్రిది కూడా అగ్రెసివ్ క్రికెటర్, బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ అతడు దూకుడుగా ఉంటాడు. బ్యాటింగ్ అంటే సిక్సులు కొట్టడమే అన్నట్లు ఉండే అతడి దూకుడు అందరినీ అలరిస్తుంది. అఫ్రిది లెగ్ స్పిన్ బౌలింగ్ కూడా అంతే ఎనర్జిటిక్‌గా ఉంటుంది. ఫ్లైట్, టర్న్‌తో బ్యాట్స్‌మెన్లను ఇట్టే బోల్తా కొట్టిస్తాడు. మైదానంలో ప్రతీ క్షణంలోను ఆధిపత్యం చెలాయించి ప్రత్యర్థిని ఇరుకున పెట్టి ఓడించాలనే దిశగా వ్యూహాత్మకంగా ముందుకు వెళతాడు.

# టి20లో వెస్టిండీస్ శుభారంభం



## చిత్తుగా ఓడిన దక్షిణాఫ్రికా

**న్యూ ఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో మూడు టీ20ల సిరీస్‌లో వెస్టిండీస్ శుభారంభం చేసింది. తొలి టి20లో దక్షిణాఫ్రికాపై 7 వికెట్ల తేడాతో వెస్టిండీస్ విజయం సాధించింది. ట్రినిడాడ్ వేదికగా శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో 175 పరుగుల భారీ లక్ష్యాన్ని కరేబియన్లు ఊదిపడేశారు. 17.5 ఓవర్లలో కేవలం 3 వికెట్లు మాత్రమే కోల్పోయిన విండీస్ 176 పరుగులతో ఛేదించింది. లక్ష్య ఛేధనలో వెస్టిండీస్ ఓపెనర్లు అలిక్ అథ్‌నాజ్ 30 బంతుల్లో 40 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్స్‌లు చేయగా, షాయ్ హోప్ 36 బంతుల్లో 51 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్సులతో అద్భుత ఆరంభాన్ని అందించారు. అనంతరం క్రీజులోకి వచ్చిన నికోలస్ పూరన్ తన విధ్వంసకర ఇన్నింగ్స్‌లో మ్యాచ్‌ను ఫినిష్ చేశాడు. కేవలం 26 బంతులు మాత్రమే ఎదుర్కొన్న పూరస్ 7 సిక్స్‌లు, 2 ఫోర్లతో 65 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఇక రోవ్మాన్ పావెల్ 15 బంతుల్లో 7 పరుగులకే ఔట్‌కాగా, రోషన్ చేస్ 4 పరుగలతో నాటౌట్‌గా నిలిచాడు. సఫారీ బౌలర్లలో బార్టమన్ ఒక్కడే రెండు వికెట్లు పడగొట్టాడు. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. ప్రోటీస్ బ్యాటర్లలో ట్రిస్టన్ స్టబ్స్ 42 బంతుల్లో 76 పరుగులు, 8 ఫోర్లు, 3 సిక్స్‌లతో టాప్ స్కోరర్‌గా నిలవగా, ఆఖర్లో పట్రిక్ కుర్గర్ 32 బంతుల్లో 44 పరుగులు, 4 ఫోర్లు, 2 సిక్స్‌లు చేసి జట్టు స్కోరును పెంచేందుకు దోహదపడ్డాడు. ఇక ర్యాన్ రికెల్టన్ 5 బంతుల్ల 4 పరుగులు, రిజ్జా హెన్‌డ్రిక్స్ 9 బంతుల్లో 4 పరుగులు, ఆడిన్ మర్క్రమ్ 10 బంతుల్లో 14 పరుగులు, రాసెల్వ్ వాన్‌డెర్ డుస్సెన్ 9 బంతుల్లో 5 పరుగులు, దోనేవాన్ ఫిర్రారియా 8 బంతుల్లో 8 పరుగులు, ఫార్చ్యూన్ 8 బంతుల్లో 11 పరుగులతో వైఫల్యం చెందారు. వెస్టిండీస్ బౌలర్లలో ఫోర్డే 3 వికెట్లు పడగొట్టగా, జోషఫ్ 2 వికెట్లు, అకిల్ హోస్సేన్ తలా ఒక వికెట్ సాధించారు.



# ఓవరాల్ మహిళల టీమ్ ఛాంప్ భారత్

## వరల్డ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో టైటిల్ సొంతం

## 5 స్వర్ణం, ఒక రజతం, 2 కాంస్యాలతో టాప్

**న్యూ ఢిల్లీ:** భారత్ మహిళల జట్టు ప్రపంచ అండర్-17 రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ చరిత్రలో ఫ్రీస్టయిల్ విభాగంలో తొలిసారి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఈ రెజ్లింగ్ ఛాంపియ్‌షిప్‌లో భారత్ మహిళ రెజ్లర్లు మొత్తం 8 పతకాలు సాధించిగా ఇందులో 5 స్వర్ణం, ఒక రజతం, 2 కాంస్యాలతో టాప్‌లో ఉన్నారు. ఇప్పటికే 4 పతకాలు సాధించిన భారత్ మహిళా జట్టు, తాజాగా మరో 4 పతకాలు కైవసం చేసుకోవడం విశేషం. ఈ ప్రపంచ అండర్-17 రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో మహిళల ఫ్రిస్టయిల్ విభాగంలో మొత్తం 10 వెయిట్ కేటగిరీల్లో పోటీలు జరగ్గా, 9 కేటగిరీల్లో భారత్ రెజ్లర్లు పోటీ పడ్డారు. ఇందులో 25 పాయింట్ల చొప్పున ఐదు స్వర్ణాలు, 20 పాయింట్లకు ఒక రజతం, 15 పాయింట్ల చొప్పున రెండు కాంస్యాలను సొంతం చేసుకున్నారు. మరో కేటగిరీలో 10 పాయింట్లుతో నాలుగో స్థానం లభించింది. ఓవరాల్‌గా 185 పాయింట్లతో భారత్ టాప్ ర్యాంక్ దక్కించుకుంది. ఇక 146 పాయింట్లతో జపాన్ రన్నరప్‌గా నిలవగా, 79 పాయింట్లతో కజకిస్తాన్ మూడో స్థానం పొందింది. తాజాగా జోర్డాన్‌లోని అమ్మాన్‌లో జరిగిన 69 కేజీల విభాగం ఫైనల్లో భారత్‌కు చెందిన కాజల్ 9-2 తో ఉక్రెయిన్‌కు చెందిన ఒలెక్సాండ్రా రిబాక్‌పై గెలిచి బంగారు పతకం సాధించింది. అలాగే 46 కేజీల విభాగం ఫైనల్లో భారత్ రెజ్లర్ శ్రుతిక శివాజీ పాటిల్ 0-13తో జపాన్‌కు చెందిన యు కత్సుమె చేతిలో ఓడిపోయి రెండో స్థానంలో రజత పతం దక్కించుకుంది. 40 కేజీల విభాగం కాంస్య పతక బౌట్‌లో రాజ్‌బాలా 11-5తో జపాన్‌కు చెందిన మొనాకా ఉమెకావాపై, 53 కేజీల విభాగం కాంస్య పతక బౌట్‌లో ముస్కాన్ 12-2తో అమెరికాకు చెందిన ఇసాబెల్లా గొంజాలెస్‌పై విజయం సాధించారు. 61 కేజీల విభాగం కాంస్య పతక బౌట్‌లో రజ్‌నత 2-6తో అజర్‌బైజాన్‌కు చెందిన హినై హార్బనోవా చేతిలో ఓడిపోయి నాలుగో స్థానంలో నిలిచింది. కాగా ఇప్పటికే 43 కేజీల విభాగంలో అదితి కుమారి, 57 కేజీల విభాగంలో నేహా, 65 కేజీల విభాగంలో పుల్కిత్, 73 కేజీల విభాగంలో మాన్సీ లాథెర్ ప్రపంచ ఛాంపియన్‌లుగా అవతరించారు.

# పట్టు కోల్పోని భారత్ మహిళా జట్టు

## రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 164 పరుగులు

**న్యూ ఢిల్లీ:** మరోసారి బౌలర్లు రాణించడంతో ఆస్ట్రేలియా ఎ మహిళల జట్టుతో జరుగుతున్న ఏకైక అనధికారిక టెస్టుపై భారత్ ఎ మహిళల జట్టు పట్టు కోల్పోలేదు. 28 పరుగుల స్వల్ప ఆధిక్యం పొందిన ఆస్ట్రేలియా ఎ జట్టు రెండో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 60 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 164 పరుగులు చేసింది. ప్రస్తుతం ఆస్ట్రేలియా ఎ ఓవరాల్ ఆధిక్యం 192 పరుగులకు చేరింది. మ్యాడీ డార్క్ (54 బ్యాటింగ్, 2 ఫోర్లు), లిల్లీ మిల్స్ (2 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొట్టిన భారత్ ఎ జట్టు కెప్టెన్, ఆఫ్ స్పిన్నర్ మిన్ను మణి రెండో ఇన్నింగ్స్‌లోనూ ఆకట్టుకుంది. మిన్ను 20 ఓవర్లలో 6 మెయిడెన్లు వేసి 47 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టింది.

# జిడిపి వృద్ధిరేట్లను తగ్గించిన గోల్డ్‌మన్ శాక్స్..

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** భారత్ వృద్ధి జోరు ప్రపంచంలోని అనేక ఇతర దేశాలతో పోలిస్తే మెరుగ్గా ఉంది. ప్రధానంగా ఆసియాలో భారత ఆర్థిక పరిస్థితి అనేక ప్రపంచ ఇన్వెస్టర్లను చాలా కాలంగా ఆకర్షిస్తూనే ఉన్న విషయం విదితమే. అయితే ఇప్పుడు ఈ మెరుపులు మసకబారుతున్నట్లు తెలుస్తోంది. ఇది ప్రత్యక్షంగా, పరోక్షగా భారతీయ స్టాక్ మార్కెట్లపై ప్రభావం చూపించవచ్చని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. వివరాల్లోకి వెళితే అమెరికాకు చెందిన ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ గోల్డ్‌మన్ శాక్స్ గ్రూప్ ఇంక్ తాజాగా భారత ఆర్థిక వ్యవస్థ జిడిపి గురించి తన అంచనాలను ప్రకటించింది. దీని ప్రకారం కేంద్ర ప్రభుత్వ వ్యయంలో తగ్గుదల కారణంగా ఈ యేడాది అంటే 2024తో పాటు తదుపరి సంవత్సరం అంటే 2025 సంవత్సరాల్లో భారతదేశ వృద్ధి అంచనాను 20 బేసిస్ పాయింట్లు చొప్పున తగ్గించింది. 2024 కేలండర్‌లో దేశ ఆర్థిక వ్యవస్థ 6.7శాతం, 2025లో 6.4శాతం వృద్ధి చెందుతుందని గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేస్తోంది. ప్రస్తుత సంవత్సరం డౌన్‌గ్రేడ్



కారకాలు ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో ప్రభుత్వ వ్యయంలో 35 శాతం సంకోచానికి కారణమయ్యాయి. దేశంలో సుదీర్ఘకాలం పాటు కొనసాగిన సార్వత్రిక ఎన్నిలు, యుఎస్ బ్యాంకు ఆర్థికవేత్త శాంతను సేన్‌గుప్తా నేతృత్వంలోని బృందం ఒక నివేదికలో పేర్కొంది. ద్రవ్యలోటును స్థూల దేశీయోత్పత్తిలో 4.5శాతం దిగువకు తీసుకురావడానికి బడ్జెట్‌లో ప్రభుత్వం కట్టుబడి ఉండడం వల్ల వచ్చే యేడాది భారతదేశ వృద్ధికి ఆటంకం ఏర్పడుతుందని అంచనా వేసింది. బ్యాంకుల ద్వారా సెక్యూర్డ్ లోన్స్ నియంత్రించడానికి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కఠినమైన నిబంధనల కారణంగా గృహ రుణాల మందగమనంతో నెమ్మదించిన వాస్తవ వినియోగ వృద్ధి నుంచి విస్తరణ ప్రతికూల పవనాలను ఎదుర్కొంటుందని ఆర్థికవేత్తలు తెలిపారు. వారి అంచనాల ప్రకారం ఈ యేడాది డిసెంబరులో భారతీయ రిజర్వ్ బ్యాంకు వడ్డీరేట్ల తగ్గింపులను ప్రారంభించొచ్చని అంచనా వేశారు.

# ఇన్ఫోసిస్‌పై కాగ్నిజెంట్ దావా..



**వాషింగ్టన్, ఆగస్టు 24:** భారత ఐటి కంపెనీల మధ్యపోటీ ఎప్పటి నుంచో ఉన్న విషయం విదితమే. ఇన్నాళ్లుగా వ్యాపార పరంగా ఉన్న పోటీ కాస్త వ్యక్తిగత స్థాయిలకు చేరుకున్నట్లు కనిపిస్తోంది. ఈ క్రమంలో వ్యవహారం అంతర్జాతీయ న్యాయస్థానాలకు చేరుకోవడం విశేషం. వివరాల్లోకి వెళితే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మేజర్ ఇన్ఫోసిస్ ప్రత్యర్థి కాగ్నిజెంట్ అనుబంధ సంస్థ కాగ్నిజెంట్ ట్రైజెట్టో టెక్సాస్ ఫెడరల్ కోర్టులో తన ఆరోగ్య సంరక్షణ బీమా సాఫ్ట్‌వేర్‌కు సంబంధించిన వాణిజ్య రహస్యాలను దొంగిలించిందని ఆరోపిస్తూ చేసిన ఆరోపణలన్నింటినీఖండించింది. ఈ క్రమంలో దావాలో పేర్కొన్న అన్ని ఆరోపణలను తాము తిరస్కరిస్తున్నామంటూ బెంగళూరు కేంద్రంగా పని చేస్తున్న ఇన్ఫోసిస్ ప్రకటించింది. కాగ్నిజెంట్ సాఫ్ట్‌వేర్‌లో ట్రైజెట్టోస్ ఫేసెస్, క్యూఎన్‌ఎక్స్‌టి ఉన్నాయి. అడ్మినిస్ట్రేటివ్ టాస్క్‌లను ఆటోమేట్ చేయడానికి హెల్త్‌కేర్ ఇన్సూరెన్స్ కంపెనీలు ఉపయోగించాయి. అయితే ఇన్ఫోసిస్ ట్రైజెట్టో సాఫ్ట్‌వేర్‌ను దుర్వినియోగం చేసి 'ఫేసెస్‌ల కోసం టెస్ట్ కేస్‌లను' రూపొందించిందని కాగ్నిజెంట్ తన ఫిర్యాదులో పేర్కొంది. ఇదఇ ట్రైజెట్టో డేటాను ఇన్ఫోసిస్ ఉత్పత్తికి సరిగ్గా రీప్యాక్ చేసింది. సలీల్ పరేఖ్ కంపెనీ ఇన్ఫోసిస్ క్యూఎన్‌ఎక్స్‌టి నుంచి గోప్యమైన ట్రైజెట్టో సమాచారం, వాణిజ్య రహస్యాలను సేకరించేందుకు సాఫ్ట్‌వేర్‌ను రూపొందించడం ద్వారా చట్టాన్ని ఉల్లంఘించిందని కాగ్నిజెంట్ తెలిపింది. ఈ క్రమంలో కాగ్నిజెంట్ నష్ట పరిహారంతో పాటు, తన వ్యాపరా రహస్యాలను ఇన్ఫోసిస్ దుర్వినియోగం చేయడాన్ని నిలిపివేయాలని కోర్టును కోరింది. వాస్తవానికి గతయేడాది చివర్లో భారతీయ టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్ తమ కంపెనీలో ముఖ్య అధికారిక పాత్రల్లో ఉన్న ఉద్యోగులను చేర్చుకోవడంపై యుఎస్ టెక్‌మేజర్ కాగ్నిజెంట్‌కు నిరసనగా తెలియచేసేందుకు లేఖపంపిన తర్వాత రెండు సంస్థల మధ్య పోటీ తారాస్థాయిలకు చేరుకుంది. జనవరి2023లో కాగ్నిజెంట్‌సిఇఒగా రవికుమార్ బాధ్యతలు, స్వీకరించినప్పటి నుంచి దాదాపు 20 మంది ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌లను, నలు గురు సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌లను నియ మించుకున్నారు. వీరిలో చాలా మంది విప్రో, ఇన్ఫోసిస్‌లకు చెందినవారు కావడం విశేషం.


# హీరో గ్రూప్ నుంచి మరో ఐపిఒ..

**ముంబై, ఆగస్టు 24:** హీరో గ్రూప్‌నకు చెందిన ఆటో కాంపొనెంట్ సంస్థ అయిన హీరో మోటార్స్ ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌కు సిద్ధమైంది. ఈ మేరకు కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి అనుమతి కోరుతూ ప్రాథమిక పత్రాలు సమర్పించింది. ఐపిఒ ద్వారా రూ.900 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పబ్లిక్ ఇష్యూలో కొత్తగా రూ.500 కోట్ల విలువ చేసే షేర్లను జారీ చేయాలనుకుంటున్నట్లు ప్రాథమిక పత్రాల్లో పేర్కొంది. మరో రూ.400 కోట్ల ఈక్విటీ షేర్లను ప్రమోటర్లు ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయానికి ఉంచుతున్నట్లు తెలిపింది. కంపెనీ ప్రమోటర్లు ఒపి ముంజల్ రూ.250 కోట్ల విలువైన షేర్లను ఒఎఫ్‌ఎస్ ద్వారా విక్రయించనున్నారు. ఇతర ప్రమోటర్లయిన భాగోదయ్, హీరో సైకిల్స్ రూ.75 కోట్ల విలువైన షేర్లను విక్రయించనున్నారు. ప్రీ-ఐపిఒ ప్లేస్‌మెంట్‌లో మరో రూ.100 కోట్లు సమీకరించాలని యోచిస్తున్నట్లు పేర్కొంది. ఒకవేళ ఇది విజయవంతమైతే, ఐపిఒ పరిమాణం తగ్గనుంది. దేశంలోని ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీల్లో ఒకటైన హీరో మోటోకార్ప్ ఛైర్మన్ పవన్ ముంజల్‌కు ఓపీ ముంజల్ సోదరుడు అవుతారు. హీరో మోటార్స్‌లో ఆయనకు 71.55 శాతం వాటా, భాగోదయకు 6.28 శాతం వాటా, హీరో సైకిల్స్‌కు 2.03శాతం వాటా ఉంది. ఈ సంస్థ ద్విచక్ర వాహనాలు, ఇ-బైక్స్, ఆఫ్-రోడ్ వాహనాలు, ఎలక్ట్రిక్, హైబ్రిడ్ వాహనాలకు ఇంజిన్లు, ట్రాన్స్‌మిషన్ కాంపొనెంట్స్‌ను విక్రయిస్తుంది. బిఎండబ్ల్యూ ఏజీ, డుకాటీ మోటార్ వంటి అంతర్జాతీయ సంస్థలూ ఈ కంపెనీకి క్లయింట్లుగా ఉన్నారు. 2024 మార్చి ముగిసేసరికి ఈ కంపెనీ రూ.17 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. అంతకుముందు యేడాది నమోదైన రూ.40.5 కోట్లతో పోలిస్తే 58శాతం తగ్గడం విశేషం.



# టెస్లా వైస్ ప్రెసిడెంట్ రాజీనామా


**వాషింగ్టన్, ఆగస్టు 24:** ఎలాన్ మస్క్‌కు చెందిన ప్రముఖ కార్ల తయారీ కంపెనీ టెస్లాకు భారత సంతతికి చెందిన శ్రీలా వెంకటరత్నం గుడ్‌బై చెప్పారు. 2013 నుంచి టెస్లాలో వివిధ హోదాల్లో పని చేసిన ఆమె, సుదీర్ఘ విరామం తర్వాత కంపెనీని వీడారు. కుటుంబంతో సమయం గడపడానికి, స్నేహితులతో సరదాగా గడపడానికి తన సమయాన్ని కేటాయించడం కోసమే రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు తన రాజీనామాను లింక్డిన్‌లో పోస్ట్ చేశారు. టెస్లాలో శ్రీలా వెంకటరత్నం 2013లో చేరారు. గత 11 యేళ్లలో వివిధ హోదాల్లో పనిచేశారు. డైరెక్టర్ ఆఫ్ ఫైనాన్స్ ఆపరేషన్ హోదాలో తొలుత విధుల్లో చేరిన ఆమె, తర్వాత సీనియర్ డైరెక్టర్‌గా హోదా పొందారు. 2019 నుంచి 2024 వరకు కంపెనీ వైస్ ప్రెసిడెంట్‌గా పని చేస్తున్నా రు. సుదీర్ఘ విరామం తర్వాత టెస్లాకు రాజీనామా చేస్తున్నట్లు తాజాగా ప్రకటిం చింది. తానుకంపెనీలో చేరిన తర్వాతే టెస్లా 700 బిలియన్ డాలర్ల కంపెనీగా అవతరిం చడం సంతోషం కలిగించే విషయమని పేర్కొన్నారు. కొంతకాలం పాటు విరామం తర్వాతే కొత్త అవకాశాల కోసం అన్వే షిస్తా నని పేర్కొన్నారు. తన ఈ ప్రయాణంలో ఎన్నో విజయాలు సాధించినట్లు తన పోస్టులో పేర్కొన్నారు. ఇందులో తన తోటి ఉద్యోగుల సహ కారం మరువలేనిదన్నారు. తన పోస్టు కింద కామెంట్ పెట్టిన కంపెనీ మాజీ సిఎఫ్ఒ కామెంట్‌కు ఆమె రిప్లై ఇస్తూ 'టెస్లాలో పని చేయడం కష్టం' అని పేర్కొనడం విశేషం. అందుకూఆయన కూడా నిజమేనంటూ సమాధానం ఇచ్చారు. 'మంచి పని చేశావ్! టెస్లాలోపనిచేయడం అంత ఈజీకాదు' అంటూ ఆయన పేర్కొన్నారు. ఈయేడాది ఏప్రిల్‌నెలలో ముగ్గురు ఎగ్జిక్యూటివ్‌లు టెస్లాను వీడారు. కొన్ని నెలలవ్యవధిలోనే సీనియర్ ఉద్యోగి అయిన శ్రీలా కూడా గుడ్‌బై చెప్పారు.



# వాణిజ్యం


# వెండి దిగుమతులు రెట్టింపు

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** సోలార్ ప్యానెల్స్, ఎలక్ట్రానిక్స్ తయారీదారుల నుంచి వెండికి డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో భారత దేశంలో వెండి దిగుమతులు ఈ సంవత్సరం దాదాపు రెట్టింపుకు చేరుకునేలా కనిపిస్తున్నాయి. ప్రపంచంలోని అతిపెద్ద వెండి వినియోగదారు అయిన భారత్‌లో దిగుమతులు ఎక్కువ కావడం వల్ల గ్లోబల్‌గా దీని ధర కూడా పెరిగే అవకాశం ఉంటుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రముఖ వెండి దిగుమతిదారు ఆమ్రపాలి గ్రూప్ గుజరాత్ సిఇఒ చిరాగ్ ఠక్కర్ మాట్లాడుతూ, భారత్ గతేడాది 3,625 మెట్రిక్ టన్నుల వెండిని దిగుమతి చేసుకుంది. పెరుగుతున్న పారిశ్రామిక డిమాండ్ కారణంగా ఈ యేడాది 6,500 నుంచి 7వేల టన్నుల వరకు పెరగవచ్చని అన్నారు. బంగారం అంటే మెరుగైన రాబడిని ఇస్తుందని ప్రజలు ఎదురు చూసి వెండిని కొనుగోలుచేయడంతో ఈ యేడాది మొదటి అర్ధభాగంలో పెట్టుబడి డిమాండ్ అద్భుతంగా ఉందని చెప్పారు. మేలో స్థానికంగా కిలో వెండి రూ.96,493 రికార్డు స్థాయికి చేరుకుంది. ఇది 2024లో ఇప్పటి వరకు బంగారం ధర 13శాతం పెరుగుదలను మించిపోయి 14శాతం పెరిగింది. భారతదేశం ప్రధానంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బ్రిటన్, చైనా నుంచి వెండిని దిగుమతి చేసుకుంటుంది. వాణిజ్య మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, 2024 ప్రథమార్థంలో భారతదేశపు వెండి దిగుమతులు యేడాది క్రితం 560 టన్నుల నుంచి 4,554 టన్నులకు పెరిగాయి. స్మగ్లింగ్‌ను అరికట్టడం లక్ష్యంగా, ప్రభుత్వం జులైలో వెండిపై దిగుమతి సుంకాలను 15శాతం 6శాతానికి తగ్గించింది.



# విదేశీ నిల్వలు 674.66 బిలియన్ డాలర్లు

**ముంబై, ఆగస్టు 24:** భారత్ విదేశీ మారకద్రవ్య నిల్వలు ఆగస్టు 16తో ముగిసిన వారంలో 4.5 బిలియన్లు పెరిగి 674.66 బిలియన్ డాలర్లకు చేరుకున్నట్లు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విడుదల చేసిన డేటాలో వెల్లడైంది. అంతకుముందు వారంలో నిల్వలు 4.8 బిలియన్లు తగ్గి 670.11 బిలియన్లకు చేరుకున్నాయి. దానికి ముందు ఆగస్టు 2తో ముగిసిన వారంలో నిల్వలు రికార్డు స్థాయిలో 674.92 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. డేటా ప్రకారం ఆగస్టు 16తో ముగిసిన వారంలో విదేశీ కరెన్సీ ఆస్తులు, నిల్వలలో ప్రధాన భాగం, 3.609 బిలియన్లు పెరిగి 591.569 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. సమీక్ష వారంలో బంగారం నిల్వలు 865 మిలియన్ డాలర్లు పెరిగి 60.104 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్‌బిఐ తెలిపింది. అదే సమయంలో ప్రత్యేక డ్రాయింగ్ హక్కులు 60 మిలియన్లు పెరిగి 18.341 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఐఎంఎఫ్‌లో భారతదేశ రిజర్వ్ స్థానం ఈవారంలో 12 మిలియన్ డాలర్లు పెరిగి 4.65 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఆగస్టు 16తో ముగిసిన వారంలో రూపాయి స్థిరంగా ఉన్నట్లు కనిపించింది. రూపాయిని నిలబెట్టుకోవడంలో సహాయపడడానికి ఆర్‌బిఐ ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా జోక్యం చేసుకుంటుందని మార్కెట్ వర్గాలు తెలిపాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14